11-12Pg1exHNWMJQE 1 ONG_11-12Pg1exHNWMJQE.qxd 11/Dec/25 12:19 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital

కపిల్ చిట్స్‌తో బంధం ఆనందాల అనుబంధం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
11-12-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 310 పేజీలు: 12 వెల: 6.50

# ఎఐలో టాప్‌కు ఎపి


బుధవారం అమెరికాలో గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్‌కు ఎపి బ్రాండ్ అరకు కాఫీ ప్యాక్‌ను కానుకగా అందిస్తున్న మంత్రి నారా లోకేష్

## అమెరికా దిగ్గజ కంపెనీలు రాష్ట్రానికి బాసట

## మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన

### వరుసగా గూగుల్, జూమ్, అడోబ్, విన్ ఇండియా, ఇంటెల్ సిఇఒలతో మంత్రి లోకేష్ భేటీ

### పెట్టుబడుల సమీకరణకు అమెరికాలో వివిధ సంస్థలతో కొనసాగుతున్న మంత్రి లోకేష్ భేటీలు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ ఎఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలుపుతామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తంచేశారు. మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. విశాఖలో డేటాసెంటర్ ఏర్పాటు చేస్తున్న గూగుల్ ఎఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అనుబంధంగా విస్ట్రాన్ న్యూ వెబ్ కార్పొరేషన్ భాగస్వామ్యంతో డేటా సెంటర్ సర్వర్ తయారీ ఎకోసిస్టమ్‌ను రాష్ట్రంలో నెలకొల్పడానికి సహకారం అందించాలని గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్‌ను లోకేష్‌కోరారు. ఎపిలో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పటిష్టతతో పాటు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ అమెరికాలో దిగ్గజ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు. నాలుగో రోజు పర్యటనలో భాగంగా గూగుల్, జూమ్, అడోబ్, విన్ ఇండియా, ఇంటెల్ సిఇఒలతో భేటీ అయ్యారు. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు గూగుల్ ఉన్నతస్థాయి బృందానికి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. విశాఖలో ఎఐ డేటా సెంటర్ ప్రాజెక్ట్ పనులను ప్రారంభించడం, అమలు కాలంపై మంతనాలు జరిపారు. మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపనపై చర్చించారు. విస్ట్రాన్ న్యూ వెబ్ కార్పొరేషన్ ద్వారా డేటా సెంటర్-సర్వర్ తయారీ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించాలని లోకేష్ కోరారు. ఎపిలో రాబోయే డ్రోన్ సిటీ ప్రాజెక్టులో డ్రోన్ అసెంబ్లీ, కేలిబ్రేషన్, టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. భారత్‌లో క్లౌడ్ రీజియన్‌ల విస్తరణతోపాటు 'గూగుల్ ఫర్ స్టార్టప్స్ యాక్సిలరేటర్'ద్వారా స్టార్టప్‌లకు మద్దతు ఇస్తున్నట్లు గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ తెలిపారు. విశాఖలో గూగుల్ ప్రకటించిన 15 బిలియన్ విలువైన ఎఐ డేటా సెంటర్ అమెరికా వెలుపల అతిపెద్ద ఎఫ్‌డిఐ అని వివరించారు.ప్రస్తుతంచెన్నైలోఫాక్స్‌కాన్‌తో కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్‌ద్వారా గూగుల్ డ్రోన్లువింగ్స్ తయారీ అవు >>2


బుధవారం మంత్రులు, హెచ్‌ఒడిలు, సెక్రటరీల సదస్సులో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# విజన్‌తో పనిచేయండి

**18 నెలల పాలనపై సమీక్షించుకుంటూ భవిష్యత్ లక్ష్యాలు ప్లాన్ చేద్దాం**

**అనవసర ఫైళ్లు సృష్టించే విధానాలు వద్దు**

**అందుకోసం బిజినెస్ రూల్స్ మార్చుకుందాం**

**హెచ్‌ఒడిలు, సెక్రటరీల సదస్సులో సిఎం చంద్రబాబు**

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజ్యాంగాన్నే సవరించారు.బిజినెస్ రూల్స్ మార్చుకుంటే తప్పేంటి అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.మంత్రులు, హెచ్‌ఒడిలు, సెక్రటరీలతో సదస్సులో సిఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలో రాజ్యాంగాన్నే అనేక సార్లు సవరించుకున్నాం,.ప్రజలకు మంచి చేయడానికి బిజినెస్ రూల్స్ మార్చుకుంటే తప్పేంటని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఫైళ్ల క్లియరెన్స్ వేగవంతం చేయడమే కాదని...అనవసర ఫైళ్లు సృష్టించే విధానం మారాలని స్పష్టం చేశారు. దీని కోసం అవసరం అయితే బిజినెస్ రూల్స్‌ను మార్చాలని సిఎం అన్నారు. పాలనను సులభతరం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని...దీని కోసం అధికారులు అనవసరంగా ఉన్న నిబంధనలను తొలగించాలన్నారు. శాఖల్లో పూర్తిస్థాయి మార్పులు తీసుకురావాలని..టెక్నాలజీ, డేటాలేక్ ద్వారా మరింత సమర్థంగా పాలన అందించాలన్నారు. ప్రతి శాఖలో ఆడిటింగ్ జరగాలని స్పష్టంచేశారు. ప్రతిఅధికారి, ప్రతిశాఖ పనితీరు ఏ విధంగా ఉందో ప్రభుత్వం వద్ద పూర్తిస్థాయిలో సమాచారం అందుబాటులో ఉందని.. దీన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేయాలన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ.. విజన్‌తో ప్రతి అధికారి పనిచేయాలని సిఎం సూచించారు. సుపరిపాలన కోసం అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చుకోవచ్చని, పాలనా రిత్యా రాజ్యాంగంలో చాలాసార్లు సవరణలు చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా >>2


బుధవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో మాటామంతి కార్యక్రమంలో డిసిఎం పవన్

## పంచాయతిరాజ్ బలోపేతానికి

# ఉద్యోగులు కలిసి రావాలి

### నేను జవాబుదారీతనంతో ఉంటా.. మీరూ తప్పులు చేయొద్దు: డిసిఎం పవన్

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయటంలో ఉద్యోగులంతా కలిసి రావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. బుధవారం పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా విభాగాల అధికారులతో ఆయన మాట మంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖాపరమైన సమస్యలను ఉద్యోగులు, అధికారులు పవన్‌కు వివరించారు.
పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులుగా మార్చడంపై ఉద్యోగులు ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలను తెలిపారు. డిడిఒ వ్యవస్థ ఏర్పాటును స్వాగతించారు. చాలా కాలంగా ఎదురు చూస్తున్న పదోన్నతులు లభించడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. అయితే పంచాయతీ కార్యదర్శులను సొంత మండలంలో పనిచేసే అవకాశం కల్పించాలని ఉద్యోగులందరూ కోరారు. అంతేకాకుండా గ్రామ సచివాలయ ఉద్యోగులను పంచాయతీ విభాగంనుంచి వేరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీరాజ్ శాఖలోనే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పెట్టడం సరికాదని డిప్యూటీ సిఎం పవన్ దృష్టికి తీసుకెళ్లారు. జోనల్ వ్యవస్థలో కొన్ని ఉద్యోగాల పదోన్నతులకు ఎదురవు >>2

## రవి కుమార్ ఆస్తులపై

# మరింత దర్యాప్తు




### సిఐడి, ఎసిబి వేర్వేరుగా విచారణ

### సేకరించిన ఆధారాలను ఐటి, ఇడిలకివ్వాలి

### పరకామణి కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

**తిరుమల, డిసెంబరు 10ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల పరకామణి చోరీకేసులో నిందితుడు సివి రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు కొనసాగించాలని రాష్ట్ర హైకోర్టు సంచలన ఆదేశాలిచ్చింది. అదేగాక ఈకేసులో సిఐడి, ఎసిబి అధికారులు వేర్వేరుగా విచారణ చేయొచ్చని కీలక ఆదేశాలు జారీచేసింది. ఆ రెండు విభాగాలు చేసిన కేసు వివరాలను ఆదాయపుపన్నుశాఖ (ఐటి), ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టరేట్ (ఇడి)లకు అందజేయాలని తెలిపింది. కేసులో సమగ్రంగా చేపట్టే దర్యాప్తు విషయాలను కేంద్రప్రభుత్వ ఆధీనంలోని ఆ రెండు శాఖల అధికారులతో పంచుకోవాలని స్పష్టం చేయడం దాగిన లోగుట్టును రట్టుచేయనుందనేది తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో సిఐడి, ఎసిబి డిజిలు వేర్వేరుగా రెండు విడతలుగా దాఖలు చేసిన నివేదికలను పరిశీలించిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు వెలువడించింది. తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం ఈనెల 16వతేదీకి వాయిదా వేసింది. బుధవారం హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులతో ఇప్పటి వరకు పలువురు రకరకాలుగా వ్యాఖ్యానించిన పలు అంశాలపై హైకోర్టు పరిశీలించిన తరువాత నిందితుడు రవికుమార్ చోరీ ఘటనను లోక్‌అదాలత్‌తో రాజీ చేసుకోవడంపై, అతనిఆస్తులపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగించేందుకు సిఐడి, ఎసిబికి పూర్తి అధికారాలు ఇస్తూ ఆదేశించింది. ఈ >>2

## వేదాశీర్వచనం శాలువాల్లోనూ కుంభకోణమే

### గత ఐదేళ్లలో నకిలీవి సరఫరా చేసి అధిక ధరలతో దోపిడీ

### విచారణకు ఎసిబికి అప్పగించిన టిటిడి బోర్డు

2లో

## వివేకా హత్య కేసు

## లోతుగా దర్యాప్తు జరగాలి: సిబిఐ కోర్టు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో లోతైన దర్యాప్తు జరగాల్సి ఉందని సిబిఐ కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. వివేకా హత్య కేసు తదుపరి దర్యాప్తు చేయాలని సిబిఐకి కోర్టు ఆదేశించింది. సునీత వాదనలతో సిబిఐ కోర్టు ఏకీభవించింది. ఆయన కుమార్తె వైఎస్ సునీత పిటిషన్‌ను షరతులతో కోర్టు అనుమతించింది. వివేకా హత్య కేసులో లోతైన దర్యాప్తునకు కోర్టు ఆదేశిస్తే.. సిద్ధమని గతంలోనే కోర్టుకు సిబిఐ స్పష్టం చేసిన విషయం విదితమే. వైఎస్ సునీత అభ్యర్థనకు సమ్మతి తెలుపుతూ వివేకా హత్య కేసులో ఏ2 సునీల్ యాదవ్ పిటిషన్ దాఖలుచేసాడు. వివేకాహత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరగలేదని, పలు అంశాలపై దర్యాప్తు అసమగ్రంగా ఉందని నిందితులు అంటున్న విషయాన్ని పరిగణలోకి తీసుకోవా లని సిబిఐ కోర్టుకు ఆయనకుమార్తె సునీతారెడ్డి నివేదించారు. వివేకాహత్య కేసులో తదుపరి దర్యాప్తుకొనసాగించాలంటూ సునీతసిబిఐ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు డిసెంబరు 6వ తేదీనే ముగిశాయి. అందుకు సంబంధించిన ఉత్తర్వులు ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో కోర్టులో సునీత తరఫు న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, న్యాయవాది ఎస్ గౌతం.. తమ వాదనలు వినిపించారు. వీటిని పరిగణలోకి తీసుకున్నకోర్టు.. సునీత పిటిషన్‌తో ఏకీభవించింది.

## రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ యధాతథం

### - సిఎం చంద్రబాబు హామీ

**విజయవాడ డిసెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డీఎస్పీఆఫీస్ ) ఎట్టి పరిస్థితిలో యధాతధంగా రామచంద్రపురం కేంద్రంగా కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు హామీ ఇచ్చారు. బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రి సుభాష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజక వర్గంలో ఉన్న పరిస్థితిని సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు స్పందిస్తూ రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాలు అక్కడే కొనసాగుతాయని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని భరోసా ఇచ్చారు. అలాగే రామచంద్రపురం నియోజక వర్గం అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయిస్తానని సిఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టమైన హామీ ఇవ్వడంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ సిఎంకు ప్రత్యేక >>2

## ఓటు చోరీపై చర్చిద్దామా!



### ఇది నా సవాల్

**సిఇసిని మార్చేందుకు చట్టాల్ని మార్చేస్తారా?**

**రాహుల్ ఆగ్రహం**

## 'సర్'పై అసత్యాలు వల్లించొద్దు

**నెహ్రూ, ఇందిర హయాంలోనే ఓట్లచోరీ**

**అన్నీ నిరూపిస్తా**

**- అమిత్‌షా బాణం**



## వాద ప్రతివాదాలతో

# అట్టుడికిన లోక్‌సభ

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బుధవారం లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా అమిత్ షా ప్రసంగాన్ని రాహుల్ గాంధీ అడ్డుకున్నారు. ఓటర్ల జాబితాల్లో జరిగిన అవకతవకలపై చర్చ జరపాలని సవాల్ చేశారు. ప్రజాస్వామ్యం నాశనం చేసేందుకు బిజెపి ఎన్నికలసంఘాన్ని వాడుకుంటున్నదన్నారు. సిఇసిని కాపాడేందుకు ఏకంగా చట్టాలనే మార్చేసారని ఆగ్రహం వ్యక్తంచేసారు. హర్యానా, బీహార్‌లలో కూడా ఓట్‌చోరీ జరిగిందని ఆయన ఆరోపించారు. సర్ ప్రక్రియపై రాష్ట్రాలనుంచి వెల్లువలా ఫిర్యాదులు వస్తున్న సమయంలో ఓటర్ల జాబితాలను తారుమారుచేయకుండా నిరోధించేందుకు ఏంచర్యలు >>2

## యునెస్కో వారసత్వ జాబితాలోకి 'దీపావళి'

### సనాతన ధర్మానికి ప్రతీకగా గుర్తింపు

2లో

## ధాన్యం కొనుగోళ్లు

# సంతృప్తి కరం

### 32 శాతం పెరిగిన సేకరణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ధాన్యం కొనుగోళ్లు 32శాతం పెరిగాయని, రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లాల్లో ఇప్పటివరకు 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు అధికారులు ఈసమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,606 కొనుగోలు కేంద్రాలద్వారా ధాన్యంసేకరణ ప్రక్రియ చురుగ్గా సాగుతోందని అధికారులు తెలిపారు. రైతుల సౌకర్యార్థం ఈ కేంద్రాల్లో 7.89 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతులకు రూ.4,085 కోట్లు చెల్లించినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు. వేగంగా చెల్లింపులు జరపడంపై సిఎం సంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవసాయానికి అవసరమైన ఆధునిక సాగు యంత్ర పరికరాల కోసం అగ్రికల్చర్ ఎక్విప్మెంట్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సాగు వ్యయం తగ్గేలా ఆధునిక యంత్ర పరికరాలను రైతులకు అందుబాటులోకి తేవాలని వ్యవసాయ శాఖకు సిఎం దిశానిర్దేశంచేశారు. శాస్త్రీయ విధానంలో పంటల సాగు ప్రణాళిక, వ్యవసాయంలో ఆధునిక యంత్రాలు, డ్రోన్ల వినియోగం ద్వారా సాగు వ్యయం తగ్గించాలని తద్వారా రైతులకు ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఖరీఫ్, రబీ సీజన్లలో ధాన్యం కొనుగోళ్లతో పాటు వివిధ పంటల కొనుగోళ్లు, మార్కెటింగ్‌పై సిఎం దిశానిర్దేశం చేశారు. ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు, వరికి ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి పెట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు లక్ష్యంగా పెట్టుకున్నట్టు పౌరసరఫరాల శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.
గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 32 శాతం అధికంగా కొనుగోళ్లు జరిగినట్లు తెలియచేశారు. దీనిపై స్పందించిన సిఎం ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎన్డీఎ ప్రజాప్రతినిధులు అంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు అండగా నిలబడాలని సూచించారు. రబీ సీజన్‌లో ప్రజలు తినే వెరైటీ >>2

11-12pg2exHMNWJQE 2_11-12pg2exHMNWJQE.qxd 11/Dec/25 12:21 AM Page 1





బుధవారం శాన్‌ఫ్రాన్సిస్కోలో జూమ్ వీడియో కమ్యూనికేషన్స్ ప్రొడక్ట్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రెసిడెంట్ వెల్చామి శంకరలింగం, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ బావాతో భేటీ అయిన మంత్రి లోకేష్



భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బుధవారం కోల్‌కతాలోని ఇండియన్ సెంటర్ ఫర్ స్పేస్ ఫిజిక్స్ ఎగ్జిబిషన్ సందర్శించిన దృశ్యం

# ఏఐలో టాప్‌కు ఏపి

>> తున్నాయని ఆయన తెలిపారు. గూగుల్ ఉత్పత్తులను ప్రతి నెలా 500 మిలియన్లకు పైగా ఇంటర్నెట్ వినియోగదారులు ఉపయోగిస్తున్నారని గూగుల్ సిఇఒ వెల్లడించారు. ఏపి ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సుందర్ పిచాయ్ తెలిపారు. విశాఖలో ఒక జిసిసి ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. విద్యారంగం రిమోట్ లెర్నింగ్‌లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటు న్నందున, పట్టణ ప్రాంతంలో ఉన్న నిపుణులైన ఉపాధ్యాయులను వేలాది గ్రామీణ ప్రాంత విద్యార్థులతో కలిపి, నాణ్యమైనవిద్యను అందించేందుకు వర్చువల్ క్లాస్ రూమ్‌ల ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. టెలీ మెడిసిన్, ప్రజారోగ్యాన్ని విస్తరించేందుకు జూమ్ వేదిక ద్వారా సాంకేతిక సహకారాన్ని అందించాలని కోరారు. ఏపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని శంకరలింగం తెలిపారు. ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చితే జూమ్ సంస్థ డిజిటల్ ఇన్నోవేషన్ కార్యకలాపాలకు ఒక బలమైన కేంద్రంగా ఏపీ మారే అవకాశం ఉంది.

**విశాఖలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్/ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి**

విశాఖలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ లేదా డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని అడోబ్ సిఇఒ శంతను నారాయణన్‌ను మంత్రి లోకేశ్ ప్రతిపాదించారు. ఏపిని అమెరికా టెక్ సంస్థలైన ఇంటెల్, ఏఎండీ, అప్లైడ్ మెటీరియల్స్ వంటి వాటితో అనుసంధానించి ఫ్యాబ్‌లెస్ డిజైన్, పరిశోధన, తయారీ కేంద్రాల అభివృద్ధిని ప్రోత్సహించేలా చొరవ చూపాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని శంతను నారాయణన్ తెలిపారు. ఫైజర్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న విశాఖపట్నం ఎఎంటీజడ్ ఔషధ పరిశ్రమ జోన్లలో వ్యాక్సిన్లు, చిన్న మాలిక్యూల్స్ లేదా బయోలాజిక్స్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ పరిశోధనా సంస్థలతో కలిసి క్లినికల్ ట్రయల్స్, వ్యాధి వ్యాప్తి అధ్యయనాలు, డిజిటల్ హెల్త్ పైలట్ ప్రాజెక్టులలో భాగస్వామ్యం వహించేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఫార్మా జోన్లు, ఆంధ్రా మెడ్ టెక్ జోన్ సామర్థ్యాలను వినియోగించుకునేలా చొరవ చూపాలన్నారు. మరో సంస్థ కేకేఆర్ ప్రధానంగా ఆరోగ్యం, ఔషధ పరిశోధన, బయోఫార్మాస్యూటికల్స్, ఎనర్జీ పైప్ లైన్లు మొదలైన రంగాల్లో కీలకమైన ఉనికిని కలిగి ఉందన్న లోకేష్ ఏపీలోని ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆ సంస్థ పెట్టుబడులు పెట్టేలా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎఐ యుగంలో నైపుణ్యాలు, విశ్వాసం, రంగాల మార్పును సమన్వయం చేయడం అనే అంశంపై శాన్ ఫ్రాన్సిస్కోలోని సిలికాన్ వ్యాలీలో జరిగిన బే ఏరియా కౌన్సిల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఏపి ఆర్థిక వ్యవస్థను రానున్న రోజుల్లో 2.4 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లటమే లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు. 15 శాతం వృద్ధితోనే ఇది సాధ్యమవుతుందన్న ఆయన, ఈ లక్ష్య సాధనకు క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నట్లు వివరించారు. ఇందుకు ఆటోమోటివ్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, సిబిజి, ఓట్స్, ఆక్వా, ఎఐ వంటి దాదాపు 20 రంగాలను గుర్తించామన్నారు. పునరుత్పాదక శక్తిలో దేశంలోనే టాప్5లో ఏపీ నిలుస్తుందని ఆకాంక్షించారు. ఏపీలో గూగుల్ పెట్టుబడి ప్రారంభం మాత్రమేనన్న లోకేష్ ప్రతి కుటుంబంలో ఎఐ నిపుణుడు ఉండాలన్న చంద్రబాబు విజన్ మేరకు కృషి చేస్తున్నామని తెలిపారు.

**ఎఐ నైపుణ్యాభివృద్ధికి సహకరించండి**

గేమింగ్, చిప్ డిజైనింగ్‌లో అగ్రగామి సంస్థ అయిన ఎన్ విడియా వైస్ ప్రెసిడెంట్ రాజ్ మిర్ పురితో మంత్రి నారా లోకేష్ శాంటాక్లారాలో భేటీ అయ్యారు. ఏపిలో ఎఐ నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, సాంకేతికతల బలోపేతానికి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ అధికారులకు ఏఐ శిక్షణా కార్యక్రమాలకు మద్దతివ్వాలని కోరారు. పౌరసేవా వ్యవస్థల్లో ఎఐ అమలు కోసం అవసరమైన శిక్షణ, ఎఐ పాఠ్యంశాల రూపకల్పనకు సహకరించాలన్నారు. ఎన్ విడియా భాగస్వామ్య నైపుణ్య వినియోగం, తయారీ భాగస్వాములు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేలా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాజ్ మిర్ పురి తెలిపారు.

**ఇంటెల్ స్కిల్ ల్యాబ్స్**

ఇంటెల్ సీటీఓ శేష కృష్ణపురతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఇంటెల్ సాంకేతిక నైపుణ్యం, గ్లోబల్ ప్రభావం రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని లోకేష్ అన్నారు. ఏపిలో ఇంటెల్ ఉత్పత్తుల కోసం అసెంబ్లింగ్, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఇంటెల్ - అమరావతి ఏఐ రీసెర్చ్ సెంటర్‌ను శ్రీ సిటీ ట్రిపుల్ ఐటీ లేదా ఐఐటీ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాల్లో 'ఇంటెల్ స్కిల్ ల్యాబ్స్' స్థాపించి సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ మూలాలు, ఎఐ, రోబోటిక్స్‌పై ప్రత్యేక శిక్షణ అందించాలని సూచించారు.

# విజన్‌తో పనిచేయండి

>> రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు త్రైమాసికాల్లో సాధించిన ఆర్థిక ఫలితాలపై సమావేశంలో సమీక్షించారు. జీఎస్డీపీ, కెపిఐ, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్, డేటా ఆధారిత పాలన అంశాలపై సూచనలు చేశారు. సూపర్ సిక్స్ పథకాల, పౌరసేవలు, అభి వృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. దరఖాస్తులు సకాలంలో క్లియరెన్సులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, అవేర్, డేటా లేక్, ఐటీ అప్లికేషన్లపై సమావేశంలో ప్రజెంటేషన్ జరిగింది. ప్రజల నుంచి వచ్చే అర్జీలు, ఫిర్యాదులు వాటి పరిష్కారం పై హెచ్‌ఓడీలకు సిఎం సూచనలు చేశారు. ఉన్నతాధికారులంతా శాస్త్రీయంగా ఆలోచించి అభివృద్ధికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పిపిఎలను రద్దు చేసి గత ప్రభుత్వం రూ.9 వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో బహిరంగ మార్కెట్‌లో యూనిట్ 5.19 విద్యుత్ కొనుగోళ్లను 4.92కు తగ్గించామని గుర్తు చేశారు. మొత్తంగా రూ. 9 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీలు పెంచుకోవడానికి ఈఆర్సీ అనుమతి ఇచ్చిందని అయినా ప్రజలపై భారం పడకూడదని నిర్ణయించామన్నారు. ఈ యేడాది విద్యుత్ ఛార్జీలు పెంచమని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

**గతంలో జరిగిన పొరపాట్లకు చెక్ పెట్టాలి**

రెవెన్యూ రికార్డులు ట్యాంపర్ చేయలేని విధంగా నూతన వ్యవస్థ తీసుకొస్తున్నామన్నారు. ప్రజలు మెచ్చే పాలన ఇవ్వటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను గత పాలకులు నిర్వీర్యం చేసి నిధులు మళ్లించటం వల్ల కేంద్రం కూడా కొత్త నిబంధనలు తీసుకొచ్చిందని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా నూరు శాతం సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని ఆదేశించారు. నాలెడ్జ్ ఎకానమీ దిశగా ఏపి అడుగులువేస్తోందని, అందుకే పెద్ద ఎత్తున కంపెనీలు వస్తున్నా యన్నారు. గత పాలకులు రాష్ట్ర బ్రాండ్ పడిపోయేలా చేసి 13 శాతం వరకు ఎక్కువ వడ్డీలకు అప్పులు చేశారన్నారు. చాలా విభాగాలు నిధులు ఎలా ఖర్చు చేశాయో కూడా తెలియని పరిస్థితుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాలో వస్తున్న వ్యతిరేక వార్తలపై విశ్లేషించి వ్యవస్థలో లోపాలను సవరించుకోవాలని చంద్రబాబు తెలిపారు. సంక్షేమ పథకాలు అనర్హులను తొలగించి అర్హులకు ప్రయోజనం కలిగించేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు ఎక్కువగా ఉంటే సంబంధిత శాఖ సరిగ్గా పనిచేయనట్టే అన్నారు. రెవెన్యూ, పోలీసు, పురపాలక శాఖల్లో పెద్ద ఎత్తున వస్తున్న గ్రీవెన్సులు త్వరితగతిన పరిష్కారం కావాలని ఆదేశించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గిరిజన పాఠశాలల్లో ముస్తాబు అనే ఓ చిన్న కార్యక్రమం చేపట్టి విద్యార్థుల్లో మార్పు తెచ్చారని అభినందించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై ప్రతీ మూడు నెలలకు ఓ మారు సమీక్ష చేసుకుందామన్నారు. వేసవిలో

# ఉద్యోగులు కలిసి రావాలి

>> తున్న ఇబ్బందులను ఆయన ముందు ప్రస్తావించారు. పంచాయతీరాజ్

**ఉద్యోగుల సమస్యలన్నింటినీ ఓపికగా విన్న డిప్యూటీ సిఎం పవన్**

పంచాయతీరాజ్ శాఖలో గతంలో పదోన్నతులు ఉండేవి కావని గుర్తు చేశారు. చేరిన పోస్టుల్లోనే చాలా మంది ఉద్యోగ విరమణ చేసేవారని ఆయన పేర్కొన్నారు. అయితే పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో మాత్రం పండుగ వాతావరణం ఉండేదని వివరించారు. సంస్కరణల ఫలాలు గ్రామాల్లో ప్రజలకు సేవ చేయటంలో చూపించాలని పవన్ ఉద్యోగులందరికీ హితవు పలికారు. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలని తెలిపారు. రాష్ట్ర ఆదాయ పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. పల్లెలే దేశానికి వెన్నెముక అన్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, పల్లెలను బాగు చేసేందుకే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నానని గుర్తు చేసుకున్నారు.గెలిచిన తర్వాత సర్పంచ్‌లే మాట వినట్లేదు, ఇక సర్పంచ్‌లే అలా ఉంటే ఇక మంత్రులు, ఎమ్మెల్సీలు ఎలా వింటారని పవన్ ఉద్యోగులతో సరదాగా చమత్కరించారు. పని చేయకపోతే ఒక సమస్య, చేస్తే మరో సమస్య అని పవన్ కల్యాణ్‌అన్నారు. పలుసార్లు సమీక్షించి ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరిస్తున్నామని పవన్ ఉద్యోగులకు వివరించారు. నాతండ్రి ప్రభుత్వోద్యోగేననీ, అందుకే వారిపై సానుకూల భావన ఉందని ఆయన తెలియజేశారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించిందని వెల్లడించారు. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి రేటు పెట్టారని పవన్ కల్యాణ్ విమర్శించారు. పోస్టులు, బదిలీలకు రేట్లు పెట్టే పద్ధతిని పూర్తిగా ఆపాలని ఉన్నతాధికారులకు చెప్పానని డిప్యూటీ సిఎం పవన్ అన్నారు. అదే విధంగా గుత్తేదారులకు సకాలంలో డబ్బు చెల్లించాలని చెప్పానన్న పవన్, పంచాయతీరాజ్, అనుబంధ శాఖల్లో 2 లక్షల మంది ఉన్నారని తెలిపారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి కుమారుడిగా ఉద్యోగుల సాధకబాధకాలు నాకు తెలుసు. నా శాఖ పరిధిలో ఉన్న ఉద్యోగులకు ఏం చేయగలనని మొదటి నుంచి ఆలోచించాను. ఉన్నతాధికారులను అడిగితే తీసుకురావాల్సిన సంస్కరణలు చాలా ఉన్నాయని చెప్పారు. ఒక ప్రమోషన్ వస్తే ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. వారు మరింత ప్రభావవంతంగా పని చేస్తారు. అందుకే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పదోన్నతుల వ్యవహారాన్ని బలంగా, పారదర్శకంగా ముందుకు తీసుకువెళ్లామ్మని స్పష్టం చేశారు. ఈ రోజు ప్రమోషన్లతో మీరు ఎంత సంబరపడ్డారో.. మీరు అందించే సేవల ద్వారా ప్రజలు కూడా అంతే ఆనందపడాలన్నారు. ప్రజలకు సేవలు అందించే క్రమంలో మీరంతా నిష్పక్షపాతంగా, నిబద్ధతతో వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఏడాదిన్నర పాలనలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో ఎన్నో నూతన సంస్కరణలు అమలుచేశాం.. మరిన్ని అమలు చేయబోతున్నామన్నారు. చట్టబద్ధంగా మీకు చేయగలిగినవన్నీ చేస్తామని తెలిపారు.

# నకిలీ మద్యం కేసు వ్యవహారంలో గోవా వ్యాపారి బాలాజీకే అధిక చెల్లింపులు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసు వ్యవహారంలో గోవా వ్యాపారి బాలాజీకే అధిక చెల్లింపులు జరిగినట్లు సిట్, ఎక్సైజ్ దర్యాప్తులో నివేదికలో స్పష్టం చేసింది.. నకిలీ మద్యం తయారీకి స్పిరిట్ సరఫరాదారు అతనేనని అధికారులు గుర్తించారు. ప్రధాన నిందితుల అకౌంట్లో భారీగా లావాదేవీలు జరిగినట్లు అధికారుల స్పష్టం చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవ హారంలో సహ నిందితుల మధ్య పెద్దఎత్తున నగదు లావాదేవీలు జరిగినట్లు తేలింది. ఒకరి నుంచి మరొకరికి బ్యాంకు అకౌంట్లు, యూపీఐ ఐడీలద్వారా నగదుబదిలీ అయినట్లు సిట్, ఎక్సైజ్ అధికారులు దర్యాప్తులో గుర్తించారు. నిందితులకు సంబంధించిన కొన్నేళ్ల బ్యాంకు స్టేట్‌మెంట్లను అధికారులు వడపోశారు. నకిలీ మద్యం తయారీకి ముడి సరకు, ఇతర వస్తువుల కోసం వీరు అధిక మొత్తం వెచ్చించినట్లు వెల్లడైంది. గోవాలో పరిచయమైన బాలాజీద్వారా రెక్టిఫైడ్ స్పిరిట్‌ను ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దన్‌రావు కొనుగోలు చేసినట్లు సిట్, ఎక్సైజ్ దర్యాప్తులో తేలింది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం, అన్నమయ్య జిల్లాలోని నకిలీ మద్యం తయారీ కేంద్రాలకు బాలాజీ స్వయంగా వచ్చి స్పిరిట్, నీటిని 1:1/4 నిష్పత్తిలో కలిపేవాడని అధికారులు గుర్తించారు. తొలుత 2023 మార్చిలో ఇబ్రహీంపట్నంలో 1,200 లీటర్ల మేర నకిలీ మద్యం తయారు చేసినట్లు నిర్ధారించారు. సీసాల్లోకి నింపి కేరళ మాల్ట్ విస్కీ, మంజీరా విస్కీ, ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ, రాయల్ ల్యాన్సర్, ట్రాపికానా, ఆంధ్రా గోల్డ్, క్లాసిక్ బ్లూ విస్కీ వంటి బ్రాండ్ల పేర్లతో లేబుళ్ల అతికించి, విక్రయాలు సాగించాడు. లీటరుకు రూ.350 నుంచి రూ.450 చొప్పున బాలాజీ తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. అడ్వాన్స్ కింద జనార్దన్‌రావు రూ.20 లక్షలు చెల్లించినట్లు బాలాజీతో పాటు అతని కుమారుడు సుదర్శన్‌కు దాదాపు రూ.2.50 కోట్ల వరకు ముట్టినట్లు తేలింది. ఈ మొత్తాన్ని పలుమార్లు ములకలచెరువులో అందజేసినట్లు అధికారులు గుర్తించారు. అద్దేపల్లి సోదరులకు చెందిన ఏఎన్ఆర్ బార్ అండ్ రెస్టారెంట్ ఖాతా నుంచి పెద్ద మొత్తంలో నగదు బదిలీలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు.

# కొనుగోళ్లు సంతృప్తి కరం

>> వరి సాగుతో పాటు వాటి కొనుగోలు, అంతర్జాతీయంగా మార్కెటింగ్ పై దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రాగులు, జొన్న, సజ్జ లాంటి చిరు ధాన్యాల పంటలను సేకరించి వినియోగదారులకు అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి కొనుగోళ్లకు సంబంధించిన స్లాట్లు కేటాయింపు, ఇతర సాంకేతిక సమస్యలను తక్షణం పరిష్కరించాలని సీసీఐ అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి పత్తి కొనుగోళ్లలో సమస్యల్ని సృష్టించొద్దని సిసిఐకి సూచించారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి కేంద్రానికి లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. మిర్చి లాంటి పంటలకు మార్కెట్ కల్పించే విషయంలో వివిధ విశ్లేషణా సంస్థలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు.రాష్ట్రంలో 45,420 హెక్టార్లలో సుబాబుల్ సాగైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం మార్కెట్‌కు అనుగుణంగా సుబాబుల్ రైతులకు ధర దక్కేలా చూడాలని సిఎం సూచనలు జారీ చేశారు. అరటి, నిమ్మ లాంటి ఉద్యాన పంటలకు సంబంధించి కొనుగోలు దారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కనీస మద్దతు ధర దక్కేలా వాణిజ్య పంటల హార్వెస్టింగ్ ప్రక్రియలో రేషనలైజేషన్ విధానాన్ని పాటించాలని.. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతులకు రవాణా ఖర్చులు తగ్గించి అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను అనుసంధానించాలని సిఎం సూచించారు.

# మరింత దర్యాప్తు

>> కేసులో ఎస్వీఆర్ నమోదుచేసి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకునేందుకు సిఐడి, ఎసిబికి హైకోర్టు ధర్మాసనం వెసలుబాటు కల్పించింది. ఇప్పటికే సిఐడి అధికారులు 2023 ఏప్రిల్ 29న తిరుమల పరకామణిలో గుమస్తా సివి రవికుమార్ అమెరికన్ డాలర్ల చోరీకి సంబంధించి 40మందివరకు సాక్షులను, పోలీసు, విజిలెన్స్ అధికారులను, ఫిర్యాదిదారుడ్ని, కేసుకు సంబంధం ఉన్న వ్యక్తులను నవంబర్ 6వతేదీ నుండి సుదీర్ఘంగా విచారణ చేపట్టి వివరాలు సేకరించిన విషయంవిదితమే. 156 పేజీలనివేదికలను హైకోర్టుకు అందజేసింది. ఇటీవల నాలుగురోజులక్రిందట నిందితుడు రవికుమార్ పరకామణిలో చోరీ కేసుపై స్వతహాగా ఓ వీడియోను విడుదల చేశాడు. మహాపాపం, క్షమించరాని పెద్దతప్పు చేశానని, అందుకే తనకు సంబంధించినఆస్తుల్లో 14కోట్ల రూపాయలు దేవునికి కానుకగా గిఫ్ట్‌డీడ్‌పేరుతో రాసిచ్చానని వెల్లడించడం కూడా కొంతట్విస్ట్‌నెలకొంది. ఇప్పుడు మరింతలోతుగా అతని ఆస్తులపై దర్యాప్తు చేయనుం డటంతో దాగిన అసలు విషయాలు ఏంటనేది నిగ్గుతేల్చనున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

**పూర్వ ఎవిఎస్ఓ మృతి వివరాలు సీల్డ్‌కవర్‌లో:**

2023 ఏప్రిల్‌లో తిరుమల పరకామణిలో రవికుమార్ 920 అమెరికన్ డాలర్లు చోరీ చేస్తూ అప్పటి ఎవిఎస్ఓ వై.సతీశ్‌కుమార్‌కు పట్టుబడ్డాడు. దీనిపై టిటిడిపై అధికారుల ఆదేశాలతో తిరుమల వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదుచేసి కోర్టుకు నివేదించారు.అయితే చట్టప్రకారం రవికుమార్‌ను అరెస్ట్ చూపకుండా ఇద్దరు మాజీ టిటిడి అధికారులు చూశారనేది గుప్పుమంది. లోక్‌అదాలత్‌తో రాజీచేయడం వెనుక పెద్దమొత్తంలో లబ్ధిపొందారనేది కూడా ప్రధాన ఆరోపణ.

ఇదే కేసులో నిందితుడు రవికుమార్ నుండి 2023 జూన్‌లోనే అప్పటి టిటిడి బోర్డు పెద్దలు 14.43కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను 07 గిఫ్ట్‌డీడ్‌లుగా శ్రీవేంకటేశ్వరస్వామికి స్వీకరించడం కూడా జరిగింది. ఈ వ్యవహారంలో చోరీ సొత్తు విలువ లక్షల్లో ఉంటే శ్రీవారికి కానుకగా 14కోట్ల రూపాయలు ఆస్తులు ఎందుకు స్వీకరించారని, అతనికి ఆస్తుల వివరాలపై మరింతగా దర్యాప్తుచేయాలని తాజాగా హైకోర్టు సిఐడి,ఎసిబిని ఆదేశించడంతో, నిందితుడుకు సంబంధించి ఆస్తులు చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, తిరుపతి, విశాఖల్లో ఉన్నట్లు డాక్యుమెంట్లను, వాటిల్లో కొన్ని విక్రయించినట్లు విక్రయ రికార్డులపై సిఐడి మరింత లోతుగా విచారణ చేయనుంది.

ఈ వివరాలను ఐటి,ఇడికి అందజేస్తే తదుపరి జరిగే పరిణామాలు ఎలా ఉంటాయనేది రాజకీయ వర్గాల్లో, టిటిడి వర్గాల్లో ఎడతెగని ఉత్కంఠగా మారింది. పూర్వ ఎవిఎస్ఓ సతీశ్‌కుమార్ గుంతకల్లునుండి రైల్లో ప్రయాణిస్తూ తాడిపత్రి వద్ద అనుమానాస్పదంగా మృతిచెందిన కేసులో పోస్టుమార్టమ్ సర్టిఫికేట్ వివరాలను సీల్డుకవర్‌లో రిజిస్ట్రార్ జ్యూడీషియల్‌కు అందజేయాలని సిఐడిని ఆదేశించింది.

# వేదాశీర్వచనం శాలువాల్లోనూ కుంభకోణమే

**తిరుమల, డిసెంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం పలు రకాలుగా తిరుమలకు వచ్చే వివిఐపిలు, విఐపిలకు ఆలయ మర్యాదలతో సత్కరించేందుకు, ఆర్జితసేవల్లో వేదాశీర్వచనం పొందే భక్తులకు అందజేసే పట్టుశాలువాలు (శేషవస్త్రం)టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందనేది టిటిడి బోర్డు ఇటీవల వెల్లడించింది. పట్టుశాలువాలు సరఫరా చేయాల్సిన టెండరుదారులు ఆస్థానంలో పాలిస్టర్ శాలువాలు సరఫరా చేసినట్లు, పైగా ధర కూడా విపరీతంగా కోట్‌చేసి మూడింతలు అధికంగా టిటిడి సొమ్మును చేజిక్కించుకున్నారనేది ఇప్పుడు విజిలెన్స్ అధికారులు తేల్చిన విషయం. ఈ అవినీతి అక్రమాల వ్యవహారంపై గతనెలలోనే టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు విచారణకు ఎసిబికి అప్పగించాలని తీర్మానించారు. ఎసిబితో విచారణ చేయాలని అధికారులకు ఆదేశించింది. ఇప్పుడు ఈనెల 16వతేదీ టిటిడి బోర్డు సమావేశం కానున్న నేపథ్యంలో బుధవారం ఈ అవినీతి విషయంపై డిసిఎం పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలతో మళ్లీ తెరపైకి వచ్చింది. పట్టుతో నేసిన శాలువాలు (శేషవస్త్రం దుప్పటి) టిటిడికి అందజేయాల్సిన టెండర్‌దారులు పాలిస్టర్‌శాలువాలు సరఫరాచేసి భారీ మొత్తం తీసుకున్నారనేది గుప్పుమన్న ఆరోపణలు. ఈ వ్యవహారంలో గత పదేళ్లుగా నాసిరకం శాలువాలు సరఫరాపై ఆరోపణలు వెల్లువెత్తాయి. విజిలెన్స్ అధికారులు కూడా విచారణ చేసి నివేదికలు ఇచ్చారు. మార్కెట్లో మేలురకం శాలువాలు 300 రూపాయల నుండి 400రూపాయల వరకు ధర పలుకుతుంది. అయితే గతంలో ఒక్కోశాలువాకు 1,389రూపాయలు టెండర్‌దాఖలుచేసి ఓ ప్రైవేట్ సంస్థ దక్కించుకుని నకిలీవి సరఫరా చేసిందని తేలింది. కొనుగోళ్లలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసేదాతలు, విఐపిలు, ఆర్జితసేవల్లో వేదాశీర్వచనం ఉంటే భక్తులకు దేవదేవుని దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం అందించి, పట్టుశేషవస్త్రంతో సత్కరిస్తారు. ఇందుకు టిటిడి 3వేల రూపాయలు వేదాశీర్వచనం టిక్కెట్ వసూలుచేస్తుంది. ఏటా కోట్లరూపాయలు వ్యయంతో పట్టుశాలువాలు కొనుగోలు చేస్తుంది. గతంలో నగరికి చెందిన విఆర్ఎస్ ఎక్స్‌పోర్ట్స్ సంస్థ 2015నుండి టెండర్ దక్కించుకుని శాలువాలు సరఫరా చేస్తోంది. స్వచ్ఛమైన పట్టుశాలువాలు నిబంధనల మేరకు ఓంనమో వేంకటేశాయ నామంతో శంఖుచక్రం తిరునామం ఉండాలి. అయితే గత ఆరేడుసంవత్సరాలుగా సరఫరాఅయిన పట్టుశాలువాలు నకిలీవని, పాలిస్టర్‌గా ఇటీవల విజిలెన్స్ అధికారులు గుర్తించారు. దీనిధర 400 రూపాయలు విలువ చేస్తే టెండర్‌దారుడు మూడురెట్లు అధికంగా ధర కోట్‌చేసి టిటిడికి సరఫరాచేసి మోసానికి పాల్పడినట్లు టిటిడి అధికారులు గుర్తించారు. ఈశాలువాలను బెంగుళూరు, ధర్మవరంలోని సిల్క్‌బోర్డు పరిశోధనశాలలకు పంపించి తనిఖీ చేయించగా పాలిస్టర్‌వేనని నివేదికలు రావడంతో ఇప్పుడు అవినీతిపై ఎసిబితో విచారణ జరిపించేందుకు సిద్ధమయ్యారు. 16వతేదీ జరిగే బోర్డు సమావేశంలో తుది నిర్ణయం వెలువడించే అవకాశం కనిపిస్తోంది.

# సాస్కి కింద ఐదేళ్లలో ఏపికి రూ.19వేల కోట్లు విడుదల

**విజయవాడ,డిసెంబరు 10,పభాతవార్త ప్రతినిధి:** మూలధన వ్యయం కోసం వడ్డీ లేని రుణాలను సాస్కి (స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్)కింద ఆంధ్రప్రదేశ్‌కు గత ఐదేళ్ళలో రూ.19,287 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. లోక్‌సభలో జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని ఎంపీ కార్యాలయం ఓ ప్రకటనలో వివరించింది 2020-21లో రూ.688 కోట్లు, 2021-22లో రూ.501 కోట్లు, 2022-23లో రూ.6,105 కోట్లు, 2023-24లో రూ.688 కోట్లు, 2021-22లో రూ.501 కోట్లు, 2022-23లో రూ.6,105 కోట్లు, 2023-24లో రూ.4090 కోట్లు 2024-25లో రూ.7,901 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. వీటి ద్వారా రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులు చేపట్టినట్లు వివరించారు.ఇక నెల్లూరు జిల్లాలోని నెల్లూరు,శ్రీసిటీలలో 100 పడకల సామర్థ్యంతో రెండు ఇఎస్ఐ ఆస్పత్రుల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర కార్మికశాఖ సహాయమంత్రి శోభా కరంద్లాజే తెలిపారు.

## వారం - వర్జ్యం

11-12-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
సప్తమి మ.2.02
పూర్వఫల్గుణి రా.3.57,జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : ఉ.11.43-1.26
దు.ఉ.10.10-10.55, 2) మ.2.38-3.23
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. పెద్ద స్థాయిని కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృషభం:** ఇచ్చిన ఋణాలను తిరిగి వసూలు అవ్వటం కష్టమవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. ఆరోగ్యం జాగ్రత్త.

**మిథునం:** మిత్రులతో చేయు నూతన కార్యక్రమములు ఉత్సాహకరముగా, లాభకరముగా ఉంటాయి. వస్త్ర లాభం.

**కర్కాటకం:** మీరు చెబితేనే గాని అభివృద్ధి పనులు మీ కార్యాలయములోని వారికి తెలియవు. వస్తువులు కొనుగోలు చేస్తారు.

**సింహం:** శత్రువుల మూలకముగా కొంత మానసిక ఆందోళనకు గురిఅవుతారు. వాహనయోగం. మిత్రులను కలుస్తారు.

**కన్య :** స్త్రీలతో విభేదాలు ఏర్పడకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోండి. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

**తుల :** అనేక లాభదాయక వ్యవహారములు మీకు అనుకూలముగా మారుటవలన అసూయ పెరుగుతుంది.

**వృశ్చికం:** కొన్ని త్యాగముల కొరకు నిర్బంధములను అతిక్రమించ వలసి వస్తుంది. ప్రమోషన్లకు అవకాశం వుంది.

**ధనుస్సు:** సహోదర, సహోదరీ వర్గయులు కొన్ని కారణముల వలన దూరముగా ఉంటారు. గృహనిర్మాణ యత్నాలు ఫలించవు.

**మకరం:** స్వజనుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. విక్రయ ప్రదర్శనలు కలిసివస్తాయి. ఇంటా బయటా అనుకూలం.

**కుంభం:** విద్యా సారస్వత, రాజకీయ రంగాలలో కొన్ని వివాదాలు రావచ్చు. వ్యాపార ప్రకటనలు ఆకర్షిస్తాయి.

**మీనం :** రహస్యవిరోధులపై విచారణలు, అభియోగాలు సంభవం. ఉమ్మడిగా సాగించే కృషికి ప్రతిఫలం వస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# యునెస్కో వారసత్వ జాబితాలోకి 'దీపావళి'

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగకు ప్రపంచ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. యునెస్కో తన మానవ సంస్కృతికి చెందిన వారసత్వ జాబితాలో దీపావళిని చేర్చినట్లు బుధవారం ప్రకటించింది. ఈ నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో స్పందిస్తూ భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ వార్తతో పులకించిపోతున్నారు. దీపావళి మన సంస్కృతి, విలువలతో పెనవేసుకుపోయింది. ఇది మన నాగరికతకు ఆత్మ లాంటిది. ఈ గుర్తింపుతో దీపావళి ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా మరింత పెరుగుతుంది. శ్రీరాముడి ఆదర్శాలు మనందరినీ ఎల్లప్పుడూ నడిపించాలని పేర్కొన్నారు. కేంద్ర సాంస్కృతిక శాఖమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కూడా స్పందిస్తూ, ఇది భారత్‌కు చారిత్రక దినమని అభివర్ణించారు. ప్రధాని మోడీ హయాంలో భారత సాంస్కృతిక వారసత్వానికి అపూర్వమైన అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోందని ఆయన అన్నారు. మొట్టమొదటిసారిగా భారత్ ఆతిథ్యమిస్తున్న యునెస్కో 20వ అంతర్ ప్రభుత్వ కమిటీ సమావేశాలు ఈ నెల 8 నుంచి 13 వరకు ఢిల్లీలోని ఎర్రకోటలో జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లోనే దాదాపు 80 దేశాలు సమర్పించిన 67 ప్రతిపాదనలను పరిశీలించి, దీపావళికి ఈ గుర్తింపునిస్తున్నట్లు యునెస్కో ప్రకటించింది. ఇప్పటి వరకు ఈ జాబితాలో కుంభమేళా, దుర్గాపూజ, గుజరాత్ గర్బాయోగా సహా 15 భారతీయ అంశాలు ఉండగా, తాజాగా దీపావళి చేరికతో ఈ సంఖ్య 16కి పెరిగింది.

# అట్టుడికిన లోక్‌సభ

>> తీసుకున్నారని, ఈసీ నియామకాలు,నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపించాయని పారదర్శక సంస్కరణలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా అని ప్రశ్నించారు. దీంతో అమిత్ షా ఎదురుదాడికి దిగారు. సభలో తాను ఏం మాట్లాడాలో అన్నది ఎవరూ నిర్దేశించలేరని అన్నారు. కాగా, ఓటర్ల జాబితా నవీకరణ, అర్హత కలిగిన ఓటర్లను నిర్ధారించడం లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) జరుగుతున్నదని అమిత్ షా తెలిపారు. ప్రతిపక్షాలు దీనిపై కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. మీరు గెలిచినప్పుడు ఓటర్ల జాబితాలు ఖచ్చితంగా ఉంటాయి. మీరు కొత్త బట్టలు ధరించి ప్రమాణం చేస్తారు. కానీ బీహార్‌లో లాగా మీరు ఓడిపోయినప్పుడు ఓటర్ల జాబితాలో సమస్య ఉందని అంటారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు పని చేయవు అని ఆయన ఎగతాళి చేశారు. మరోవైపు ఓటర్ల జాబితాలపై రాహుల్ గాంధీ నిర్వహించిన మీడియా సమావేశాలు, ఓటు చోరీని హైడ్రోజన్ బాంబుగా పేర్కొనడంపై అమిత్ షా మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుడు ఓటు చోర్తీ గురించి మాట్లాడారు. అయితే కొన్ని కుటుంబాలు తరతరాలుగా ఓటు దొంగలే అంటూ పరోక్షంగా నెహ్రూ, ఇందిరా గాంధీ కుటుంబాలను ఆయన విమర్శించారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన సంస్థ అని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో పనిచేసే సంస్థ కాదని షా అన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిష్పాక్షికంగా జరపాల్సిన బాధ్యత ఈసీదేనని చెప్పారు. ఎన్నికల సంస్కరణలపై పార్లమెంటులోచర్చించాల్సి ఉండగా విపక్షాలు కేవలం సర్‌పైనే దృష్టిపెట్టాయని ఎద్దేవాచేసారు. గడచిన నాలుగునెలలు సర్‌పై అబద్దాలు వల్లెవేస్తూ ప్రజలను తప్పుదారిపట్టిస్తున్నాయన్నారు.

# రెవెన్యూ డివిజన్ యథాతథం

>> కృతజ్ఞతలు తెలియజేశారు. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందవద్దని, యథావిధిగా అక్కడే పరిపాలన కొనసాగుతుందని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం రైతాంగం సమస్యలపై మాట్లాడుతూ రైతుల అభీష్టం మేరకు ధాన్యం సేకరణ, కొనుగోలు 50 కిలోమీటర్ల వరకూ అవకాశం కల్పించామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు రైస్ మిల్లర్లు అందరికీ అధికార యంత్రాంగం ద్వారా తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మవద్దని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

11-12Pg3 ONG 3 ONG_11-12Pg3 ONG.qxd 11/Dec/25 12:51 AM Page 1



# ఎపికి చెందిన ముగ్గురికి జాతీయ హస్తకళల అవార్డులు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురికి జాతీయ హస్తకళల అవార్డులు దక్కాయి. మంగళవారం, విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2023, 2024కు గానూ జాతీయ హస్తకళల అవార్డులను ప్రదానం చేశారు. 2023కు గానూ శిల్ప గురు అవార్డును డి.శివమ్మ అందుకున్నారు. ఈమె శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన వారు. తోలుపై రామాయణం, మహాభారతం, శ్రీకృష్ణ లీలలను ఆమె అద్భుతంగా చిత్రీకరించారు. అందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఆమెను అవార్డుకు ఎంపిక చేసింది. ఏటికొప్పాక బొమ్మల తయారీలో ప్రావీణ్యం ఉన్న గోర్సా సంతోశ్ 2024కు గానూ జాతీయ అవార్డును అందుకున్నారు. సంతోశ్ అనకాపల్లి జిల్లా ఎలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామానికి చెందినవారు. కలంకారి చేతి పెయింటింగ్‌లో విశేష కృషి చేసిన పి.విజయలక్ష్మి 2023కు గానూ జాతీయ హస్తకళ అవార్డును అందుకున్నారు. ఈమె నెల్లూరు జిల్లా వెంకటగిరి మండలం కుప్పం గ్రామానికి చెందినవారు.

# అంధబాలుడు 220కిలో మీటర్ల స్కేటింగ్

న- గిన్నెస్‌బుక్ రికార్డు కోసం పరుగులు

న- 20వేలు నగదు బహుమతి ఇస్తూ సత్కరించిన



**శ్రీకాళహస్తి/ఏర్పేడు, డిసెంబర్ 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజక వర్గంలోని ఏర్పేడు మండలం కందాడకు చెందిన హర్షవర్ధన్ స్కేటింగ్‌లో ప్రపంచ రికార్డు సాధించటానికి, గిన్నిస్ బుక్‌లో స్థానం సాధించుటకు ప్రయత్నం ప్రారంభించారు. అంధ బాలుడు సుమారు 220 కిలో మీటర్ల దూరం జాతీయ రహదారిపై స్కేటింగ్ చేయటం ను అభినందిస్తూ స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి రూ.20వేలు నగదు బహుమతి అందిస్తూ అభినందించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం లోని ఓ మారుమూల గ్రామం కందాడ. ఈ గ్రామానికి చెందిన హర్షవర్ధన్ తల్లి దండ్రులు సామాన్య కుటుంబీకులు వారి కుమారుడు హర్షవర్ధన్ అంధబాలుడు. పుట్టుకతోనే అంధత్వం వచ్చింది. పదేళ్ళ హర్షవర్ధన్ స్కేటింగ్‌లో రాణించారు. హర్షవర్ధన్ ఉత్తర ఆంధ్ర-కర్నాటకలోని సంగిలి నుంచి శ్రీకాళహస్తి వరకు సుమారు 220 కిలో మీటర్ల ప్రయాణం లక్ష్యంగా సాగారు. బాలుని వెంట అంబులెన్స్, పోలీసు సిబ్బంది వెంటరాగా ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా ఆ చిన్నారి ప్రయాణం సాగింది. మారుమూల గ్రామంలో జన్మించిన అంధబాలుడు పట్టుదల ఉంటే సాధించలేదనిది ఏదీ లేదని తన మనో నేత్ర బలంతో లక్ష్యసాధన సాగించారు.


ఆతని ప్రయాణం శ్రీకాళహస్తికి చేరుకోగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి తెలుగుదేశం నాయకులు ఘనస్వాగతం పలకారు. ఓ అంధబాలుని సాహసాన్ని ప్రశం సించారు. అంతేకాక తన నియోజకవర్గంలో ఓ అంధబాలుడు ఇంతటి సాహసం చేయటం తనకు గర్వకారణమని అభినందించారు. చిన్నారి ప్రతిభను యువ విద్యాశాఖమంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్ళి ఆదుకొనుటకు ప్రయత్నిస్తానని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రకటించారు.

# అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: హోంమంత్రి అనిత



**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అనిత అన్నారు. మంగళవారం సచివాలయంలో హోం మంత్రి అనితను అగ్రిగోల్డ్ బాధితులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని విధాలా న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. నిరాశపడి ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడొద్దని సూచించారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా న్యాయం చేస్తామని మంత్రి అనిత భరోసానిచ్చారు. అగ్రిగోల్డ్ బాధితులందరికి తాము రక్షణగా ఉంటామన్నారు., ఈ అంశంపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్ళి తగిన పరిష్కారం చేస్తామన్నారు.

# అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం: సీఎం చంద్రబాబు



అప్పులు రీషెడ్యూల్ అయితే వడ్డీ భారం తగ్గుతుంది
యేడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుంది
కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి
యూసీలు ఇవ్వండి..

**విజయవాడ డిసెంబర్ 10,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వం అధిక వడ్డీలతో చేసిన రుణాల వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల వల్ల రాష్ట్రానికున్న బ్రాండ్ దెబ్బ తినడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే రుణాలు, వడ్డీలను రీషెడ్యూల్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం ప్రకటించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాకులో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ ఓడీల సమావేశంలో వివిధ శాఖల అధికారులు... ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ మేరకు సీఎం వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పాలకుల నిరక్ష్యంతో సగటున 12 శాతం మేర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చారు. కొన్ని రుణాలను రీషెడ్యూలింగ్ ద్వారా మొదటి ఏడాదిలోనే రూ.512 కోట్ల మేర ఆదా చేయగలిగాం. ఈ ఏడాది మార్చి నాటికి రూ.1000 కోట్ల మేర ఆదా అవుతుంది. ఇవి కొన్ని కార్పొరేషన్లు వివిధ బ్యాంకుల నుంచి అధిక వడ్డీలకు తెచ్చిన అప్పులను పరిశీలించి... బ్యాంకులతో సంప్రదింపులు జరిపితే... ఈ మేరకు ఆదా అయింది. హెచ్ఓడీలు జాగ్రత్తగా వ్యవహరిస్తే ప్రజా ధనం వృధా కాకుండా నిలువరించే అవకాశం ఉంది. మొత్తంగా అప్పులపై రూ.7 వేల కోట్ల మేర ఆదా అవుతుందని అంచనా. గత పాలనలో ఏపీ బ్రాండ్ పోవటం వల్ల అదనంగా వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి. ఇప్పుడు వాటన్నిటినీ రీషెడ్యూలు చేసి ప్రజాధానాన్ని కాపాడుతున్నాం. ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం రావడంతోపాటు... వాళ్లకు సంతృప్తి కలిగించేలా ప్రభుత్వ శాఖలు పనిచేయాల్సిందే. ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు. టెక్నాలజీ ఆడిటింగ్ తో పాటు ఆఫీసర్ల వ్యవహారశైలి మారితే ప్రజలు సంతృప్తి చెందుతారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవడమే కాదు... ఫలానా అధికారి, ఫలానా విభాగం బాగా పని చేస్తుందని ప్రజలే చెప్పే స్థాయిలో అధికారులు పని చేయాలి. అంతా కలిసి పని చేస్తే మూడు నెలల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చే అవకాశం ఉంది."అని సీఎం అన్నారు. "ప్రజారోగ్యం విషయంలో అధికారులు అలెర్టుగా ఉండాలి. నీటి సరఫరా లోపాల వల్ల వ్యాధుల వచ్చే పరిస్థితి ఉండకూడదు. భవిష్యత్తులో ఇలాంటి వాటికి ఆయా శాఖలకు చెందిన అధికారులనే బాధ్యులుగా చేస్తాం. ప్రజలకు సేవలందించే విషయంలో సమాచారాన్ని క్రోడీకరించి... త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలి. ఈ విషయంలో అధికారుల్లో పోటీతత్వం పెరగాలి. దీని కోసమే మొత్తం సమాచారాన్ని క్రోడీకరించి డేటా లేక్ వ్యవస్థను తెచ్చాం. అవేర్ ద్వారా 42 అంశాల్లో ప్రజలకు సమాచారం అందించేలా కార్యాచరణ చేశాం. ప్రతీ విభాగం శాటిలైట్ డేటాను వినియోగించుకుని ప్రజలకు మేలు జరిగేలా ఆ సమాచారాన్ని వినియోగించాలి. ప్రస్తుతం 800కు పైగా సేవలు వాట్సప్ ద్వారా అందిస్తున్నాం. మిగతా 383కుపైగా సేవలు కూడా ఈ పరిధిలోకి వస్తే 1200 సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందించే అవకాశం ఉంటుంది. అధికారులు తప్పు చేసినా... ప్రజాప్రతినిధులు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. న్యాయ విభాగంలోనూ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పెండెన్సీ కేసుల విషయంలో ప్రణాళికలు చేయండి. ఇ ఫైల్స్ డిస్పోజల్ కూడా వేగంగా జరిగేలా చూడండి. కోర్టు కేసులను త్వరగా క్లియర్ అయ్యేలా చూడాలి."అని సీఎం స్పష్టం చేశారు "డిసెంబర్ నెలాఖరులోగా ఖర్చు పెట్టాల్సిన కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను ఇప్పటికీ ఖర్చు పెట్టకుండా వివిధ శాఖలు జాప్యం చేస్తున్నాయి. ఇవి సుమారుగా రూ. 1171 కోట్లు ఉంటాయి. ఈ నిధులను డిసెంబరు 20 లోగా ఖర్చు చేయాలి. వాటికి యుటిలైజేషన్ సర్టిఫికెట్లనూ కేంద్రానికి పంపాలి. ఈ ఏడాది మరిన్ని ప్రాజెక్టుల ద్వారా అదనపు నిధులు వినియోగించుకుంటే రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుంది. కేంద్రం ఇచ్చిన నిధులు మురిగిపోకుండా తక్షణం సద్వినియోగం చేసుకోవాల్సిందే. మంత్రులు ఈ విషయంలో చురుగ్గా వ్యవహరించాలి. ఈ మేరకు వారి వారి కార్యదర్శుల్ని గైడ్ చేయాలి. ఫైనాన్స్ విభాగం, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్లు ఈ అంశంలో బాధ్యత తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలు చేసిన ఖర్చులపై కూడా విశ్లేషణ చేసి వారిని బాధ్యులను చేస్తాం. కేంద్ర ప్రాయోజిత పథకాలపై అన్ని ప్రభుత్వ శాఖలూ తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలి. 2026 మార్చి నాటికల్లా ప్రతీ విభాగం ఆడిట్ పరిధిలోకి రావాలి. ప్రభుత్వ శాఖలు చేసిన వ్యయాన్ని కాగ్‌కు పూర్తిస్థాయిలో వివరించండి. అప్పుడే పారదర్శకంగా నివేదిక ఉంటుంది. తద్వారా క్రెడిబిలిటీ వస్తుంది. రోజుల తరబడి మంత్రుల వద్ద ఫైళ్లు ఉండేందుకు వీల్లేదు.

# రాష్ట్రవ్యాప్తంగా 11 చోట్ల డ్రగ్స్ కార్యాలయాలు

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ,డ్రగ్స్ నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 11 కొత్త డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నూతన కార్యాలయాలను మంగళగిరి ఏపీఐఐసీ ప్రాంగణం వేదికగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు. మొత్తం రూ.11 కోట్ల వ్యయంతో ఈ ఆధునిక భవనాలను నిర్మించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నాణ్యత లేని, కల్తీ మందుల విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈ కొత్త కార్యాలయాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే మాదకద్రవ్యాల నియంత్రణ కోసం'ఈగల్' వంటి ప్రత్యేక బలగాలు ఏర్పాటు కాగా, డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయాల విస్తరణ ద్వారా ఔషధ రంగంలో పర్యవేక్షణ మరింత పటిష్టమవుతుందని ఆయన పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ...ఇప్పటి వరకు అద్దె గదుల్లో డ్రగ్స్ కార్యాలయాలు ఉండేవి. ఆ ఇబ్బందులు తప్పాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4వేల డ్రగ్ శాంపిల్స్ సేకరిస్తున్నామని పేర్కొన్నారు. కొత్త ల్యాబుల ఏర్పాటుతో ఏటా 3వేల శాంపిల్స్ అదనంగా సేకరణ జరుగుతుందన్నారు. లక్ష్యానికి ఇంకా 9వేల శాంపిల్స్ పరీక్షలు చేయవచ్చని తెలియచేశారు. కల్తీ మందులు, కాలం చెల్లిన మందులు, నిరోధానికి ఔషధ ప్రయోగశాలలు ఉపయోగపడతా యన్నారు. కల్తీ, నాణ్యతలేని మందులు చలామణిలో ఉండరాదనేది ప్రభుత్వం లక్ష్యంగా పేర్కొన్నారు. సిబ్బంది కొరత ఉందని, రెగ్యులర్ పోస్టులను ఏపీఎస్ఎస్సీ ద్వారా కాకుండా వేగంగా భర్తీ చేయడానికి మెడికల్ సర్వీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నియామకాలు పూర్తి చేస్తామని ప్రకటించారు. కేంద్రప్రభుత్వం 20 వేల జన ఔషధ దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల పేదలకు మేలు జరుగుతుందన్నారు. కాలం చెల్లిన మందులు, నిషేధిత మందులు మార్కెట్ లోకి వస్తున్నాయన్నారు. వీటిపై నిఘా పెట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 152 మందుల దుకాణాలను ఇటీవల తనిఖీలు చేస్తే 148 దుకాణాలకు సరైన అనుమతులు లేవని వెల్లడించారు. భవిష్యత్తులో అలాంటి తప్పులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. అధికారులు, ఉద్యోగులు అవినీతి, అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వం ప్రాథమిక భాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి మండలానికి ఒక జన ఔషధ కేంద్రాన్ని ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామని ప్రకటించారు. ఈ 11 నూతన కార్యాలయాలు అందుబాటులోకి రావడంతో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తన పరిధిని విస్తరించుకోవడానికి ఆస్కారం ఏర్పడింది. తనిఖీలను వేగవంతం చేయడం, ఔషధ లైసెన్సుల జారీ, రెను్యవల్ ప్రక్రియలు మరింత పారదర్శకంగా, వికేంద్రీకృతం చేయడానికి అవకాశం లభించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో నాణ్యతా ప్రమాణాలు పాటించని ఫార్మసీలు, ఔషధ తయారీ యూనిట్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఈ కార్యాలయాలు స్థానిక స్థాయిలో కీలక కేంద్రాలుగా పని చేస్తాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కల్తీ ఔషధాల బెడదను నివారించడంలో లైసెన్స్ లేని మందుల అమ్మకాలను అరికట్టడంలో ఇవి క్రియాశీలక పాత్ర పోషిస్తాయి. ఈ కార్యాలయాల ద్వారా మందుల నాణ్యత పరీక్షల కోసం నమూనాలు సేకరించడం, వాటి విశ్లేషణలు వేగవంతం చేయడం వంటి పనులు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఏర్పడుతుంది.



# గోదావరి డెల్టా ముంపు సమస్యను పరిష్కరిస్తాం :మంత్రి నిమ్మల

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** గోదావరి డెల్టా ముంపు సమస్యను పరిష్కరించడంతోపాటు ఇరిగేషన్ సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గోదావరి డెల్టాలో ముంపు నివారణకు అవసరమైన లైడార్ సర్వేకు రూ.13.4 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. అమరావతి సచివాలయంలో గోదావరి డెల్టా ఆధునీకరణ పనులపై అధికారులతో సమీక్షించారు. డిసెంబర్ నెలకు గోదావరి జిల్లాల్లో ముంపు సమస్యపై లాకులు, గేట్లు మరమ్మతులకు సమగ్ర డిపిఆర్ తయారు చేయాలని ఏజెన్సీని ఆదేశించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో డెల్టా ప్రాంతానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. ఆధునీకరణ పనులు నిలిపేయడంతో సమస్య మరింత జఠిలమైందన్నారు. పూడికతీత చేయకపోవడంతో పొలాలన్నీ ముంపునకు గురై ధాన్యాగారంగా ఉండాల్సిన గోదావరి మొదటి పంట వేసుకోలేని పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. దీనిపై లైడార్ సర్వే నిర్వహించి సమగ్ర అభివృద్ధి చేస్తామని చెప్పారు. అలాగే ధవళేశ్వరం గేట్లు ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి రూ.150 కోట్లు మంజూరు చేశారని అన్నారు. ఈ సమావేశంలో జలవనరులశాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇఎన్‌సిలు నరసింహమూర్తి పాల్గొన్నారు.

# రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధి శ్రీకాంత్ అరెస్ట్

**విజయవాడ,డిసెంబరు 10 ప్రభాతవార్తప్రతినిధి:** మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల నేపథ్యంలో విజయవాడ పటమట పోలీసులు ఏపీ కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధి వై.శ్రీకాంత్‌ను అరెస్ట్ చేశారు. శ్రీకాంత్‌పై చర్యలు తీసుకోవాలని కబడ్డీ సంఘం మాజీ కార్యదర్శి కోదాలి పిచ్చేశ్వరరావు(కెపి) చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ చర్యను తీసుకున్నారు. కబడ్డీలో రాణించాలనితమ ఆశలపై వై.శ్రీకాంత్ నీళ్ళు చల్లారని జిల్లాకు చెందిన కబడ్డీ క్రీడాకారులు ఇటీవల ఆరోపించారు. గత మూడేళ్ళుగా ఎంత మంది అధికారులకు ఫిర్యాదు చేసినా తమకు న్యాయం జరగలేదని అన్నారు. శ్రీకాంత్‌కు మున్సిపల్ కమీషనర్, శాప్ ఉన్నతాధికారులు, నగర పోలీసు అధికారులు, ఓ ఎంఎల్‌సి అండదండలు ఉన్నట్లు వారు ఇటీవల ఆరోపించారు. ఈ మేరకు గత నెల వారు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద నిరసనకు దిగారు. కృష్ణాజిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పనిచేసిన శ్రీకాంత్ అవినీతితో పాటు అసోసియేషన్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని వారు ఆరోపణలు గుప్పించారు. అతడిని అసోసియేషన్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మాజీ కార్యదర్శి కబడ్డీ సంఘం కేపీ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో శ్రీకాంత్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# భారత రాజ్యాంగం అన్ని మతాలకూ ఒకేలా వర్తిస్తుంది : డిసిఎం పవన్

**విజయవాడ.డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగం అన్ని మతాలకూ ఒకేలా వర్తిస్తుందని, ధర్మం , రాజ్యాంగం ఒకే దిశలో మార్గదర్శకాలుగా పనిచేస్తాయని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇస్లాం, క్రైస్తవ మతాలకు ఒకలా, హిందూ మతానికి మరోలా నిబంధనలు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. మెజారిటీ పేరిట హిందువులు వివక్షకు గురవుతున్నారని అన్నారు. హిందువులు మెజారిటీ అనేది ఒక భ్రమ. కులం, మతం, భాష, ప్రాంతాల వారీగా వారు విడిపోయి ఉన్నారు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. సనాతన ధర్మ రక్షణ దేశంలోని ప్రతి హిందువుని బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. తమిళనాడులోని తిరుప్పరంకుండ్రం మురుగన్ ఆలయంలో దీపావళి దీపోత్సవ కార్యక్రమానికి మద్రాస్ హైకోర్టులో విజయం సాధించినా, పోలీసులు అనుమతి ఇవ్వకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. హిందువులు తమ విశ్వాసాలు, ఆచారాలు పాటించడానికి కోర్టులు వెళ్లాల్సి పడటం దుర్భరం అన్నారు. సనాతన ధర్మ రక్ష బోర్డు ఏర్పాటును ఆయన ప్రతిపాదించారు. భక్తులు తమ ఆలయాలు, మతపరమైన కార్యక్రమాలను స్వయంగా నిర్వహించుకునేలా ఈ బోర్డు ఏర్పడాలి. కోర్టు విజయాలతో సరిపోదు, ఆచారాలు కాపాడాలి అని తెలిపారు.

# గుడివాడ రాజకీయాల్లో మాజీ మంత్రి కొడాలి నాని క్రియాశీలకం

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** గుడివాడ రాజకీయాల్లో మాజీ మంత్రి కొడాలి నాని క్రియాశీలకమయ్యారు,. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత పార్టీ కార్యక్రమంలో తొలిసారి పాల్గొన్నారు కొడాలి. ఎన్నికల్లో ఓటమి, అనారోగ్య సమస్యలతో దాదాపు 18 నెలలుగా ప్రత్యక్ష రాజకీయాలకు మాజీ మంత్రి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి నాని.. గవర్నర్‌కు అందించే వినతిపత్రంలో సంతకం చేశారు. ఆపై వినతి పత్రాలను జిల్లా కమిటీకి అందించే పార్టీ శ్రేణుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ శ్రేణులతో కొడాలి నాని ఉత్సాహంగా మాట్లాడారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్య అందాలనే మంచి సంకల్పంతో మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటుకు పునుకున్నారని కొడాలి నాని అన్నారు. వైసీపీ పాలనలో ఐదు కళాశాలలు పూర్తి చేయగా... మరో ఐదు కళాశాలల నిర్మాణం తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. పేద ప్రజలు, విద్యార్థులకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, హాస్పిటల్స్ ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ కుట్రను అడ్డుకునేందుకు మాజీ సీఎం జగన్ ప్రజలతో కలిసి పోరాటాన్ని మొదలుపెట్టారన్నారు. తాము తలపెట్టిన ఉద్యమానికి ప్రజల నుంచి చక్కటి స్పందన వచ్చిందని చెప్పారు. ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాభిష్టానికి అనుకూలంగా వ్యవహరించాలని కేంద్రాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఉద్యమంలో తాము సేకరించిన వినతి పత్రాలను వైసీపీ అధినేత జగన్ నాయకత్వంలో గవర్నర్‌కు అందజేయనున్నట్లు మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు.

## స్క్రబ్ టైఫస్‌పై ఆందోళన వద్దు : రాష్ట్ర ఆరోగ్యశాఖ

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రోజురోజుకూ స్క్రబ్ కేసులు, వాటి వల్ల సంభవిస్తున్న మరణాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ 1566 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదైనట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ తెలిపింది. ప్రతి సంవత్సరం శీతాకాంలో ఈ బాక్టీరియా వసుందని, ఇది వెంటనే ప్రాణాంతకం కాదని, స్కబ్ టైఫస్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీనిపై అంతర్జాతీయ నిపుణులతో చర్చించామని, బాక్టీరియా వల్లే మరణాలు సంభవిస్తున్నాయనేందుకు ప్రూఫ్ లేదని తెలిపింది. ఈ మరణాలకు అనేక కారణాలున్నాయని తెలిపింది. ఎవరైనా రే జ్వరం వస్తే వెంటనే డాక్టర్ వద్దకు వెళ్ళాలని, పేడ పురుగు వల్ల ఈ వైరస్ వస్తున్నందువల్ల. గ్రామాల్లో ప్రజలు .జాగ్రత్తగా ఉండాలని సూచించింది. డాక్టర్లు సూచించిన యాంటీ బయాటిక్స్ వాడాలని తెలిపింది. కాగా...గుంటూరు జీజీహెచ్‌లో స్క్రబ్ టైపస్ లక్షణాలతో నలుగురు చనిపోయినట్లు ఆస్పత్రి సూపరింటెంటెంట్ తెలిపారు.

## పార్టీకి తెలియకుండా ప్రకటనలు ఇవ్వకండి : జనసేన

**విజయవాడ,డిసెంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ నాయకులకు జనసేన పార్టీ కీలక అలర్ట్ జారీ చేసింది. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి సంచలన ప్రకటన విడుదల చేసింది. జనసేన పార్టీ నాయకులకు విజ్ఞప్తి అంటూ పలు సూచనలు పాటించాలని తెలిపింది. వివిధ రాజకీయ, సామాజిక అంశాలపై పార్టీ నాయకుడు హోదాలో స్పందించే సమయంలో ఖచ్చితంగా కింది సూచనలు పాటించాలని పిలుపునిచ్చింది

# కూటమి పాలనలో ఎన్నో విజయాలు సాధించాం

**రూ. 1.54 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు: మంత్రి కొలుసు పార్థసారధి**



**నూజివీడు/ముసునూరు/ప్రభాత వార్త:** నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం ముసునూరు గ్రామంలో సి, సి, రోడ్లు, యాదవులు కమ్యూనిటీ, హాల్ , మరియు గుల్లపూడి గ్రామంలో సి, సి, రోడ్లు, శంకుస్థాపన చేసి విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి. సుమారు.43.లక్షల తో సి, సి రోడ్లు శంకుస్థాపన మరియు యాదవులు కమ్యూనిటీ హాల్ రూ.20 లక్షల తో శంకుస్థాపన గుళ్లపాడు గ్రామములో జల్జీవన్ మిషన్ రూ.59లక్షల సుమారు, ,రూ.32లక్షల.సి, సి, రోడ్లు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టారు. గ్రామంలో అనంతరం ప్రజల తో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలు సాధించామని, రానున్న రోజులు అన్ని మంచి రోజులేనని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు ప్రజలు మనోభావాలు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం లో రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు బ్యాలెన్సుగా ముందుకు సాగుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా పెద్దమొత్తంలో పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం రూ 15 లకే మూడు పూటలూ కడుపునిండా భోజనం పెట్టి నిరుపేదలు ఆకలి తీర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తల్లికి వందనం అమలు చేసి, కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి రూ 15వేల రూపాయలు చొప్పున అందిస్తున్నామని అన్నారు. డిఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయుల పోస్టులను నియమించామని అన్నారు. అన్నదాత సుఖీభవ రూ.20 వేలు, రైతన్నా మీకోసం ద్వారా రైతులకు వ్యవసాయ సాగులో మెలుకవలు తెలియజేయడం. పింఛన్లు రూ.4 వేలు పెంపు. మహిళలకు ఉచిత బసు. వికలాంగులకు రూ .6 వేలు, బెడ్ రెస్ట్ పేసెంట్లకు రూ.15వేలు, డయాలసిస్ పేసెంట్లకు రూ.10 వేలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం అన్నారు. బహుళ జాతి సంస్థల రాకతో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడి తద్వారా సుమారు. నిరుద్యోగ యువతకు సుమారు.7 లక్షల ఉద్యోగ కల్పన దేశంలోనే నెంబర్ 1 నిలిసిన కూటమి ప్రభుత్వం అన్నారు. 3లక్షల ఇళ్ల నిర్మాణం. ఉచిత దీపం పథకం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం. 177 నుండి 178/2025-26, తేది: 07.12.2025
కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స (ప్రా) విభాగము, పొదిలి పరిధిలో వివిధ నిధుల క్రింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించడమైనది. 2 పనులకు అంచనా విలువ: రూ. 17.50 లక్షలు. టెండర్లు తేది: 12.12.2025 నుండి ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in నందు చూడగలరు. ఫోన్: 9100121663.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స (ప్రా) విభాగము, పొదిలి.
DIPR.NO. 18346/CL/ADVT/1/1/2022-23 తేది: 10.12.2025

వార్త

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కానీ మార్పు మాత్రమే అభివృద్ధిని కనపరచగల ఏకైక సాధనం.

-ఛార్లెస్ కాధరింగ్

# కొత్త దార్శనిక మార్గం


చిన్న అడుగులే భారీ లక్ష్యాల సాధనకు తోడ్పాటునందిస్తాయని ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ అవార్డు గ్రహీత అభిజీత్ బెనర్జీ చెప్పిన భాష్యాలు నూటికి నూరు పాళ్లూ నిజం. గమ్యం లేకుండా గమనం ఉండదు.అందుకే తెలంగాణ ప్రభుత్వం 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించింది. ఎందరో పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తలు వచ్చి దీవించి వెళ్లారు.భాగస్వాములవ్వాలని ఆశించారు. నోబెల్ గ్రహీతలు సైతం వారికున్న విశేషానుభవం, విశ్లేషణా సామర్థ్యంతో తెలంగాణ సదస్సు ముందుంచిన భవిష్యత్ ప్రణాళికలను, ఆర్థిక ప్రగతి పనరతాలను క్రోడీకరించారు. తెలంగాణ వెలిగిపోవడం ఖాయమనే నమ్మకాన్ని వెలిబుచ్చి వెళ్లారు. ఇకపై తెలంగాణ ప్రభుత్వం వేసే ప్రతి అడుగూ, చేసే ఆలోచనల 'రేపటి తెలంగాణ' కోసమేనని తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేయడాన్ని బట్టి తెలంగాణ నేటి గమనం- రేపటి గమ్యస్థానంపై స్పష్టమైన అవగాహనలోనే ప్రణాళికలు ఏర్పాటు చేసినట్లు ద్యోతకమవుతోంది. బుడిబుడి అడుగులు లేకుండానే అమాంతం అభివృద్ధిని 'ఫ్యూచర్ సిటీ' వైపు నుంచే కేంద్రీకృతం చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనను ఎంతో మంది ప్రశంసించారు. తెలంగాణ అభివృద్ధిని, పారిశ్రామిక ప్రగతిని కాంక్షిస్తూ బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ శుభాకాంక్షలు అందచేసారు. సమ్మిట్‌లో ఆర్థిక, సమ్మిళిత, సుస్థిరవృద్ధి దిశగా ముందడుగు వేసి, భావితరాల కోసం తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఆ తర్వాత సమ్మిట్‌కు హాజరైన ఆహూతులు, పారిశ్రామికవేత్తలు, సెలబ్రిటీలు దార్శనిక పత్రంలోని అంశాలపై చర్చించారు. 'తెలంగాణ మీన్స్ బిజినెస్' నినాదంతో విడుదల చేసిన పత్రంలో వాంచించినట్లే తెలంగాణలో 5.75 లక్షల కోట్లు భారీ పెట్టుబడులు పెట్టేందుకు ఎందరో పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు.ఆశించిన మేరకు పరిశ్రమల స్థాపన జరిగితే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయి. ఇదొక తెలంగాణ ప్రాంత ఆశయాల వేదికగా పలువురు పేర్కొన్నారు.పదేళ్లలో ఒక ట్రిలియన్, 22 ఏళ్ల తర్వాత స్వాతంత్య్రం వచ్చి వందేళ్లయిన నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో ప్రముఖుల ప్రసంగాలు హైదరాబాద్‌ను శీఘ్రగతిన మరోస్థాయికి తీసుకెళ్లే విధంగా ఉన్నాయి. ఢిల్లీలో కాలుష్యం, బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలతో అక్కడి పరిశ్రమలు తరలిపోతున్నాయన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చిన మాజీ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ ప్రొ.అరవింద్ సుబ్రహ్మణ్యం వాటన్నిటికీ హైదరాబాద్‌లో మంచి అవకాశాలున్నాయని తెలిపారు. ఆకాంక్షలు ఏ స్థాయిలో ఉన్నా ఆచరణలో సమర్థవంతంగా కదిలితే లక్ష్య సాధన తేలికేనని పలువురు అభిప్రాయపడ్డారు. సదస్సు తొలిరోజు 2 లక్షల 43 వేల కోట్ల మేరకు, రెండో రోజున మరింత ఆశాజనకంగా 3 లక్షల 32వేలకోట్ల పెట్టుబడులు సాధించడంలో ప్రభుత్వ ప్రణాళిక విజయవంతమైనట్లే. పెట్టుకున్న లక్ష్యాలు ఆచరణలో కష్టతరమైనప్పటికీ అసాధ్యమేమీ కాదంటూనే తెలంగాణ అన్‌స్టాపబులే కాదు అన్‌బీటబుల్ కూడా అని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తెలంగాణ అభివృద్ధిని కాంక్షించారు. రాష్ట్రంలో రూ.70వేల కోట్లతో 150 ఎకరాల్లో 1గిగావాట్ సామర్థ్యంతో డేటా పార్క్‌ను ఏర్పాటు చేయడానికి ఇన్‌ఫ్రాకీ పార్క్‌తో ఒప్పందం కుదిరింది. జెసికె ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ రూ.9వేల కోట్ల పెట్టుబడులకు, పర్యాటన రంగంలో రూ. 7,045 కోట్లు పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. ఎసిపి గ్రూపు మొత్తం రూ. 6750తో 1 గిగావాట్ డేటా సెంటర్‌కు పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేయగా, బయోలాజికల్-ఇ సంస్థ పరిశోధన అభివృద్ధి తయారీ విభాగాల్లో రూ. 3,500 కోట్ల పెట్టుబడులు పెట్టాలని ప్రణాళిక వేసుకుంది. రూ.1100 కోట్లతో ప్రపంచంలోనే తొలి ప్లగ్ఇన్ హైబ్రిడ్ మోటార్ బైక్ కేంద్రేర్పాటు చేయనుంది. ఏమయితేనే హైదరాబాద్‌తో ఫ్యూచర్ సిటీ వినూత్నంగా రూపుదిద్దుకోనుంది. ఈ ప్రతిపాదనలన్నీ దిగ్గజ పారిశ్రామికవేత్తల నుంచే రావడం ఒక శుభసూచికం. అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు దక్కాలనే ఆశయంతో రూపొందించిన దార్శనిక పత్రంలో ప్రజల ఆకాంక్షలన్నీ పొందుపరిచారు. తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఐఎస్‌బి, నీతి ఆయోగ్ సహకారంతో మేధావులచే రూపొందించడంతో విశిష్టత పొందింది. మౌలిక సదుపాయాల కల్పన, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి వైవిధ్యమైన అంశాలను క్రోడీకరించారు. పైగా చైనాలోని గ్వాంగ్ డాంగ్ ప్రావిన్స్ అభివృద్ధిలో చోటుచేసుకున్న అంశాలను కూడా చర్చించారు. అదే మోడల్‌లో ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఇప్పటికే హైదరాబాద్ నగరం ఐటి, బయోసైన్సెస్,వంటి రంగాల్లో అప్రతిహాత అభివృద్ధి సాధించింది. ఈ తరుణంలో వాటి అనుబంధరంగాలకు కూడా ప్రోత్సహించాల్సినఅవశ్యకత ఉందని గుర్తించింది. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థ రూపకల్పన దిశగా'వికసిత్ భారత్' లక్ష్య సాధనతో ప్రధాని నరేంద్రమోడీ ముందుకు వెళ్తుండగా అందులో పదోవంతు హైదరాబాద్ అభివృద్ధికి దోహదపడే దార్శనిక పత్రాన్ని ప్రతిపాదించడం తెలంగాణ పాలకుల విజన్‌ను తెలియచేస్తోంది. తెలంగాణ ఆత్మ విశ్వాసాన్ని ఈ సమ్మిట్ ప్రతిబింబింప చేసింది.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తనభావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకి రాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.



నెహ్రూ

# ప్రజావాక్కు



## ప్రకృతి విపత్తులు

**భూవాతావరణంలో** వస్తున్నవేగవంతమైన మార్పుల కారణంగా ప్రకృతి విపత్తులు ఇప్పుడు అరుదైన ఘటనలు కాక, తరచూపునరావృతమయ్యే సాధారణ పరిణామాల్లా మారుతున్నాయి. అతి భారీ వర్షాలు, తుఫాన్లు, వరదలు వంటివి భవిష్యత్తుకు హెచ్చరికలుగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది దక్షిణాసియాలో (థాయిలాండ్, ఇండోనేషియా, శ్రీలంక) అసాధారణ వర్షాలు,తుఫాన్ల కారణంగా వెయ్యికి పైగా ప్రాణ నష్టం, వేలాది కుటుంబాలకు నిలువ నీడ లేకుండా పోయింది. ఈ విపత్తులు ప్రకృతి ఉగ్రరూపం కాదని,మనం ప్రకృతితో వ్యవహరిస్తున్న తీరుకు ప్రతిఫలమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారతదేశంలో ప్రాణ నష్టం కొంతవరకు అదుపులోఉన్నా,వేలాది హెక్టార్ల పంట నష్టం దేశ ఆహార భద్రతపై ప్రభావం చూపుతోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పరీక్షల షెడ్యూల్

తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 10వ తరగతి (ఎస్ఎస్‌సి) పరీక్షల షెడ్యూల్ విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.మార్చి 14నుండి ఏప్రిల్ 16వరకు జరిగే ఈ పరీక్షలకు ప్రతీ పరీక్షమధ్య మూడు రోజుల విరామం ఇవ్వడం ప్రభుత్వం తీసుకున్న అత్యంత శ్లాఘనీయమైన నిర్ణయం. సాధారణంగా 10వ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే కీలక దశ. ఈ నేపథ్యంలో ఒకదాని తరువాత ఒకటి పరీక్షలు ఉండడం వల్ల విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతారు. ఈసారి ప్రభుత్వం ఇచ్చిన విరామం వల్ల పాఠ్యాంశాలను సమగ్రంగా పునశ్చరణ చేసుకునే అవకాశమూ, ప్రశాంతంగా పరీక్షలకు హాజరయ్యే అవకాశం కూడాలభిస్తుంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## హక్కులను హరించవద్దు

**నాలుగు** కార్మిక కోడులను కార్మికసంఘాలు వ్యతిరేకించినను నోటిపై చేయడం వలన అవి 21 నవంబర్ 2025 నుండి అమల్లోకి వచ్చాయి.ఈ కోడ్ వలన ఫిక్సెడ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ప్రోత్సహిస్తుంది. రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే వారికి కూడా ప్రయోజనాలు లభిస్తాయని ఇది పేర్కొంటున్నప్పటికీ, కార్మికులకు ఉద్యోగ భద్రత లేదనే సత్యాన్ని ఇది దాచిపెడుతుంది.

- ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

## వందేమాతరంపై చర్చ గరంగరం

**వందేమాతరం** గీతం బంకించంద్ర చటోపాధ్యాయ రచించి 150 ఏళ్ళ గడిచిన సందర్భంగా పార్లమెంట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. ఆంగ్లేయుల పాలనకి వ్యతిరేకంగా దేశాన్ని ఏకంచేసి నడిపించిన ఆ గీతం,స్వాతంత్య్ర పోరాటానికిముందు, తర్వాత దేశభక్తిని ప్రోది చేస్తూ ప్రజల్ని ఉర్రూతలూపుతున్న ఆ గీతం పార్లమెంట్‌లో అన్నిపక్షాల్ని ఏకంచేయడంలో మాత్రం విఫలమైంది.యథావిధిగా రాజకీయలబ్ధికోణాలు చర్చలో చోటు చేసుకున్నాయి.ఆ గీతంపైవివాదాలు పాతవేఅయినా, నేడు వివాదాలను పక్కనపెట్టి, స్ఫూర్తిని నింపుకోవాల్సింది. రానున్న కాలంలో భారతీయత గొప్పదనాన్ని ఎలా కాపాడుతూ ముందుకు పోగలమో చర్చించాల్సింది. ఆ దిశగాచర్చ నడిపించడం కన్నా, తమ తమ వాదనల్ని ముందుకు నడిపించడానికే ఇరువర్గాల ప్రయత్నాలు జరిగాయి. 150 ఏళ్ల పాటు జాతిని మేల్కొలిపిన వందేమాతరం గీతంపై చర్చ జరగాల్సిన తీరు ఇది మాత్రం కాదు. జాతీయ గేయం సౌందర్యం, స్ఫూర్తి కాపాడుకొనే అవసరం ఇప్పుడు అందరిపై ఉంది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## మంచివారిని చెడ్డవారిగా చూపొద్దు

**వంద సంవత్సరాల** క్రితం బంకిమ్ చంద్ర చటర్జీ కలం నుండి ఆవిర్భవించిన వందేమాతరం గీతంభారత స్వాతంత్య్ర ఉద్యమంలో ఉద్వేగంతో ఆనాటి రథసారథులు ఆలాపించి నడిపించి అనేక ప్రాణత్యాగాలు చేసిఎట్టకేలకు బ్రిటిష్‌వారి సంకెళ్ల నుంచి విముక్తి పొందడం జరిగింది. భారత ప్రథమ ప్రధాని ఆనాటి కాంగ్రెసు అధ్యక్షుడైన జవహర్ లాల్ నెహ్రూ కొన్ని అనివార్య కారణాల వల్ల వందేమాతరం గీతం నుంచి కొన్నీ లైన్లు సెక్యులరిజమ్‌ను దృష్టిలోఉంచుకొని తీసివేయవలసి వచ్చింది. ఆనాటి మంచివారిని ఇప్పుడుచెడ్డవారిగా చూడడం మంచి పద్ధతి కాదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## భూకబ్జాలను అరికట్టాలి

**రాష్ట్ర ప్రభుత్వం** ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఎస్సీ ఎస్టీ ఇండ్ల స్థలాలలోబీసీ సామాజిక వర్గానికి చెందిన వారు నిబంధనలకు వ్యతిరేకంగా కొనుగోలు అమ్మకాలు చేసి ఇతరుల ఇండ్ల స్థలాలను ఆక్రమించి అడిగితే దాడులు దౌర్జన్యాలు చేస్తూ భూకబ్జాలకు పాల్పడుతున్నారు. ఇండ్ల పట్టాల విస్తీర్ణం. మ్యాపులు రెవిన్యూ అధికారుల వద్ద ఉన్న వాటిని ప్రదర్శించాలి. చాలా కాలనీలలో భూకబ్జాలు ఎక్కువగా అవుతున్నాయి.

- రాపాక రవీందర్, జనగాం

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# ప్రపంచాన్ని వెనక్కి నడిపిస్తున్న ట్రంప్

*సాంకేతికంగా అధునాతన జ్ఞానాన్ని కూడా అందించాలి. కాని డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన తర్వాత 'భూతాపం' దుష్పరిణామాలపై అగ్రరాజ్య దేశాధ్యక్షునికి విశ్వాసం లేకపోవడం ప్రపంచాన్ని వెనక్కి నడిపిస్తోంది. ఇప్పటికే పారిశ్రామిక విప్లవ శతాబ్దాల ముందు రోజులకంటే సగటున 0.8డిగ్రీల సెంటీగ్రేడ్ దాటిన గ్లోబల్ వార్మింగ్ కారణంగా ప్రపంచం వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు, కరవు కాటకాలు,అగ్ని విపత్తులతో మానవాళి మృత్యు విధ్వంసం చవిచూస్తోంది. 2030 నాటికి పూర్వ అమెరికా అధ్యక్షుడు ఒబామా కాలం నాటి లక్ష్యం ప్రకారం కర్బన కాలుష్య వాయువులను విద్యుత్ ఉత్పాదన రంగంలో 2005లోని తీవ్రతకు ఎగువగా 32శాతం క్షీణింపచేయాలి. ప్రస్తుత ట్రంప్ అధ్యక్షతన, అమెరికా విశ్వవిలయానికి ఉర్రూతలూగే సన్నాహాలు ప్రకటిస్తోంది. 'డ్రిల్ బేబీ డ్రిల్' ట్రంప్ కట్టుకథలు ప్రపంచాన్ని ఎటు నడిపిస్తాయి?*

జయసూర్య

మానవాళి మనుగడకే పెను విపత్కర వైపరీత్యాలతో యావత్ప్రపంచాన్ని మృత్యుపాశావరణంగా విలయం వైపు నడిపిస్తున్న భూతాపాన్ని నియంత్రించే తక్షణ చర్యగా కర్బన ఉద్గారాలను క్షీణింప చేయాలని, ఐక్యరాజ్య సమితి హెచ్చరిస్తోంది. బొగ్గు, చమురు వంటి భూగర్భ నిక్షేపాలను, ఇంధనాలుగా మండించటం వలన కార్బన్ డై ఆక్సైడ్ తదితర ఉద్గారాల వలన భూతాపం పెరిగి, ప్రపంచ మానవాళి విధ్వంసం, మృత్యు సంక్షోభాన్ని ఎదు ర్కొంటోంది. 2016 ప్యారిస్ ఒప్పందం, వాతావరణ ఉష్ణోగ్రతలు పారిశ్రామిక విప్లవం ముందు ఉన్న స్థాయి కన్నా, రెండు డిగ్రీల సెంటీగ్రేడ్‌కు మించకుండా నియంత్రించాలని, రెండు దశాబ్దాల క్రితం నుంచి పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరికకు అను కూలంగా తీర్మానించింది. కాని ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'అమెరికా ఫస్ట్' అంటూ కొత్త నినాదం తలకెక్కించుకుని 195 దేశాలు ఆమోదించిన ప్యారిస్ ఒప్పందానికి తూట్లు పొడిచాడు. పారిశ్రామిక యుగం ఆవిర్భావం తర్వాత, అగ్ర సంపన్న రాజ్యాలైన అమెరికా, చైనాలు అగ్రస్థాయిలో కర్బన కాలుష్యం సృష్టి స్తూ, పర్యావరణ విధ్వంస కారకులుగా ప్రపంచాన్ని మృత్యు సంక్షోభం వైపు నెట్టేసాయి. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయిన మరు క్షణంలో అమెరికా ప్యారిస్ ఒప్పందం నుంచి వైదొలగింది. కర్బన్ ఉద్గారాల తగ్గింపు చర్యలు తీవ్ర విఘాతం ఎదుర్కొంటున్నాయి. ట్రంప్ ప్రభుత్వం బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాల వినియోగంపై దృష్టి సారించింది. నిస్సిగ్గుగా అగ్ని రాజేసి, భూమిని తాపాన్ని మరింత పెంచి, అగ్నిగుండం చేయాలని అధ్యక్షుడు ట్రంప్ కార్యాచరణ ప్రారంభించాడు. భూతాపం పెరగడం ఉత్తుత్తి భ్రమగా కొట్టిపారేసాడు. గ్లోబల్ వార్మింగ్ ఒక తమాషా అన్నాడు. 'మనకున్నది ఒక్కటే భూమి' అన్న స్పృహ లేకుండా వ్యవహరిస్తున్నాడు. బొగ్గు వంటి శిలాజ ఇంధనాలు మరింతగా కొల్లగొట్టడానికి 'డ్రిల్ బేబీ డ్రిల్' డ్రిలింగ్ గాండ్రింపు మొదలెట్టాడు. ప్యారిస్ ఒప్పం దం అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోందని, దాన్ని చించిపారేయాలన్నాడు. చైనా ఎటువంటి శిక్ష లేకుండా తప్పించుకొంటుంటే అమెరికా తన పరిశ్రమలను ధ్వంసం చేసుకోలేదని ఆక్రోశం, ఆగ్రహం వెళ్లగక్కాడు. ప్రపంచంలో అతిపెద్ద ముడి చమురు దేశంగా అమెరికా 2023లో రికార్డు సాధించింది. 2022లోనే లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ అతిపెద్ద ఎగుమతి సాధించిన, అగ్రరాజ్యాంగా గుర్తింపు పొందింది. 2025లో మళ్లీ దేశాధ్యక్షుడైన ట్రంప్ 'డ్రిల్ల్ బేబీ డ్రిల్ల్' నినాద లక్ష్యం ముడిచమురు,గ్యాస్, బొగ్గు మరింతగా త్రవ్వి వెలికితీసే, భూతాపాన్ని పెంచే మానవాళి విలయానికి ప్రోత్సాహం అందిస్తోంది. వాతావరణ సమతుల్యానికి విఘాతం కలిగిస్తున్న కర్బన ఉద్గారాలను నియంత్రించడానికి ఇప్పటికే అభివృద్ధి పథంలో ఉన్న, సంపన్న దేశాలు, వర్ధమాన దేశాలకు యేటా 10వేల కోట్ల



డాలర్ల హరిత నిధి ఏర్పాటు అంశం, పారిశ్రామిక అగ్రదేశాలు కచ్చితమైన భరోసా ఇవ్వకుండా, దశాబ్దంపైగా ముఖం చాటేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి 2050 నాటికి అభివృద్ధి చెందిన ప్రపంచం ఫండింగ్, టెక్నాలజీ, తదితర అంశాలకు యేటా వాతారణ దుష్పరిణామాల నివారణకు 500 బిలియన్ డాలర్లు వినియోగించవలసి ఉంటుందని 2015లో స్పష్టం చేసింది. 2025 నాటికి, పర్యావరణ విధ్వంసానికి తెగబడి బొగ్గు పులుసువాయు ఉద్గారాల అగ్గిరాజేస్తున్న ట్రంప్‌బొగ్గు వంటి శిలాజ ఇంధనాల వినియోగానికి నిస్సిగ్గుగా మళ్లీ తెరలేపాడు. పూర్వాధ్యక్షుడు ఒబామా 2014లో 26-28 శాతంకాలుష్య వాయువుల నియంత్రణకు ఉద్దేశించిన కార్యా చరణ ప్రణాళికకు ట్రంప్ రావడంతోనే మంగళం పాడాడు. భూమి సురక్షితంగా మనుగడ సాగించాలంటే, ప్రమాదకర వాయు ఉద్గారాలను కట్టడి చేయాలని ఐరాస ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రపంచ దేశాల సదస్సులు, శాస్త్రజ్ఞు లు ఎంత మొత్తుకొంటున్నా, ట్రంప్ పారిస్ ఒప్పందాన్ని తోసిపుచ్చడమే కాక, 2040 నాటికి అమెరికా మూడు లక్షల కోట్ల డాలర్ల దేశీయోత్పత్తిని, 65 లక్షల పారిశ్రామిక ఉద్యోగాలను, ప్రతీ కుటుంబం కనీసంగా 7000 డాలర్ల ఆదాయాన్ని కోల్పోవలసి వస్తుందని గత 8 సంవత్సరాలుగా బొగ్గు, ఇతర శిలాజ ఇంధనాలకు రాచబాటపరిచే అడ్డగోలు, వాదన కొనసాగిస్తున్నాడు. పర్యావరణ పరిరక్షణ కోసం అన్ని త్యాగాలు అమెరికానే చేయాలా అంటూ చిందులు తొక్కుతున్నాడు. 2025 నాటికి 27 లక్షల ఉద్యోగాలకు ఎసరుపెట్టే పారిస్ పర్యావరణ ఒప్పందం అమెరికా ప్రయోజనాలను దోచిపెడ్తోందని అసత్య ప్రచారంతో'అమెరికా ఫస్ట్' సంకుచిత నినాదం లేవదీసి మళ్లీ అధ్యక్షుడు కాగలిగాడు. పర్యావరణాన్ని రాజకీయ చదరంగంలో పావుగా మార్చేసిన ట్రంప్ పోకడ, అమెరికాను పెడసరపు అగ్రరాజ్యాంగా శిలాజ ఇంధనాల విచ్చలవిడి వినియోగానికి పాల్పడుతోంది. ఈ సంవత్సరం నవంబరు నెలాఖరులో బ్రెజిల్, బెలెమ్‌లో ముగిసిన కాన్ఫరెన్స్ ఆఫ్‌పార్టీస్, 30వ అంతర్జాతీయ సదస్సు ప్రపంచ దేశాలకు, శిలాజ ఇంధనాలపై ఆధారపడటం న్యాయ, ప్రణాళికా బద్ధంగా నిలుపుదల చేయాలని అడవుల నిర్మూలన అరికట్టాలని పిలుపు మళ్లీ ఇచ్చింది. పారిస్ ఒప్పందంలో ఆర్టికల్ 9 ప్రకారం ఇప్పటికే అభివృద్ధి సాధించిన సంపన్న దేశాలు, అభివృద్ధి చెందుతూ బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాలపై ఆధారపడిన దేశాలకు, నిధులు అందించి ఆ వినియోగం క్షీణింప చేయాలి. సాంకేతికంగా అధునాతన జ్ఞానాన్ని కూడా అందించాలి. కాని డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన తర్వాత 'భూతాపం' దుష్పరిణామాలపై అగ్రరాజ్య దేశాధ్యక్షునికి విశ్వాసంలేకపోవడం ప్రపంచాన్నివెనక్కి నడిపిస్తోంది.ఇప్పటికే పారిశ్రామిక విప్లవ శతాబ్దాల ముందు రోజులకంటే సగటున 0.8డిగ్రీల సెంటీగ్రేడ్ దాటిన గ్లోబల్ వార్మింగ్ కారణంగా ప్రపంచం వరదలు,తుఫాన్‌లు, భూకంపాలు, కరవు కాటకాలు,అగ్ని విపత్తులతో మానవాళి మృత్యు విధ్వంసం చవి చూస్తోంది. 2030 నాటికి పూర్వ అమెరికా అధ్యక్షుడు ఒబామా కాలం నాటి లక్ష్యం ప్రకారం కర్బన కాలుష్య వాయువులను విద్యుత్ ఉత్పాదన రంగంలో 2005లోని తీవ్రతకు ఎగువగా 32 శాతం క్షీణింపచేయాలి. ప్రస్తుత ట్రంప్ అధ్యక్షతన,అమెరికా విశ్వవిలయానికి ఉర్రూతలూగే సన్నాహాలు ప్రకటిస్తోంది. 'డ్రిల్ బేబీ డ్రిల్' ట్రంప్ కట్టుకథలు ప్రపంచాన్ని ఎటు నడిపిస్తాయి?. ●

# పంచాయతీ ఎన్నికలలో ఆశ్చర్యకర వింతలు!

డా.పోలం సైదులు

పల్లెలలో డిసెంబర్ 11,14,17 న జరుగు పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రచార హడావిడి జోరందుకున్నది. మొదటి విడుత ప్రాంతాలలో గుర్తులు కేటాయించడంతో ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. ఈ ఎన్నికలను గమనిస్తే ఎన్నో ఆశ్చర్యకర వింతలు చోటుచేసుకున్నాయి. మొదటగా ఏకగ్రీవం అనేది అభివృద్ధికి సూచిక. అంటే గ్రామంలోని ప్రజలందరూ పార్టీలకతీతంగా అభివృద్ధిని కాంక్షించే నిస్వార్థపరుడిని ఎన్నుకోవడం ద్వారా డబ్బు వృథాగా ఖర్చుగాకపోగా ప్రభుత్వం సైతం గ్రామాభివృద్ధికై అదనంగా కొంతడబ్బు కేటాయించడం జరుగుతుంది. కానీ ఈ దఫా ఎన్నికలలో బహిరంగంగా చాలా గ్రామాలలో ఏకగ్రీవం పేరుతో కోట్లకు పడగెత్తి వేలంపాట పాడి గుడులకు లేదా వివిధ కార్యాలనిమిత్తం కేటాయించాలని సర్పంచ్‌గా ఎన్నికగావడం ఈ ప్రజాస్వామిక విధానంలో దేనికి నాందియే అర్థంగానీ పరిస్థితి. కోట్లకు కోట్లు ఖర్చుపెట్టి ఇలా ఎన్నికై ఉచితంగా సేవచేయడానికి వారేమన్నా మహాత్ములా? ఒకవేళ నిజంగానే సేవాదృక్పథం కలిగి ఉంటే గ్రామాలలో అభివృద్ధి పనులు చేయడానికి సర్పంచ్ కానవసరంలేదు. ముందుగానే ఒక పౌరుడిగా గ్రామానికి సేవలందించి ప్రజల మన్ననలు పొందితే వారే సర్పంచ్‌గా ఆశీర్వదిస్తారు. కానీ బహిరంగంగా ఇలా వేలంపాట పాడి ఎన్నుకోవడాన్ని ప్రభుత్వం తేలికగా తీసుకోవడం కూడా సరైనదికాదు. రిజర్వేషన్ పుణ్యమా ఎవరెవరికో అనుకోకుండా అవకాశాలు రావడం, ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ కారణంగా నాయకులు వారి భార్యలను ఎన్నికల బరిలో నిలబెట్టడం, ఎప్పుడు బయటికి రాని వారుకూడా భర్త చాటుభార్యల ప్రచారంలో పాల్గొని కేవలం సంతకాలకే పరిమితం కావడం గమనించవచ్చు. పంచాయతీ ఎన్నికలలో రాజకీయపార్టీల గుర్తులు లేకపోయినా ఆయా పార్టీలు బలపరిచిన అభ్యర్థులే ఎన్నికల బరిలో నిల్చోవడం జరుగుతుంది. కానీ ఇక్కడ సర్పంచ్ వార్డు సభ్యులుగా పోటీచేసే అభ్యర్థులు అప్పటికప్పుడు అక్కడి సమీకరణాల దృష్ట్యా ఒకే కుటుంబంలోని వ్యక్తులను అన్నదమ్ములను, అన్నచెల్లలను, అక్కచెల్లలను, తల్లికొడుకులను, తల్లికూతురులను, అత్తకోడళ్లను ఇరుపార్టీలు అభ్యర్థులుగా ఎంచుకోవడం పులువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.




సంతోషకరమైన విషయమేమిటంటే గతంతో పోలిస్తేఈసారి ఎన్నికలలో ఉన్నత చదువులు చదివిన యువత, విద్య, వైద్య, సాంకేతికరంగాలలో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న మేధావివర్గం లక్షల జీతాలను వదులుకొని, తమ గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ ఎన్నికల బరిలో నిల్చోవడం శుభపరిణామంగా చెప్పవచ్చు.ఇంకా కొన్నిచోట్ల గొడవలు,హత్యలు, ఆత్మహత్యలు జరగడాన్ని వివిధ మాధ్యమాల ద్వారా చూడవచ్చు. కానీ ఈ పద్ధతి మారాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎన్నికలలో రాజకీయా పార్టీల మేనిఫెస్టో సామాజిక మాధ్యమాల పాత్ర గతంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కువగా కనిపించేది. కానీ ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలలో వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, యూట్యూబ్‌లలో హామీలతో కూడిన మేనిఫెస్టో, ప్రచార కార్యక్రమాలు పలువురిని ఒకింత ఆశ్చర్యాలకు గురిచేస్తున్నాయని చెప్పవచ్చు. సాధారణంగా సామాజిక మాధ్యమాలలో వైరలవుతున్న అభ్యర్థుల మేనిఫెస్టోలలో కొన్నింటిని చూస్తే కూతురు పుడితే పదివేలు ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు ఐదువేలు ఇస్తామంటూ కొందరు, అమ్మాయిల పెళ్ళిలకు పట్టువస్త్రాలు, తాళిబొట్టు,పదివేల నూటపదహారు రూపాయల నగదు సహాయం చేస్తామంటూ ఇంకొందరు, ఐదు సంవత్సరాలు ఉచితంగా కటింగ్, వైఫై సేవలు కల్పిస్తామని మరికొందరు ఇలా ఎన్నోరకాల హామీలను బాండ్ పేపర్లలో ద్వారా గ్రామ ప్రజలకివ్వడం కవిత్వాలు వ్రాసే కవులుగా మారడం, ఓటరు విలువను తెలియజేసే సందేశాలను పెట్టడం, తమ అభ్యర్థుల ఫోటోలకు పాటలనుపెట్టి తమ నైపుణ్యంతో పెట్టేవీడియోలు వివిధ సామాజిక మాధ్యమాలలో దర్శనమివ్వడం ఒక్కెత్తయితే వివిధ నగరాలకు, పట్టణాలకు వలస వెళ్లిన కుటుంబాలకు రవాణా ఛార్జీలతో పాటు ఓటుకు వెయ్యికిపైగా పలకడం గమనార్హం. ఇదిలా ఉంటే గ్రామాలలో ఓటర్లను ఆకర్షించడానికి పలురకాల ప్రణాళికలు రచిస్తూ అమలు పరచడం. ఎన్నికల వరకు యువత సాయంత్రం అయిందంటే చాలు మద్యంమత్తులో గెలుపోటముల గురించి చర్చలు పెట్టడం గమనించవచ్చు. ఇలా ఎన్నో వింతలు, విశేషాలు తారసపడిన ఈ అతి తక్కువ సమయంలో ఓటుహక్కు అనే బ్రహ్మాస్త్రం ఉపయోగించి నాయకులిచ్చే తాయిలాలను ఆశించకుండా గ్రామాభివృద్ధికి పాటుపడుతూ నిస్వార్థసేవ అందించేవారిని ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇక గ్రామంలో ఎన్నికలవరకు మద్యం ఏరులై పారనుంది. ఎన్నో ప్రోత్సాహక బహుమతులు (చీరలు,మిక్సీలు,కుక్కర్లు,ఫోన్లు, డబ్బు లు) ఆశజూపి, ఓటును లాకెళ్లాలని చూస్తుంటారు. ఒక్క సారి వీటిని ఆశిస్తే మరో ఐదేళ్లు ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోయి, అభివృద్ధిని నోచుకోలేని పరిస్థితి నెలకొంటది కావున తస్మాత్ జాగ్రత్త. ●

# పిల్లల జీవన ప్రమాణం పెంపునకు యునిసెఫ్ కృషి



రామ కిష్టయ్య సంగన భట్ల

అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లలు, వారి తల్లుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఈ సంస్థ కృషి చేయడమే లక్ష్యంగా యునిసెఫ్ ఏర్పాటు జరిగింది. ఐక్య రాజ్యసమితి సంబంధితఅంతర్జాతీయ బాలల అత్యవసర నిధి లేదా ఐక్య రాజ్యసమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి యునిసెఫ్ 1946 డిసెంబరు 11న సంస్థ ఏర్పాటైంది. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. మొదట దీనిని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పిల్లల అత్యవసర నిధి (యునిసెఫ్) అని పిలిచారు. ప్రస్తుతం దీని పేరులో 'అంతర్జాతీయ, అత్యవసర' అనే పేర్లను తొలగించి ఐక్యరాజ్య సమితి బాలల నిధి అని వ్యవహరిస్తున్నారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం1946 నుండి 1950 వరకు, 'అత్యవసర అవసరాల విధానం' అంటే పిల్లల ఆహారం, దుస్తులు, ఆరోగ్య అవసరాలను, ముఖ్యంగా ఐరోపాలో యునిసెఫ్ పన్నెండు దేశాలలో ఐదు మిలియన్ల పిల్లలకు వివిధ రకాల దుస్తులను పంపిణీ చేసింది. క్షయవ్యాధికి వ్యతిరేకంగా ఎనిమిది మిలియన్లకు టీకాలు వేసింది. పాల ప్రాసెసింగ్, పంపిణీ సౌకర్యాలను పునర్నిర్మించింది. ఐరోపాలో మిలియన్ల మంది పిల్లలకు రోజువారీ అనుబంధ భోజనాన్ని అందించింది. 1951-1960 మధ్య కాలంలో, యునిసెఫ్ అత్యవసర అవసరాలను తీర్చడం కొనసాగించింది. అదే సమయంలో దీర్ఘకాలిక ప్రాయోజిత కార్యక్రమాలకు చేపట్ట నిర్ణయించింది. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి, యునిసెఫ్ క్షయ, కుష్టు వ్యాధి, మలేరియాకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించింది. పర్యావరణ పారిశుద్ధం కోసం నిబంధనలు రూపొందించింది.తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ విద్యను ప్రోత్సహించింది. పిల్లలకు పోషక ప్రమాణాలను పెంచడానికి,యునిసెఫ్ దేశాలకు తక్కువ ధర, అధిక ప్రోటీన్ కలిగిన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయడానికి, అలాగే పంపిణీ చేయడానికి సహాయపడింది. ప్రజలను వారి ఉపయోగంలో అవగాహన కల్పించడానికి ప్రోత్సహించింది. పిల్లల సాంఘిక సంక్షేమం కోసం, యునిసెఫ్ పిల్లల పెంపకం, గృహ మెరుగుదలపై తల్లులకు అనధికారిక శిక్షణ, డే కేర్, పౌరుగు కేంద్రాలు, కుటుంబ సలహా, యువజన క్లబ్‌ల ద్వారా పిల్లలకు సహాయక సేవలను ఏర్పాటు చేసింది. 1961-1970 కాలంలో యునిసెఫ్ పిల్లలకు దేశ అభివృద్ధికి సహాయం చేసే భావనను పెంపొందించే కార్యక్రమాలను అనుసరించింది. జాతీయ విధానం, పిల్లలకు సహాయపడే కార్యక్రమాల మధ్య పరస్పర సంబంధాన్ని గుర్తించి, 'దేశం విధానం' అని పిలువబడే ఈ విధా




నం, యునిసెఫ్ పిల్లల అవసరాలను తీర్చడంలో ప్రతి దేశం తాను ఏర్పాటు చేసిన ప్రాధాన్యతలను తగిన మార్గాల్లో అమలు చేయడానికి అనుమతించింది. పర్యవసానంగా, పిల్లల మేధో, మానసిక, వృత్తిపరమైన అవసరాలతో పాటు వారి శారీరక అవసరాలను తీర్చడం, యునిసెఫ్ ఉపాధ్యాయ విద్య, పాఠ్యాంశాల సంస్కరణలకు సహాయం అందించింది. పూర్వ వృత్తి శిక్షణ కోసం నిధులు కేటాయించింది. సాంకేతిక విద్యను, సమాచారాన్ని ప్రోత్సహించింది. యునిసెఫ్ అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లల జీవన ప్రమాణాలను పెంచడానికి ప్రయత్నించింది. దాని ప్రయత్నాలను సంబంధిత ప్రభుత్వాలతో సమన్వయం చేసింది. అంతర్జాతీయ, బహుళజాతి, ఆదాయ వనరుల సమకూర్పుకు ప్రభుత్వేతర ఏజెన్సీలనుండి మద్దతును పొందాలని యునిసెఫ్ భావించి, తదనుగుణ చర్యలు చేపట్టింది. యునిసెఫ్ 70సంవత్సరాల చరిత్రకు సంబంధించిన గణాంకాలుసాధించిన నిర్మాణాత్మక పనిని స్పష్టం చేస్తుంది. కోట్లాది మంది పిల్లలు పరీక్షించబడ్డారు. చికిత్స పొందారు. చికిత్స కోసం పరీక్షించబడ్డారు. క్షయవ్యాధికి నివారణ టీకాలు,మలేరియా, కుష్టు వ్యాధి నుండి అనేక మిలియన్ల మంది రక్షించబడ్డారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, ప్రసూతి వార్డులు, ఉపాధ్యాయ శిక్షణా పాఠశాలలు, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు, ప్రీ వృత్తి శిక్షణా పాఠశాలలు, ప్రీవొకేషనల్ బోధకులకు శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు, ఆహార సిబ్బం దికి శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు, పోషకాహార కేంద్రాలు, కమ్యూనిటీ గార్డెన్స్, పాఠశాల తోటలు, క్యాంటీన్లు, డే కేర్ సెంటర్లు, మహిళా క్లబ్‌లు కమ్యూనిటీ సెంటర్లకు ఇచ్చిన పరికరాలు, బిలియన్లలో దుస్తు పంపిణీ, అనుబంధ భోజనం,వరదలు, భూకంపాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలకు గురైన లక్షలాది మందికి అత్యవసర సహాయం అందించబడింది. యునిసెఫ్ పిల్లల ప్రదర్శనల కోసం సినిమాలను విడుదల చేసింది. ఈ చిత్రాలలో ఆంగ్లంలో నాలుగు ఉన్నాయి. పిల్లలను ప్రభావితం చేసే పట్టణీకరణ సమస్యలపై ఒక డాక్యుమెంటరీ, డిజైన్ నుండి అమ్మకం వరకు యునిసెఫ్ గ్రీటింగ్ కార్డ్‌కథలో ఒకటి ఉన్నాయి. 2019లో,యుని సెఫ్ 137 ప్రభుత్వ భాగస్వాములతోపాటు, ఇంటర్ గవర్న మెంటల్ సంస్థలు, అంతర్ సంస్థాగత ఏర్పాట్ల ద్వారా 4.7 బిలియన్ల డాలర్లు అందించాయి. ప్రైవేటు రంగాలతో భాగస్వామ్యాలు ప్రాముఖ్యతను పెంచుకుంటూ, 1.5 బిలియన్ల డాలర్లను అందించాయి. కోవిడ్ 19 మహమ్మారితో సహా అత్యవసర పరిస్థితుల్లో రెగ్యులర్ వనరుల నిధులతో ప్రపంచవ్యాప్త పిల్లలకు సహకరించింది. యునిసెఫ్ వార్షిక నివేదిక 2019 ద్వారా 2019 చివరి నాటికి, యునిసెఫ్ 2018-2021 వ్యూహాత్మక ప్రణాళిక మిడ్‌టర్మ్ మార్క్, నిర్దేశించిన లక్ష్యాలలో 74 శాతం సాధించబడింది.ఇందులో 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 307 మిలి యన్ల మంది పిల్లలు పోషకాహార లోపాన్ని నివారించడాని కి, 17 మిలియన్ల మంది పాఠశాల నుండి బయట పిల్లలు, నైపుణ్యాల అభివృద్ధితో 4 మిలియన్ల పిల్లలు, యువకులు లాభోక్తలైనారు. సురక్షితమైన తాగునీరు 18.3మిలియన్ల ప్రజలు, ప్రాథమిక పారిశుధ్య సేవలతో 15.5 మిలియన్లు, 96 దేశాలలో 281 అత్యవసర పరిస్థితుల్లో మానవతా సహాయం పొందారని నివేదిక స్పష్టం చేసింది. ●

ong-5_ong-5.qxd 12/11/2025 1:04 AM Page 1



## మైనింగ్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- గ్రానైట్ క్వారీలను పరిశీలించిన కలెక్టర్ రాజాబాబు



**చీమకుర్తి, ప్రభాతవార్త**

మైనింగ్ కార్యకలాపాలతో పాటు వచ్చే వ్యర్థాల నిర్వహణపైన యజమానులు దృష్టి సారించడంతో పాటు మైనింగ్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. బుధవారం చీమకుర్తిలోని గ్రానైట్ క్వారీని కలెక్టర్ పి రాజాబాబు, శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మైనింగ్ అధికారులు క్వారీలో గ్రానైట్ రాళ్ళ వెలికి తీసే విధానంను వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రిష్ణ సాయి గ్రానైట్ కంపెనీని సందర్శించి గ్రానైట్ కటింగ్ మరియు పాలిష్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ మైనింగ్ కార్యకలాపాల ద్వారా గత సంవత్సరం 180 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం రాగా ఈ సంవత్సరం 220 కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్దేశించుకొనడమైనదన్నారు. జిల్లాలో మైనింగ్ కార్యకలాపాల ద్వారా ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో యజమానులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ ముందు ఉంటుందన్నారు.



మైనింగ్ కార్యకలాపాలతో పాటు వచ్చే వ్యర్థాల నిర్వహణపైనా యజమానులు అంతే స్థాయిలో దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. తద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు అన్నారు. ఈ దిశగా ప్రోటోకాల్ పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మైనింగ్ వ్యర్థాలను డంపు చేసేందుకు ప్రత్యేక స్థలాన్ని కూడా అధికార యంత్రాంగం గుర్తిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మైనింగ్ కార్మికుల ఆరోగ్యంపై యజమానులు కూడా దృష్టి సారించాలని ఆయన చెప్పారు. శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా మైనింగ్ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెంచేలా కార్యకలాపాలు ఉండాలన్నారు. డిఎంఎఫ్ నిధులతో ప్రజల అవసరాలు తీర్చడంపైనా దృష్టి పెట్టామన్నారు. మైన్స్ యజమానులకు అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం వైపు నుంచి అందించేలా ప్రతినెలా క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తామన్నారు. పర్యావరణం, కార్మికుల ఆరోగ్యం వంటి విషయాలలో గనుల యజమానులు ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించరాదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఎస్.డి.సి విజయజ్యోతి, ఆర్డిఓ లక్ష్మీప్రసన్న, మైనింగ్ డిడి రాజశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వరరావు, స్థానిక రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణే అంటున్న ఎస్ఎస్ఎన్ వాలంటీర్లు..



**కొత్తపట్నం, ప్రభాతవార్త**

స్థానిక ముంగమూరు రోడ్లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాల వాలంటీర్లు జాతీయ సేవా పథకంలో భాగంగా 6 వ రోజు యూనిట్ 1, యూనిట్ 2 కొత్తపట్నం మండలం సంకువారి గుంట టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెం లో పర్యావరణ పరిరక్షణ అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్టు కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై. సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితః అన్నట్లు వృక్షాలను మనం రక్షిస్తే అని మనలను రక్షిస్తాయని రోజు రోజుకు పెరిగి పోవుచున్న కాలుష్య కోరలనుండి ఈ ధరిత్రిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పెంచి పోషించాలని, రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచే లక్ష్యంతో ఈ అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగిందని వాలంటీర్లకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించడం, జీవవైవిధ్యాన్ని పెంచడం రాబోయే తరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించడం మన బాధ్యత అని గ్రామస్థులకు సూచించారు. మండల గ్రామ వార్డు సచివాలయ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ మొక్కలు నాటడం కేవలం ఒక కార్యక్రమమే కాదు. మన భూమిపై మనం చూపే ప్రేమ ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో భాగస్వాములై మన రాష్ట్రాన్ని హరిత హారంగా మార్చాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఎన్ ప్రోగ్రాం అధికారులు టీ. రాజేంద్ర బాబు, పీ నీలిమ, పీ. రవితేజ, బి. శ్యామల వైస్ ప్రిన్సిపల్ టి. రాజశేఖర్ రెడ్డి, అధ్యాపకులు టి. నవీన్, పి. ఖాజపీర్, కె. రాజకుమార్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## భూసార పరీక్షల పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి



**జె. పంగులూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని రామకూరు, నార్నే వారి పాలెం గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడవాలని, ఎరువులు పై అధిక ఖర్చులు తగ్గుతాయని,సమగ్ర యాజమాన్య పద్ధతులు ఉపయోగించుట వల్ల భూసారం పెరుగు తుందన్నారు. పంట అవశేషాలను కాల్చ కూడదని వ్యవసాయ అధికారి రైతులను కోరారు. కాల్చితే భూమి నాణ్యత దెబ్బతింటుందని, పంట అవశేషాలను కాల్చకుండా, వాటిని మట్టిలో కలపాలని, ఇలా కాల్చడం ద్వారా నేల ఆరోగ్యాన్ని దెబ్బతింటుందన్నారు. తీవ్రమైన పర్యావరణ కాలుష్యానికి కారణమవుతుందని, గడ్డి అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని ముఖ్యమైన పోషకాలు కోల్పోతాయని, నేలలోని సేంద్రీయ కార్బన్ తగ్గుతుందని, ప్రయోజనకరమైన సూక్ష్మజీవుల నాశనం అవుతాయని, తేమ నిలుపుకొనే సామర్థం తగ్గుతుందని, నేల ఆమ్లతో పెరుగుతుందని, కాలుష్యం కారణంగా ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని రైతులకు తెలియజేశారు. కార్యక్రమం లో వ్యవసాయ సహాయకుడు సి.హెచ్ హరిబాబు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా బాచిన హనుమంతరావు నియామకం



**జె.పంగులూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో భారత కేంద్ర ప్రభుత్వం తరఫున వాజ్యాలు వాదించేందుకు, జె. పంగలూరు గ్రామానికి చెందిన బాచిన. హనుమంతరావు ను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ బుధవారం నియమించింది. ఈ పదవి మూడేళ్ల పాటు ఉంటుంది. గతంలో హైకోర్టు న్యాయవాద సంఘానికి కార్యదర్శిగా పనిచేశారు, పలు నేషనలైజ్డ్ బ్యాంకులకు ప్యానెల్ అడ్వకేట్‌గా ఉన్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం న్యాయవాదిగా నియమించటం నాకు ఆనందంగా ఉందని, ప్రభుత్వం తరఫున వాజ్యాలు వాదించేందుకు ఇటువంటి ప్రలోబాలకు చోటు ఇవ్వకుండా న్యాయపరంగా వాదిస్తానని అన్నారు. గ్రామ ప్రజలు హర్షద్వారాలతో అభినందనలు తెలిపారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి



కొండపి, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొండపిలోన్తి, మొద్దులూరు రోడ్‌లో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై కొండపై ఎస్సై బి ప్రేమ్ కుమార్ తమ సిబ్బందితో కలసి దాడి చేశారు. జూదరుల నుండి నుండి 200 నుంచి 2700 వరకు నగదు స్వాధీన పరుచుకొని నలుగురు జూదరులపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి సాధన పరుచుకున్న కోర్టుకు అప్పగించాను అన్నట్లు ఆయన తెలిపారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం తగదు: డిఆర్ఓ



**ఒంగోలు, ప్రభాతవార్త**

పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం తగదని జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు స్పష్టం చేశారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మీతో కలిసి ఒంగోలు నగరంలోని గిరిజన బాలుర హాస్టల్ ను బుధవారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. హాస్టల్ లోని వసతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. స్నానాలకు సకాలంలో నీళ్లు రావడంలేదని, వర్షం పడినప్పుడు స్లాబ్ లో నుంచి నీళ్లు కారుతున్నాయని, పారిశుద్ధం సరిగా ఉండటం లేదని విద్యార్థులు ఈ సందర్భంగా డిఆర్ఓ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు చెప్పారు. దీనికి ముందుగా రిమ్స్ ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును డిఆర్ఓ పరిశీలించారు. గతవారంతో పోలిస్తే పారిశుద్ధం గణనీయంగా మెరుగుపరటాన్ని ఆయన గమనించారు. రోగులు సైతం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ వెంట డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్ మాణిక్యరావు, ఇతర అధికారులు ఉన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## ఎంఎస్ఎంఈ పార్కు స్థలాన్ని పరిశీలించిన జేసి



**కొండపి, ప్రభాతవార్త**


మండలంలోని నేన్నూరుపాడు గ్రామంలో సర్వేనెంబర్ 433 లో 44.31 ఎకరాల భూమిలో ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్చువల్ పద్ధతిలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేశారు. బుధవారం ఆ స్థలాన్ని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఆ స్థలాన్ని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలను సలహాలను చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ శీలం శ్రీనివాసరావు,ఆర్ఐ శ్రీనివాసరావు మండల సర్వేయర్ రాజు, ఏపీ 11సీ జోనల్ మేనేజర్, ఇతర రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూటు మార్చిన రేషన్ మాఫియా..

- ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి చెన్నై పోర్టుకు అక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి
- 40శాతం రేషన్ బియ్యం మళ్లీ మార్కెట్‌లోకే
- రీసైకిలింగ్‌కు వెనుకాడని వ్యాపారులు

**ఒంగోలు, ప్రభాతవార్త**

రేషన్ మాఫియా జడలు విప్పుతోంది. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి బియ్యం అక్రమంగా ఇతర జిల్లాలతో పాటు ఆపై విదేశాలకు తరలిపోతుంది. రేషన్ బియ్యం రీసైక్లింగ్ కట్టడికి ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా ఫలితం కనిపించడం లేదు. విజిలెన్స్ అధికారులు వ్యాపారులపై దాడులు చేసి బియ్యాన్ని పట్టుకుంటున్నా వారు వెనక్కి తగ్గడం లేదు. ఫలితంగా ప్రతినెల టన్నుల కొద్ది బియ్యం చెన్నై పోర్టుకు, కాకినాడ పోర్టుకు, అక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి అవుతుంది. రేషన్ బియ్యంలో ఉన్న పోషకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలం కావడమే విక్రయాలకు కారణంగా కనిపిస్తుంది. భారత ఆహార సంస్థకు జిల్లాలో బియ్యాన్ని అప్పగిస్తుంటారు. ప్రభుత్వం మిల్లర్లకు లక్ష్యాన్ని నిర్ధేశిస్తుంది. అందుకే ఇక్కడ కొద్ది మంది తప్ప మిల్లర్లు రీసైక్లింగ్‌కు సాహసించడం లేదు. అదే ప్రకాశం జిల్లాలో భారత ఆహార సంస్థలకు అంతగా కేటాయించడం లేదు. దీంతో రేషన్ బియ్యాన్ని వ్యాపారులంతా అదే జిల్లాకు తరలిస్తున్నారు. జిల్లా నుంచి ప్రధాన రహదారులపై పొరుగు జిల్లాలకు వెళ్తున్నాయి. దీంతో అక్కడి వ్యాపారులు డెన్‌లు ఏర్పాటు చేసి జిల్లా నుంచి రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నారు. చీరాల, ఒంగోలు, కావలి కేంద్రాలుగా డెన్‌లునడుస్తున్నాయి. ఇటీవల దానిపై ఉక్కుపాదం మోపారు. ఇతర జిల్లాల నుంచి వ్యాపారులు ఇక్కడకు వస్తున్నారు. రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారు. ప్రకాశం జిల్లాలో ప్రతి నెల 10582 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ లబ్దిదారులకు అందజేస్తున్నారు. గతంలో కేవలం ఖరీఫ్ బియ్యాన్ని ఇచ్చే వారు. ఇప్పుడు రబీలో ఉత్పత్తి అవుతున్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. ప్రతి నెల 40శాతం రేషన్ బియ్యం మార్కెట్‌కు తరలిపోతుంది. ప్రతి నెల 4వేల టన్నుల బియ్యం మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. వినియోగదారులే వ్యాపారులకు అమ్ముతున్నారు. డిమాండ్‌ను బట్టి గరిష్టంగా రూ.10 నుంచి రూ.12లకు కొంటున్నారు. అదే బియ్యం ఇతర దేశాల్లో కిలో రూ.40లకు అమ్ముడూ పోతుంది. గతంలో కాకినాడా వ్యాపారుల వద్దకు రేషన్ బియ్యం అంతా చేరేది. ఇప్పుడు చెన్నై పోర్టుకు తరలిపోతుంది. ఇటీవల విదేశాలకు ఎగుమతులు గిట్టుబాటు కావడం లేదంటూ ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేయడం తగ్గింది. ఇతర జిల్లాల మిల్లర్లు జిల్లాలోని ధాన్యం కొనుగోలుకు ఆసక్తి చూపడం లేదు. అంతా ప్రభుత్వానికి అమ్మకాలు సాగిస్తున్నారు. ఫలితంగా ఇతర దేశాలకు ఎగుమతి చేయాలన్నా, రీ సైక్లింగ్ చేయాలన్నా రేషన్ బియ్యం గిట్టుబాటు అవుతుంది. వీటిపైనే



వ్యాపారులు ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఎగుమతులు చేస్తున్నారు. గతంలో రేషన్ బియ్యం ముద్దగా రాళ్ల బెడ్లతో ఉండేది. అందువల్ల వాటిని తినడానికి ఇష్టపడేవారు కాదు. కానీ ఇప్పుడు ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని ఇస్తుంది. వీటిని లబ్దిదారులకు ఉచితంగా ఇవ్వడానికి ప్రభుత్వం కిలోకు రూ.40లు భరిస్తుంది. అంటే కిలో రేషన్ బియ్యం రవాణా నిర్వహణ ఛార్జీలతో కలిపి రూ.50లు అవుతుంది. బియ్యంతో నూక, రాళ్లు వంటి వాటిని నివారించడానికి సారెక్స్ మిషన్‌లను వాడుతుంది. దీంతో గతంలో 25శాతం నూక ఉంటేఇప్పుడు 15శాతం పాడైన రంగు మారిన 3 నుంచి 1.5 శాతానికి పరిమితం అయ్యాయి. ఆరోగ్యం పరంగా మేలు చేయడానికి మైక్రో న్యూట్రియక్స్ కలిగిన కెర్నెల్స్‌ను కలుపుతున్నారు. రేషన్ బియ్యంలో భాగా తెల్లగా కనపడేవి ఇవే. పిల్లలు, మహిళల్లో రక్తహీనతకు చెక్ పెట్టడానికి ఐరన్, నరాలు, మెదడు చురుగ్గా పని చేయడానికి రక్తం తయారు చేయడానికి, విటమిన్ బి12 మహిళల ఆరోగ్యానికి ఫోలిక్ యాసిడ్ వంటి వాటితో కూడినవే ఈ కెర్నెల్స్. వీటిని ప్లాస్టిక్ బియ్యం అనే అపోహాలో జనం ఉండిపోయారు. వీటిపై అవగాహన కల్పించడంలో ఆ శాఖలు విఫలమవుతున్నాయి. దీంతో రేషన్ బియ్యం కిలో రూ.20వేలు దుకాణం వద్ద విక్రయిస్తున్నారు. ప్రకాశం జిల్లాలో రేషన్ మాఫియాకు అడ్డుకట్ట పడటం లేదు. పాత సీసాలో కొత్త సారా అనే చందంగా వైసీపీ నేతలతో గతంలో బియ్యం అక్రమంగా తోలకాలు చేసిన చోట బడా నేతలతో కొందరు కూటమి నేతలు కుమ్మక్కయ్యారు. ప్రస్తుతం కొన్ని నియోజకవర్గాల్లో ప్రజా ప్రతినిధుల ప్రజాప్రతినిధుల అనుచర గణం పేరుమీదుగా రేషన్ మాఫియాకు బలం చేకూర్చి కాసులు దండుకుంటున్నారు. ఒంగోలు ప్రకాశం జిల్లాలో కొన్ని చోట్ల రేషన్ బియ్యం రీసైక్లింగ్ జరుగుతుంది. చీరాల, ఒంగోలు, దర్శి, కనిగిరి, మార్కాపురం, కందుకూరు, గిద్దలూరు, అద్దంకి రేషన్ మాఫియా ముఠా రేషన్ బియ్యం వ్యాపారాన్ని మూడుపువ్వులు, ఆరు కాయలుగా చేస్తున్నారు. రైతుల నుంచి కొన్న 1010 రకం బియ్యాన్ని కొన్ని నెలలుగా రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నారన్న సమాచారం. కనీసం పది శాతం కూడా ప్రజలు తినకుండా మొత్తంగా సంచుల్లోని బియ్యం దుకాణాల్లో ఇంటికి వచ్చే మోటారు సైకిళ్ల, చిరు వ్యాపారులకు కిలో రూ.12నుంచి రూ.15లకు అమ్మేస్తున్నారు. రేషన్ మాఫియాను అడ్డుకోవడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్ని శాఖలు సమన్వయంతో దీనిని కట్టడి చేయాల్సి ఉండగా ఎవరికి వారే యమునే తీరే అన్న చందంగా ఉందని ఆరోపణలు వస్తున్నాయి. అన్ని శాఖలకు భారీగానే మాఫియా చేతులు తడుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

# మున్సిపల్ సిబ్బందికి ఎమ్మెల్యే సత్కారం

**ఒంగోలు, ప్రభాతవార్త**

మొంతా తుపాను సమయములో ఒంగోలు నగరపాలక సంస్థ తరపున విశేష సేవలు అందించిన సుమారు 230 మందిని ( శానిటరీ వర్కర్స్ 100 మంది, ఇంజనీరింగ్ వర్కర్స్ 33 మంది, సచివాలయ సిబ్బంది 82 మంది, ఆఫీస్ సిబ్బంది 25 మందికి) ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మొంతా తుపాను సమయంలో నగరపాలక సంస్థ సిబ్బంది ముఖ్యంగా శానిటరీ వర్కర్స్, సచివాలయ సిబ్బంది ప్రతిఒక్కరు వారి కుటుంబాలని సైతం లెక్కచేయకుండా విపత్కర పారితోషికంలో అందించిన సేవలు ఎంత చెప్పినా తక్కువ కనుక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ రోజు వారికి చిరుసత్కారం తో పాటు ప్రశంస పత్రం మరియు నగరపలక సంస్థ తరుపున విశేష సేవ అందించిన 150 మంది వర్కర్స్‌కి నిత్యావసర వస్తువలను ఎమ్మెల్యే దామచర్ల అందించేశారన్నారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ మొంతా తుఫాను సమయంలో మీరు






చేసిన పనుల వల్లే నాకు కానీ, కమీషనర్‌కి కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకోవటం జరిగిందన్నారు. వర్కర్స్ యొక్క వెల్ఫేర్ కోసం ఇక మీదట ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. అలానే రాబోయే జనవరి నుంచి ప్రతి మూడు నెలలకు వర్కర్స్ యొక్క పనితీరు రివ్యూ చేసి ప్రతి శానిటరీ డివిజన్ నుంచి 2 శానిటరీ వర్కర్లకు ఒక నెల జీతం బోనస్ కూడా ఇస్తామన్నారు. శానిటరీ వర్కర్స్ పనిచేస్తున్నప్పుడు వారికి గ్లోవ్స్, బూట్లు ఇవ్వమని నగరపాలక సంస్థ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వుడా ఛైర్మన్ షేక్ రియాజ్, నగర మేయర్ గంగాడ సుజాత, అసిస్టెంట్ కమీషనర్ రాంభూపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కార్పొరేటర్లు రవితేజ, అంబూరి శ్రీనివాస్, చింతపల్లి గోపి, శేషయ్య, పసుపులేటి శ్రీనివాస రావు, నరసయ్య, అంబటి ప్రసాద్, చంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## లోతైన సముద్రపు చేపలు పట్టే ఓడలు పెంపుపై మాగుంట ప్రశ్న

**ఒంగోలు, ప్రభాతవార్త**



దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోస్తా ప్రాంతాలలో లోతైన సముద్రపు చేపలు పట్టే మొత్తం ఓడలు, పెంపుదల, పథకాలు, నిధులు మరియు లబ్దిదా రులు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావే శాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు అడిగిన ప్రశ్నకు కేంద్ర మత్స్య, పశు సంవర్ధక పాడిపరిశ్రమ శాఖామాత్యులు రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ సమాదానమిస్తూ ఎగుమతి కమిటీ అంచనా ప్రకారం దేశంలో ఎకనమిక్ జోన్ పరిధిలో మత్స్య వనరుల దిగుబడి 53 లక్షల టన్నులు కాగా, సముద్రపు 2.31 లక్షల టన్నులని తెలిపారు. ప్రస్తుతం 44.95 లక్షల టన్నుల సముద్ర మత్స్య సంపదను ఉపయోగించుకుంటున్నదని తెలిపారు. లోతైన సముద్రపు చేపల వేట, నిల్వ, అమ్మకం, ఎగుమతి, ఓడలు మొదలగు విషయాలకు సంబంధించి సాంప్రదాయ మత్యకారుల నైపుణ్యాలు, సామర్థ్యాల పెంపుకు ప్రభుత్వం నేషనల్ పాలసీ ఆన్ ఫిషరీస్ 2017" ని తీసుకొచ్చి పలు పథకాలు అమలుచేయుచున్నదని తెలిపారు.

# శోభాయమానంగా శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం..







- శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవంలో పాల్గొన్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా కుటుంబ సభ్యులు
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న సర్వ దీక్షా స్వాములు,భక్తులు
- జ్యోతి ప్రదర్శనలో చిన్నారి భక్తులు..

అయ్యప్ప స్వామి శరణు ఘోషతో నగరోత్సవం

**చీమకుర్తి, ప్రభాతవార్త**

శ్రీ హరిహర క్షేత్రంలో బుధవారం శ్రీ హరిహర సుత అయ్యప్పస్వామి విశేష పూజల అత్యంత వైభవంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి వారికి మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు,శిద్దా పాండురంగరావు,శిద్దా సుధాకర్ తమ కుటుంబ సభ్యులతో కలసి మహా గణపతి పూజ,గంగ పూజ, మండపారాధన మహన్యాసక పఠనం,ఆదిత్యాధి నవగ్రహ పూజ అనంతరం అయ్యప్పస్వామి వారికి సర్వదీక్ష స్వాములు గోపాల గురు స్వామిలతో కలసి, పంచామృత, ఫలరసాల,బస్మ,గంధ,పన్నీరు అభిషేకాలు నిర్వహించి స్వామి వారికి విశేష పూజలు, అష్టోత్తరపూజలు, అలంకరణ వైభవంగా నిర్వహించారు.అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు కుటుంబ సభ్యులతో శ్రీ అయ్యప్పస్వామి వారిని, మంగళ వాయిద్యాల వేద మంత్రాలతో స్వామి వారిని అంతరాలయానికి చేర్చి విశేష పూజలు నిర్వహించి మహా హారతులు సమర్పించారు. శ్రీ హరిహర క్షేత్రంలో అభిషేకాలు సందర్భంగా సకల దీక్షా స్వాముల అయ్యప్ప శరణు ఘోషలతో హరిహర క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నేలకొంది. వేద పండితులు నేలబోట్ల రామకృష్ణ శాస్త్రి అల్లూరి మనోజ్న శర్మ బృందం ఆధ్వర్యంలో పూజా క్రతువు నిర్వహించారు.శిద్దా వెంకటేశ్వర్లు వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు,సర్వ దీక్ష స్వాములకు బిక్ష ఏర్పాటు చేసారు.

### అట్టహాసంగా అయ్యప్పస్వామి నగరోత్సవం..

మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం వీనుల విందుగా, కమనీయంగా సాగింది. ఈ సందర్భంగా శ్రీఅయ్యప్ప స్వామి నగరోత్సవం పునస్కరించుకొని ఊరేగింపు రథాన్ని అత్యంత సుందరంగా అలంకరించారు. విశేష పూలు, విద్యుత్ దీపాలతో స్వామి వారి రథం సర్వాంగ సుందరంగా అలంకరించారు. శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్‌కుమార్ దంపతులు, శిద్దా సుధాకర్,శిద్దా కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించి నగరోత్సవం లాంఛనంగా ప్రారంభించారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తులతో జ్యోతి ప్రదర్శన నగరోత్సవానికి ప్రత్యేక శోభను తెచ్చింది. సర్వ దీక్షా స్వాములు,గురు స్వాములు నగరోత్సవంలో పాల్గొని శ్రీ అయ్యప్పస్వామి భజనలు,కీర్తనలను భక్తిపారవశ్యం ఆలపించారు. మంగళ వాయిద్యాలు, కీర్తనలతో శ్రీఅయ్యప్పస్వామి నగరోత్సవం ఆద్యంతం భక్తిశ్రద్ధలతో జరిగింది. చీమకుర్తి ప్రధాన రహదారి వెంట మహిళలు శ్రీ అయ్యప్పస్వామి వారికి కొబ్బరికాయలు కొట్టి అయ్యప్పస్వామి హారతులు అందుకొన్నారు. అయ్యప్పస్వామి నగరోత్సవంలో సర్వ దీక్షాస్వాములు, మహిళా భక్తులు,చీమకుర్తి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసం వరకు సాగింది అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలసి జ్యోతి ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులకు, భక్తులకు, స్వాములకు ప్రత్యేక ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, చీమకుర్తి పరిసర ప్రాంతాలను చెందిన సర్వ దీక్షా స్వాములు, వాసవి మహిళలు, చీమకుర్తికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, హరి వెంకట కుమరా చార్యులు, హరికృష్ణ శర్మ, కృష్ణ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## కూటమినేతల కుట్ర రాజకీయమే - మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ

**- అద్దంకి వైసిపి ఇన్చార్జి చింతలపూడి అశోక్ కుమార్**

**- అద్దంకిలో భారీ ర్యాలీ -నియోజకవర్గంలో సేకరించిన పత్రాలు బాపట్ల తరలింపు**





**అద్దంకి రూరల్ డిసెంబర్ 10 ప్రభాతవార్త**





రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ నేతల కుట్రలో భాగమే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయాలనే ప్రయత్నమని అద్దంకి వైసిపి ఇన్చార్జి చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. పార్టీ పిలుపుమేరకు మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ లో భాగంగా అద్దంకి నియోజకవర్గంలో సేకరించిన 58వేల ప్రజాభిప్రాయాలను బుధవారం ప్రత్యేక వాహనంలో బాపట్ల జిల్లా కేంద్ర పార్టీ కార్యాలయానికి పంపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన అద్దంకిలో నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన నేతలు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుండి భవాని సెంటర్, ఆర్టిసి బస్టాండ్ మీదగా బంగ్లా రోడ్డు వరకు ఈ ర్యాలీ కొనసాగింది. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి ప్రారంభించిన ర్యాలీలో మార్గమధ్యంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అమర జీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో దేశంలో ఎన్నడూ లేని విధంగా 17 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చి, ఐదు కళాశాలలోను పూర్తి చేసి తరగతులు కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. మిగిలిన 12 కళాశాలలో కూడా నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 50 నుండి 90 శాతం పూర్తయిన కళాశాలలను ప్రైవేటు పరం చేయడం ద్వారా కూటమి నేతల బ్యాంకు బ్యాలెన్స్ కోట్లు పెరుగుతాయి ఏమో కానీ, కోట్ల మంది ప్రజలకు అన్యాయం జరుగుతుందని అశోక్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుండి సేకరించిన కోటి సంతకాల జాబితాను ఈనెల 17న రాష్ట్ర గవర్నరుకు అందజేయడం జరుగుతుందని అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు వివిధ హోదాల్లో ఉన్న ప్రతినిధులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## నామ్ రహదారి విస్తరణ పనుల్లో కీలక ముందడుగు

**- భూసేకరణ నిధుల చెల్లింపుకు ప్రభుత్వ ఉత్తర్వులు**

**- రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**అద్దంకి రూరల్ ,డిసెంబర్ 10, ప్రభాతవార్త**



నార్కెట్‌పల్లి - అద్దంకి - మేదరమెట్ల (నామ్) రహదారి విస్తరణ పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. గత పదేళ్లుగా భూసేకరణకు అవసరమైన నిధుల మంజూరులో జాప్యం కారణంగా అద్దంకి మండలంలోని వజ్రాయపాలెం,గోపాలపురం గ్రామాలు,అలాగే సంతమాగులూరు మండలం పరిధిలోని ఏల్చూరు గ్రామం వద్ద రహదారి విస్తరణ పనులు నిలిచిపోయాయని మంత్రి వివరించారు. ఈ అంశాన్ని పలు మార్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే అత్యంత కీలకమైన ఈ రహదారిలో ప్రమాదకర మలుపుల కారణంగా తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించామని, ప్రజల భద్రత దృష్ట్యా ఉంచుకుని సీఎం చంద్రబాబు నాయుడు నామ్ రోడ్డు విస్తరణకు సంబంధించిన భూసేకరణ నిధులు కేటాయించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.అయితే ఈ మేరకు బుధవారం నాడు నామ్ రోడ్డు విస్తరణకు సంబంధించి భూసేకరణకు రూ.3.44 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. రహదారి విస్తరణ కోసం మంజూరైన నిధులను త్వరలోనే వజ్రాయపాలెం, కలవకూరు, గోపాలపురం, ఏల్చూరు గ్రామాల పరిధిలో భూసేకరణ నిమిత్తం నిధులను రైతులకు చెల్లించి, రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయనున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ రహదారి విస్తరణ పూర్తైతే ప్రయాణికులకు మరింత సురక్షితమైన ప్రయాణం, ఈ ప్రాంతాభివృద్ధికి ఊతం లభిస్తుందని మంత్రి గొట్టిపాటి వివరించారు.

## దర్శిలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ కోటి సంతకాల సేకరణ విజయవంతం

**- సంతకాల పత్రాల వాహనాన్ని ప్రారంభించిన దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి**

**దర్శి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**





దర్శి నియోజకవర్గంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే మాజీ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజలు,వైసీపీ నాయకులు ,కార్యకర్తలు విస్తృతస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా దర్శి పార్టీకార్యాలయంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకివ్వడానికి అడుగులు వేయడం అత్యంత దారుణ చర్య అని ఆయన విమర్శించారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వైద్య విద్యను ధనికులకే పరిమితమయ్యేలా చేయడం అనేది సమాజానికి తీవ్ర నష్టం కలిగించే నిర్ణయం అని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విద్య- వైద్య రంగాలను బలహీనపరచడమే కూటమి ప్రభుత్వ అసలు ఉద్దేశమని ఆయన ఆరోపించారు. వైఎస్సార్ చేసిన సంక్షేమ పథకాలతో ప్రజలు అందుబాటులోకి వచ్చి ఆరోగ్య సేవలు ఇప్పుడు మళ్లీ ఖరీదైన వాటిగా మారుతున్నాయని మండిపడ్డారు. కోటి సంతకాలతో కూడిన పత్రాలను ఆయన ప్రారంభించి జిల్లా పార్టీ కార్యాలయానికి పంపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేముల, వేములబండ గ్రామంలో పొలం పిలుస్తోంది

**ముండ్లమూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



మండలంలోని వేముల, వేములబండ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలవ్యవసాయాధికారి తిరుమల మాట్లాడుతూ పసుపుగల్లు సొసైటీ ఆధ్వర్యంలో వేముల, వేములబండ రైతు సేవ కేంద్రంలో వరి ధాన్యాల కొనుగోలు కేంద్రం ద్వారా వరి సాగు చేసిన రైతులు ధాన్యాన్ని అమ్ముకోవచ్చని తెలియజేశారు. అంతే కాకుండా ప్రభుత్వం వారు ఇచ్చిన వాట్సాప్ నెంబరు 7337359375 నకు రైతులు మెసేజ్ చేసి పంటను అమ్ముకొనుటకు నమోదు చేసుకునే సదుపాయం కూడా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సజ్జల ఆదెమ్మ, సుబ్బారెడ్డి, మోదేపల్లి డీసీ ప్రెసిడెంట్ కంచుమాటి శ్రీనివాసరావు, చిమిలి ప్రసాద్, సిబ్బంది తిప్పస్వామి, షేక్ మాసుమ్ బాజీ, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పల్లెర్ల పుల్లారెడ్డికి ఘన నివాళి

**బల్లికురవ, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పల్లెర్ల పుల్లారెడ్డికి పలువురు నేతలు బుధవారం ఘన నివాళులర్పించారు. ఒంగోలు దక్షిణ బైపాస్‌లో గల సాయి ఐటీఐ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన పల్లెర్ల పుల్లారెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు, వైకాపా నేతలు పలువురు హాజరయ్యారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, వైకాపా నేత వైవీ భద్రారెడ్డి మధ్యలో కరణం బలరామకృష్ణమూర్తి పరస్పరం ఆప్యాయంగా పలకరించుకున్నారు. అభిమాన నేతల ఆప్యాయతల నడుమ కార్యకర్తలు ఉత్సాహంగా గడిపారు.

## డైవర్షన్లో ఇరుక్కుపోయిన లారీ

**బల్లికురవ, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



బల్లికురవ, కొణిదెన రహదారిలో స్థానిక ఎత్తిపోతల పథకం సమీపంలో నూతన కల్వర్టు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇక్కడ ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన రహదారిలో బుధవారం గ్రానైట్ పలకలలారీ ఇరుక్కు పోయింది. సాయంత్రం వరకు కూడా లారీ తొలగించకపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి.

## మండల అకాడమిక్ ఫోరం పాఠశాలలు తనిఖీ

**మార్టూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



ఇసుక దర్శి గ్రామంలోని పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి ఎంసీహెచ్ వస్రామ్ నాయక్ ఆధ్వర్యంలో మండల అకాడమిక్ ఫోరమ్ తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటిగా గ్రామంలోని మెయిన్ మోడల్ ప్రాథమిక పాఠశాలను, తదుపరి గ్రామంలోని ఏపి ప్రాథమిక పాఠశాలను విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు నిపుణులు పాఠశాలలోని వివిధ అంశాలను, విద్యార్థుల విద్యా సామర్థ్యాలను, పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాలలోని సౌకర్యాలను పరిశీలన చేసి, పాఠశాల సిబ్బందికి తగు సూచనలు చేశారు. తనిఖీ అనంతరం సంబంధిత నివేదికలను ఉన్నతాధికారులకు నివేదించనున్నారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా పరిశీలన చేసి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకొని, విద్యార్థుల హాజరు శాతం, సామర్థ్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 కే.ప్రేమలత, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సరోజిని, కే.తిరుమలేశ్వరరావు, ఎస్‌కే జాని భాష, బి.నాగేశ్వరరావు, కే.రామాంజనేయులు, బి.యోహోషువ, ఏ.సురేష్, సీఆర్పీ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నేడు రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాంప్రసాద్ పర్యటన

**మార్టూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

ఈనెల 11న రోటరీ క్లబ్ 3150 డిస్టిక్ గవర్నర్ డాక్టర్ ఎస్‌వీ రాంప్రసాద్ రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరుకు అధికారిక పర్యటనకు వస్తున్నారు. కావున 8.30గంటలకు ఎఫర్ట్ ఆఫీసు వద్దకు రావాలని, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం జరుగుతాయని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు, గోనుగుంట్ల రవికుమార్‌లు తెలియజేశారు.

## మరపగుంటలో పశువైద్య శిబిరం

**వెలిగండ్ల, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



వెలిగండ్ల మండలంలోని మరపగుంట గ్రామంలో పశుగర్భకోశ వ్యాధులు ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ పి.నరేంద్రరెడ్డి, పశువైద్యాధికారులు డాక్టర్ హనుమాన్ సాహెబ్, రాజవేఖర్‌రెడ్డి, కే.శ్రీకాంత్‌రెడ్డిలు పాల్గొని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులను పంపిణీ చేశారు. గైనాక్ కేసులు 27, సాధారణ కేసులు 17, నట్టల నివారణ 36 పరీక్షలు చేసినట్లు తెలియజేశారు. ఎస్ఎస్ఎస్‌అంటే పెయ్య దూడలు మాత్రమే పుట్టే వీర్యం, పశువుల పోషణ ప్రాధాన్యతపై రైతులకు అవగాహన కల్పించారు. రీపిటర్స్, ఎండోమెట్రియాసిస్ కేసులను పరిశీలించి చికిత్స చేయడంతో పాటు, పాలు ఉత్పత్తి చేసే రైతులకు మినరల్ మిక్చర్, మల్టీ విటమిన్ టాబ్లెట్లు, లివర్ టానిక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కే.ఇంద్రభూపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎడ్లకొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐని కలిసిన టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్వా రంగ సాయి యాదవ్

**హనుమంతునిపాడు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



కనిగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ఉప్పు శ్రీనివాసులును బుధవారం సీఐ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి, ఉమ్మనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ముప్వా రంగ సాయి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- డీఆర్‌డీఏ ఏపీడీ నీలకంఠారెడ్డి**

**కొనకనమిట్ల, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



గ్రామ సమైఖ్య సంఘాల మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని వెలుగు డీఆర్‌డీఏ పీడీ నీలకంఠారెడ్డి సూచించారు. బుధవారం స్థానిక మండల మహిళా సమైక్య ఆఫీసు నందు మోడల్ కమ్యూనిటీ లెవల్ ఫెడరేషన్ కార్యచరణ ప్రణాళికపై రెండో రోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ తరగతులు ఈసీ మెంబర్లకు ఎంతో దోహదపడతాయన్నారు. ఐబీ డీపీఎం లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ గ్రామ సంఘాల్లో ప్రతి ఒక్క మహిళ అభివృద్ధి చెందాలని అదే విధంగా మహిళలు చైతన్యవంతులు కావాలన్నారు. గ్రామ సంఘ ఈసీ సభ్యులందరిని నాలుగు టీములుగా ఏర్పాటు చేసి ప్రతి టీం నుండి వాళ్ళ గ్రామంలో ఉన్నటువంటి సదుపాయాలన్నీ చిత్రపటాల ద్వారా ప్రదర్శన చేయడం అదే విధంగా గ్రామంలో లేనటువంటి సదుపాయాలను చార్ట్ ఊపంలో రాసి అందరికి వినిపించడం జరిగింది. అదే విధంగా ప్రతి సభ్యురాలు యొక్క కల అనేది ఈసీ సభ్యులందరూ కలిసి మొదటి వ్యక్తిగత కళ తరువాత కుటుంబ కల తర్వాత గ్రామం కల గురించి చార్ట్ రూపంలో రాసి బోర్డుపై అవగాహన కలిగించారు. అదే విధంగా ఆ గ్రామానికి సంబంధించినటువంటి మెరుగైన వసతులు కల్పించే విధంగా ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. రాబోయే ఐదేళ్లలో ఏ కార్యక్రమాలు నిర్వహించుకోవాలో ప్రణాళికలో సిద్ధం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుధాకరరావు,సీసీలు సాయిలు,రమేష్, మండల సమైక్య అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, సిబ్బంది,గ్రామ సంఘ ఈసీ సభ్యులందరూ పాల్గొన్నారు.

## శంకరాపురంలో జలరక్ష మాస కార్యక్రమం

**- ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్ బాబు**

**ముండ్లమూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**





మండలంలోని శంకరాపురం గ్రామంలో జలరక్ష మాస కార్యక్రమంలో భాగంగా బుధవారం రెండు సంప్‌లు క్లీన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, సర్పంచ్ కూరపాటి మహేశ్వరి, నారాయణ స్వామి, ఏఈ హనుమాన్‌బాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుధా,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ సెక్యూరిటీపై అవగాహన కలిగి ఉండాలి

**సింగరాయకొండ, డిసెంబర్ 10,ప్రభాతవార్త**





ప్రతి విద్యార్థి సైబర్ భద్రతపై అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని మలినేని విద్యాసంస్థల చైర్మన్ మలినేని పెరుమాళ్ళు అన్నారు. మండలంలోని కనుమళ్ల గ్రామంలోని మలినేని సుశీలమ్మ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీపై నాలుగు రోజుల వర్క్‌షాప్,హ్యాకథాన్ బుధవారం ప్రారంభమైంది. విజయవాడకు చెందిన 'సుప్రజా టెక్నాలజీస్' ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమం జరుగుతోంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. మలినేని పెరుమాళ్ల మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ భద్రతకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా విద్యార్థులకు ఇలాంటి వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. డా. ఏ.జీ.కే. మూర్తి మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు కొత్త కొత్త నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి వీలు పడుతుందని అన్నారు. వైస్ ప్రిన్సిపల్, వర్క్‌షాప్ కన్వీనర్ ప్రొఫె. వి. కోటేశ్వరరావు మాట్లాడుతూ వ్యక్తిగత,సంస్థాగత, జాతీయ భద్రత కోణంలో సైబర్ సెక్యూరిటీ పరిరక్షణపై అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఈ వర్క్‌షాప్‌లో సుప్రజా టెక్నాలజీస్ సైబర్ సెక్యూరిటీ ఎనలిస్టులు శ్రీకృష్ణ, మిస్ మిధున, శ్రీ రాజన్ శిక్షణ అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ అండ్ హెచ్ విభాగం హెచ్‌ఓడీ వసుమతి, సి.ఎస్.సి ఇన్‌చార్జ్ హెచ్‌ఓడీ జ్యోతి, ఏవో శ్రీ పి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మిరప పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**పొన్నలూరు,డిసెంబర్ 10,ప్రభాతవార్త**



మిరప పంట సాగు చేసిన రైతులు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి వి.రాము అన్నారు. మండలంలోని ముండ్లమూరివారి పాలెం, చెరుకూరు గ్రామాలలో వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలలో రైతులు సాగుచేసిన మిరప పంటను పరిశీలించిన వ్యవసాయాధికారి మాట్లాడుతూ తామర పురుగు (పైముడత) ఆశించినందువలన నివారణకు గట్లు వెంబడి కలుపు మొక్కలను తీసివేయాలని, పొలం చుట్టూ రక్షణ పంటగా జొన్న లేదా మొక్క జొన్న వేయాలని కోరారు. అదేవిధంగా తామర పురుగు నివారణకు ఎకరాకు 300 గ్రాముల అసెఫేట్ లేదా ఫ్రైడ్ 40 గ్రాములు పిచికారిచేసి నివారించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ సబీహ, డి.దివాకర్, పశు వైద్య సహాయకులు షేక్.సన్విన్, రైతులు పాల్గొన్నారు.

## కుర్చీలు బహుకరించిన పూర్వ విద్యార్థులు

**పొన్నలూరు, డిసెంబర్ 10,ప్రభాతవార్త**



పొన్నలూరు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాలకు అవసరమైన కుర్చీలు బహుకరించినట్లు ప్రధానోపాధ్యాయులు వై.వెంకటేశ్వరరావు తెలిపారు . బిఆర్ ఆక్స్ఫర్డ్ కళాశాల ప్రిన్సిపాల్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బీనీడి వెంకట్రావు సహకారంతో ఒక్కొక్క కుర్చీ 600విలువగల 35 కుర్చీలను వారు బహుకరించినట్లు తెలిపారు. పూర్వ విద్యార్థులు కొర్రపాటి ప్రసాదు, శోభన 20 కుర్చీలు, వెలగపూడి వాసవి 5 కుర్చీలు, బి ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ బెజవాడ నరేంద్ర 10 కుర్చీలను బహుకరించారని తెలిపారు. పూర్వ విద్యార్థులకు పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రావు,ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## వివిధ అధికారుల సమావేశంలో పాల్గొన్న తహశీల్దార్ లక్ష్మీనారాయణ

**ముండ్లమూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త**



మండలంలోనిరెవెన్యూ శాఖ సంబంధించిన విషయములపై వీఆర్వోలతో సర్వేయర్లతో, డిజిటల్ అసిస్టెంట్లతోసమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సచివాలయంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ఫీజు వసూళ్లు చేయకూడని తెలియజేశారు. అదే విధంగా బట్లపల్లి గ్రామంలో పీజీఆర్ఎస్ ఫీల్డ్ ముచ్చు కోట రాణి స్థలాన్ని పరిశీలించడం జరిగింది. అదే విధంగా నూజిళ్లపల్లి గ్రామ సచివాలయాన్ని, అబ్జర్వర్డ్ బోట్స్ గ్రామ కంఠం భూములను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుడికి రాష్ట్రపతి అవార్డు

**- రాజశేఖర్ రాజుని సన్మానించిన ప్రజా సంఘాల నాయకులు**


**దర్శి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



జల సంరక్షణలో 2024 సంవత్సరానికి రాష్ట్రపతి చేతుల మీదగా అవార్డు అందుకున్న దర్శి ప్రాంతానికి చెందిన పొదిలి రాజశేఖర్ రాజు. ఈ సందర్భంగా స్థానిక పొట్టి శ్రీరాములు కాలేజీ నందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజశేఖర్ రాజుని ఘనంగా సన్మానించారు. ఈయన గుంటూరు జిల్లాలో విద్యార్థి దశలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుడిగా పని చేసి అప్పట్లోనే విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసిన వ్యక్తి స్వచ్ఛంద సంస్థ ద్వారా దాదాపు 200 పైగా వాటర్ షెడ్యూల్‌ని ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో నీటి కొరతగా ఉన్న గ్రామాల్లో ప్రజలను ఒప్పించి ఎంతో కష్టపడి వాటర్ షెడ్యూల్‌ని ఏర్పాటు చేశారు. ఇందు ఫలితంగానే ప్రభుత్వం గుర్తించి 2024 సంవత్సరానికి గాను రాష్ట్రపతి అవార్డు రైతుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోవగం గర్వకారణం ఉందని, అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సమాజానికి ఉపయోగపడేలా డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ గాని సీపీఎం గాని మానవత సంస్థలు గాని లయన్స్‌క్లబ్‌లు గాని సమాజంలో ఉపయోగపడాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పొదిలి రాజశేఖర్ రాజుని మాజీ డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య, డీవైఎఫ్ఐ నాయకులు బిజ్జం శ్రీనివాసులురెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు అభి, ఎల్ఐసీ నాయకులు రాగిపిండి రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీలో ప్రతిభ చూపిన మనిషాకు సన్మానం

**దర్శి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



బోధనం పాడు గ్రామానికి చెందిన పుల్లలచెరువు మనీషా ఈ సంవత్సరంగా జరిగిన మెగా డీఎస్సీ నందు స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ నందు జిల్లా స్థాయి ఆరవ ర్యాంకు సాధించి దర్శి పట్టణం నందు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా విధుల్లో అక్టోబర్ మాసంలో చేరారు. వీరు విద్యను బోధనంపాడు గ్రామంలో ఉపాధ్యాయులు మస్తాన్ నాయక్ శిష్యరికంలో విద్యను అభ్యసించారు. చిన్న తనం లోనే చురుకైన విద్యార్థినిగా వన్నెకెక్కిన మనిషా స్థానిక కాలేజీలో చదివినప్పటికి మొదటి సంవత్సరంలోనే స్కూల్ అసిస్టెంట్ గణితం పోస్టు సాధించడం అభినందించదగ్గ విషయం. ఈ సందర్భంగా దర్శి సబ్ ట్రెజరీ కార్యాలయం నందు ఎస్‌టీఓ మల్లేశ్వరి సమక్షంలో మస్తాన్ నాయక్ తమ శిష్యురాలు అయినా మనిషాను దుశ్శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించారు. ఈ కార్యక్రమంలో దర్శి ఎస్‌టీఓ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్ మస్తాన్, నాగరాజు, అనిల్, పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారులపై జరుగుతున్న హింస వేదింపులపై ప్రచారం

**దర్శి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



మహిళలు, చిన్నారులపై జరుగుతున్న హింస వేదింపులను అరికట్టేందుకు రక్షణ చట్టాలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) దర్శి పట్టణసహాయ కార్య దర్శి తాండవలక్ష్మి అన్నారు. మహిళలపై జరుగుతున్న లైంగిక హింసకు వ్యతిరేకంగా నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు జరుగుతున్న ప్రచార ఉద్యమంలో భాగంగా బుధవారం రామానగర్ బజార్లో కరపత్రాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మ,సందు రంగమ్మ,రమాదేవి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## లింగారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే బూచేపల్లి

**దర్శి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

దర్శి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో బుధవారం పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డిని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ,దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు పరామర్శించారు. ఈ సందర్భంగా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



7_7.qxd 12/11/2025 12:04 AM Page 1



## మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### - కంది, మిరప పంటలపై పురుగుల నియంత్రణపై అధికారుల ప్రత్యేక అవగాహన





**మార్కాపురం, డిసెంబరు 10, ప్రభాతవార్త**
మార్కాపురం మండలంలోని నాయుడుపల్లి, పెద్ద యాచవరం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జిబాయి రైతులతో మాట్లాడుతూ, మొక్కజొన్న,పొగాకును సాగు చేస్తున్న రైతులు ఎవరికి పంట విక్రయించాలను కుంటున్నారో ఆ కంపెనీ నుంచే తప్పనిసరిగా అగ్రిమెంట్ తీసుకోవాలని సూచించారు. అగ్రిమెంట్ రైతుల హక్కులను రక్షించడంలో మరియు నష్టాలు తగ్గించడంలో ఎంతో ఉపయోగపడు తుంద న్నారు.తరువాత ఆమె కంది పంట పొలాలను సందర్శించి మారుకా మచ్చల పురుగు (పూత పురుగు/గూడు పురుగు/బూజు పురుగు) ఉత్పాతాన్ని పరిశీలించారు. ఈ పురుగు పూమొగ్గలలోపలే దాక్కుని పుష్పాలను, లేత పండ్లను నాశనం చేస్తుందని, చివరి దశలో కాయ అడుగుభాగంలో రంధ్రం చేసి గింజలను తినివేయడం వల్ల దిగుబడిపై తీవ్రమైన ప్రభావం ఉంటుందని తెలిపారు. దీని నివారణకు క్లోరిపైరిఫాస్, ఎసిఫేట్, థయోడికార్బ్, నొవాల్యురాన్, స్పైనోసాడ్, ల్యాండా సైహాలోత్రిన్, ఫ్లుబెండిఎమైడ్, ఎమామెక్టిన్ బెంజోయేట్, క్లోరాంట్రానిలిప్రోల్ మందులను లీటరు నీటికి సూచించిన మోతాదులో కలిపి వారం రోజులకొకసారి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. అదేవిధంగా, హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్ మిరప పంటను సందర్శించి త్రిప్స్ నివారణపై రైతులకు విపులమైన అవగాహన కల్పించారు. సేంద్రియ పద్ధతులైన వేప నూనె, పసుపు/నీలి స్టిక్కీ ట్రాపులు, పంట శుభ్రత పాటించడం వంటి చర్యలు మొదట పాటించాలన్నారు. తీవ్రత పెరిగినప్పుడు ఇమిడాక్లోప్రిడ్, ఫిప్రోనిల్, అబామెక్టిన్, మలాథియాన్ వంటి మందులను సిఫార్సు చేసారు. ముఖ్యంగా ఆకులు పడవ ఆకారంలో వంకర పడటం లేదా ఎలుక తోక లక్షణాలు కనిపించిన వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ నాయకులు మున్ని కాశయ్య, స్థానిక రైతులు, మహిళా రైతులు, పంట పర్యవేక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.రైతులు అధికారులు ఇచ్చిన సూచనలను నోట్స్ తీసుకుంటూ ఆసక్తిగా స్పందించారు.

## గోకులం షెడ్లు, మ్యాజిక్ డ్రైన్‌లను పరిశీలించిన అధికారులు



**రాచర్ల, డిసెంబరు 10, ప్రభాతవార్త**
మండలంలోని గౌతవరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గోకులం షెడ్లను మండల ఎంపిడిఒ ఎస్ వెంకట రామిరెడ్డితో పాటు అధికారులు బుధవారం పరిశీలించారు.నిర్మాణాలు పటిష్టంగా చేపట్టాలని అధికారులు నిర్మాణాలను పర్యవేక్షిస్తుండాలన్నారు. రూ.25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మ్యాజిక్ డ్రైన్స్ కూడా ఆయన పరిశీలించి నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జి అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ కె యోగానంద్, ఉపాధి హామీ ఈసి నాగేశ్వరరావు, టిపి కోటిలింగారెడ్డి, పంచాయతీ పిఎస్ అనిల్ కుమార్, ఉపాధి ఎఫ్ఎ వీరేంద్ర, స్థానిక నాయకులు పి శ్రీనివాసులు, ఎస్ రామకోటయ్య, బి శివ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విద్యుత్, విజిలెన్స్ అధికారుల ఆకస్మిక దాడులు

**రాచర్ల, డిసెంబరు 10, ప్రభాతవార్త**
మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్, విజిలెన్స్ అధికారులు బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. విద్యుత్ చౌర్యం, అక్రమ వాడకాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి వారికి జరిమానాలు విధించి వాటి వివరాలను విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ సిబ్బంది 43 బృందాలుగా ఏర్పడి 3 విద్యుత్ సర్వీసులను తనిఖీలు చేయడం జరిగిందని వాటిలో నలుగురు డైరెక్టుగా విద్యుత్తు వాడే వారిని గుర్తించి రూ.15వేలు, అదనపు లోడుకు సంబంధించి 22మందిని గుర్తించి వారికి రూ.1.80లక్షలు మీటర్ ఉండి డెప్త్ చేసిన 5మందిని గుర్తించి 60వేలు షాట్ ఫాల్‌కు సంబంధించి ఐదుమందిని గుర్తించి 70వేలకు కేసులు రాశామని ఆయన తెలిపారు. ప్రజలు నిబంధన ప్రకారం చట్టానికి లోబడి విద్యుత్తు వినియోగించుకోవాలని చౌర్యానికి అక్రమాలకు పాల్పడవద్దని ఆయన కోరారు.సోలార్ వినియోగంపై ప్రజలు అవగాహన కల్పించుకోవాలని సోలార్ వల్ల అధిక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఎన్ నాగేశ్వరరావు, డిపిఈ (విజిలెన్స్) హైమావతి, ఏడిఈలు బివి శేషగిరిరావు, సిఏ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ఏడి కోటేశ్వరరావు, రాచర్ల ఏఈ బాల గురవయ్య, డివిజన్ పరిధిలోని ఏఈలు, సబ్ ఇంజనీర్లు, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు మానవహక్కులపై అవగాహన కలిగి ఉండాలి



**కంభం, డిసెంబరు 10, ప్రభాతవార్త**
ప్రతిఒక్కరు మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని కంభం మండల ఎంఈఓ అబ్దుల్ సత్తార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అబ్దుల్ సత్తార్ హాజరై మాట్లాడుతూ చట్టబద్ధమైన మానవ హక్కులపై అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రతి ఏటా డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటామన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పరస్కరించుకొని పాఠశాల విద్యార్థులతో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు సమన్వయంతో పరిష్కరించాలి : ఎంపీపీ కామూరి అమూ



**కొమరోలు, డిసెంబర్ 11 ,ప్రభాతవార్త**
ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయం తో కృషి చేయాలని ఎంపీపీ కామూరి అమూల్య అన్నారు. బుధవారం జరిగిన కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఎంపీపీ కామూరు అమూల్య స్థానిక సమస్యలను సమావేశంలో ప్రస్తావిస్తూ 65 ఏళ్లు దాటిన వారికి సంబంధిత డీలర్లు రేషన్ సరుకులను వారి ఇంటివద్దకు చేర్చడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. మండలంలో బాల్యవివాహాలు జరుగుతున్నా ఐసిడిఎస్ అధికారులు పట్టించుకోవడం లేదని, బాల్య వివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు, మహిళా పోలీసులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది మరింత పెద్ద స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం పలుచోట్ల పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. మండలంలోని సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు సరైన సదుపాయాలు, నాణ్యమైన భోజనాన్ని అందించడం లేదని, రాజుపాలెం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో మరుగుదొడ్లు సరిగాలేవని, ఆయా శాఖల అధికారులు ఈ విషయాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఆర్టీసీ అధికారులు కంభం నుండి పోరుమామిళ్ళకు సెటిల్ సర్వీస్ బస్సులను ఏర్పాటు చేసి ప్రయాణికుల సమస్యలు తీర్చాలని ఎంపీపీ పేర్కొన్నారు. ఎంపీడీవో సానికొమ్ము సత్యం శాఖల వారీగా సమీక్షించారు. డిప్యూటీ తహశీల్దార్ వెంకటయ్య మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు కొత్త (రేషన్ కార్డులు) స్మార్ట్ కార్డులు తీసుకొని వారు ఉంటే వెంటనే తీసుకోవాలని, లబ్ధిదారులు ఇంకా తీసుకొని స్మార్ట్ కార్డులను తిరిగి వెనక్కి పంపించడం జరుగుతుందని, నూతన రేషన్ కార్డుల కొరకు అర్హులు దరఖాస్తులు అందజేయవచ్చుని తెలిపారు.కొమరోలులో ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతుంది ఆర్ అండ్ బి అధికారులు రోడ్డుకు ఇరువైపుల మార్జిన్లను ఏర్పాటుచేయాలని ప్రతినిధులు కోరారు.కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు ,ఆయాశాఖల మండలఅధికారులు,పంచాయతీ కార్యదర్శులు,వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో సురేష్ బాబుకు ఎఫ్‌ఏలు వినతి



**సంతనూతలపాడు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫీల్డ్ అసిస్టెంట్లు సమస్యలు పరిష్కరించా లని కోరుతూ సంతనూతలపాడు ఎంపీడీవోడి.సురేష్‌బాబుకు బుధవారం నాడు సంతనూతలపాడు మండల ఫీల్డ్అసిస్టెంట్లు వినతి పత్రం అంద జేశారు.ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని, వర్కింగ్ లోడ్ పెరిగినందు వల్ల ఫోన్, సిమ్ ఉచితంగా అందించాలని వారు ఎంపీడీవో సురేష్‌బాబుకు అందించిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు టి.సింగారావు, టి.చిరంజీవి, టి.పుల్లయ్య, ఎం.అరవింద్, ఎం.రామారావు, నవీన్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





**మార్కాపురం, డిసెంబరు 10, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌ను మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న క్యాంటీన్‌కి చేరుకున్న ఎమ్మెల్యే, అక్కడి శుభ్రత, వడ్డించే ఆహార నాణ్యత, సిబ్బంది విధానాలను సమగ్రంగా పరిశీలించారు. తర్వాత భోజనం చేసేందుకు వచ్చిన ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న భోజనం రుచి, నాణ్యత, పరిమాణంపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ప్రతిపాదించిన కొన్ని చిన్న సూచనలను వెంటనే సంబంధిత సిబ్బందికి తెలియజేశారు. క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న పలువురికి స్వయంగా అన్నం వడ్డిస్తూ ప్రాంత ప్రజలతో ఎమ్మెల్యే సౌహార్దంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీం ఖాన్, కార్యదర్శి రంగస్వామి గౌడ్ తదితర పార్టీ నేతలు ఎమ్మెల్యేకు తోడుగా ఉన్నారు. తరువాత క్యాంటీన్ సిబ్బందితో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కలిసి ఫోటోలకు పోజులిచ్చారు.

## నూతన జిల్లా అభివృద్ధికి దర్శి నియోజకవర్గం చేర్పు అత్యావశ్యకం

### - కలెక్టర్ కార్యాలయంలో జంకే వెంకటరెడ్డి వినతిపత్రం



**మార్కాపురం, డిసెంబరు 10, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లాను జిఒ నెం1497 ద్వారా ప్రకటించిన నేపథ్యంలో, కొత్త జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయాలంటే దర్శి అసెంబ్లీ నియోజకవర్గాన్ని కూడా మార్కాపురం జిల్లా సరిహద్దుల్లో చేర్చాలని వైఎస్సార్సీపీ మాజీ జిల్లా అధ్యక్షులు జంకే వెంకటరెడ్డి బుధవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల దశాబ్దాల ఆశయసాఫల్యానికి మార్కాపురం జిల్లా ఏర్పాటు తొలి అడుగని, అయితే దర్శి నియోజకవర్గం వేరుపడితే ప్రాంతీయ సమగ్రత దెబ్బతింటుందని పేర్కొన్నారు. భౌగోళికంగా, సాంస్కృతికంగా, సామాజికంగా మార్కాపురం-గిద్దలూరు-యర్రగొండపాలెం-దర్శి ప్రాంతాలు 50 ఏళ్లకు పైగా ఒకే వలయంగా ఉన్నాయని, దర్శి ప్రజలు విద్య, వైద్యం, వ్యాపార అవసరాల కోసం సహజ కేంద్రంగా మార్కాపురాన్నే ఉపయోగిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. దొనకొండ-కురిచేడు మండలాల్లో కొత్త జిల్లాకు అవసరమైన ప్రభుత్వ భూమిలో 90 ఉండడం, దొనకొండ ప్రాంతం పరిశ్రమల అభివృద్ధికి అత్యంత అనుకూలమై ఉండడం, రైల్వే జంక్షన్, పాత విమానాశ్రయం వంటి వనరులు ఉన్నప్పటికీ అభివృద్ధి జరగకపోవడం వంటి అంశాలను కూడా వివరించారు. చారిత్రాత్మకంగా ఈ ప్రాంతం అనేక అన్యాయాలు ఎదుర్కొందని, ఇప్పుడు దర్శి చేర్పు ద్వారా ప్రభుత్వ నిర్ణయానికి ప్రజా మద్దతు పెరిగి, కొత్త మార్కాపురం జిల్లా సమతుల్య అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని వెంకటరెడ్డి అభిప్రాయపడ్డారు.

## ముమ్మరంగా శానిటేషన్ కార్యక్రమాన్ని చేపట్టండి



**సంతనూతలపాడు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం రుద్రవరం గ్రామంలో స్క్రబ్ టైఫస్ విషపు వ్యాధితో గ్రామ వార్డు మెంబర్ కోయ నాగేంద్రమ్మ మృతి చెందడంతో ఎంపీడీవో డి.సురేష్‌బాబు బుధవారం నాడు గ్రామసచివాలయాన్ని సందర్శించి తాగునీరు, శానిటేషన్ తదితర సమస్యలపై సమీక్షించారు. సచివాలయం రికార్డులను ఎంపీడీవో పరిశీలించారు .గ్రామంలో ముమ్మరంగా శానిటేషన్‌పై ప్రత్యేక చర్యలు గైకొనాలని ఎంపీడీవో సురేష్‌బాబు పంచాయతీ కార్యదర్శి మమతను, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

## రైతులు కత్తెర పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి

### - వ్యవసాయ శాఖ అధికారి బి.సంగమేశ్వరరెడ్డి



**త్రిపురాంతకం,డిసెంబరు 10, ప్రభాతవార్త**
మొక్కజొన్న పంటలో కత్తెర ఉరుగుల నివారణకు రైతులు చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయశాఖ అధికారి బి.సంగమేశ్వరరెడ్డి తెలిపారు.మండలంలోని మిరియంపల్లి, కంకణాలపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వర రెడ్డి ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు. కంకణాలపల్లి గ్రామంలో మొక్కజొన్న పంటలను పరిశీలించి మొక్కజొన్న పంటలో కత్తెర పురుగులు ఉన్నట్లు గుర్తించి కత్తెర పురుగు నివారణకు ముందస్తు చర్యగా మొవ్వులో కార్బొఫ్యూరాన్ గుళికలు వేసుకుంటే కొంత వరకు పురుగు ఉదృతి తగ్గించుకోవచ్చని రైతులకు సూచించారు. లేదా ఏమామేక్టిన్ బెంజోయేట్ 5 ఎస్ జి. ఎకరానికి 100 గ్రాములు పిచికారీ చేసుకోవాలని తెలియజేశారు. అదే విధంగా వరి కోసిన ప్రతి రైతు తొందర పడి దళారులకు నమ్మి మోసపోవద్దని తెలపారు. ధాన్యం కోసిన ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రానికి లేదా వాట్సాప్ ద్వారా షెడ్యూల్ ఇచ్చుకొని ధాన్యం అమ్ముకోవాలని ఆయన సూచించారు. మినుము పంట వేసే రైతుల కోసం విబిఎన్ రకం మినుము విత్తనాలు మినికిట్స్ రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని కావలసిన వారు వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ సహాయకులు బ్రహ్మయ్య, రమేష్ మరియు గ్రామ రైతులు, గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త తెనాలి మృతికి నివాళి



**నాగులుప్పలపాడు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
మండలంలోని అమ్మనబ్రోలు గ్రామంలో మృతి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తెనాలి నాగేశ్వరరావు మృతదేహానికి బుల్లెట్ కృష్ణారెడ్డి, కాట్రగడ్డ శ్రీనివాసరావు, ఘట్టమనేని అశోక్, తోకల శ్రీనులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## గంజివారిపల్లె నుంచి గిరిజన చెంచు గూడెం గాంధీ నగర్ వరకు గుబురు చిల్లకంప తొలగింపు



**యర్రగొండపాలెం, డిసెంబర్ 10 ,ప్రభాతవార్త**
యర్రగొండపాలెం మండలం గంజివారిపల్లి పంచాయతీ ఎస్సీ పాలెం నుంచి పాలుట్ల రోడ్డు గిరిజన గూడెం గాంధీ నగర్ వరకు చిల్లకంప పెరిగి రహదారి మూసుకొనిపోవడంతో గిరిజనుల రాక పోకలకు ఇబ్బందులు మారింది. దాంతో గంజివారి పల్లె సర్పంచ్ దుగ్గెంపూడి సుబ్బారెడ్డి పంచాయతీలో తీర్మాణం పెట్టి పాలుట్ల రోడ్డు గిరిజన గూడెంకు జేసీబీ ద్వారా ముల్లకంచెను తొలగించే పనులకు శ్రీకారం చుట్టారు. దాంతో గిరిజన గూడేలైన గాంధీ నగర్, శాంతినగర్ గిరిజన ప్రజల రాకపోకలు సులభంగా సాగేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, పంచాయతీ నెంబర్ అన్నపురెడ్డి అంజిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంజి పెద్దచెన్నారెడ్డి,ఉపసర్పంచ్ పర్స పోగు అశోక్,టి.రాజశేఖర్‌రెడ్డి, జార్జి పాల్గొన్నారు.

## 5కే స్పెషల్ రన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్

**నాగులుప్పలపాడు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలం చదలవాడ గ్రామం నుండి నాగులుప్పలపాడు బస్టాండ్ సెంటర్ వరకు జరిగే 5 కే స్పెషల్ రన్ కార్యక్రమంను ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తేళ్ళ రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు నందిగం కోటయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు జాన్సన్, ఏపీవో, ఏపీఎం, స్వర్ణ కిషోర్,మెట్టు సుబ్బయ్య,బోయిడి బ్రహ్మరాజు,నాగేశ్వరరావు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన



**నాగులుప్పలపాడు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
మండలంలోని కండ్లగుంట, నాగులుప్పలపాడు గ్రామాలలోని మిరప తోటలను వైఎస్సార్ యూనివర్సిటీ ఉద్యాన పరిశోధన కేంద్రం నుంచి శాస్త్రవేత్త రవీంద్రబాబు, జిల్లా ఉద్యాన అధికారి వై.గోపిచంద్ పరిశీలించడం జరిగింది. ప్రస్తుత వాతావరణ స్థితులలో మిరప తోటలలో రసం పీల్చే పురుగులైన తామర పురుగు, తెల్లనల్లి ఉన్నాయని శాస్త్రవేత్త తెలిపారు. రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులైన పసుపు, నీలిరంగు జిగురు అట్టలను పొలం చుట్టూ రెండు వరుసలు జొన్న లేదా మొక్క జొన్న, పొలం మధ్యలో ఎర పంటగా బంతి మొక్కలను ఖచ్చితంగా వరుసలలో నాలుగైదు చోట్ల వేసుకోవాలని తెలియజేశారు. తామర పురుగు నివారణకు ఫిప్రోనిల్ రెండు మిల్లీ లీటర్లు లేదా పెంతూరియాన్ 1.25 మిల్లీ లీటర్లు లేదా స్పైనోసాడ్ 0.25 మిల్లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.తెల్ల నల్లి ఆశించడం వల్ల ఆకులు ముదురాకు పచ్చ రంగుకు మారి మందంగా తయారవుతాయి. కావున రైతులు తెల్లనల్లికి సంబంధించిన మందులు అయినటువంటి స్పైరో మెసిఫిన్ వన్ మిల్లీ లీటర్ లేదా ప్రాపర్ గైట్ 2 మిల్లీ లీటర్ లేదా పెన్ పెరాక్సి మెట్ 1 మిల్లీ లీటరు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి, రైతులు ముఖ్యంగా పురుగు మందులను మార్చి మార్చి వారానికి ఒక సారి మాత్రమే పిచికారి చేసుకోవాలని, అధిక శక్తి కలిగిన పురుగు మందులను పురుగు ఉదృతి ఎక్కువగా ఉన్నప్పుడు మాత్రమే ఒకటి లేదా రెండు సార్లు పిచికారి చేయాలని శాస్త్రవేత్త తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి డి.సంధ్య, గ్రామ ఉద్యాన వ్యవసాయ సహాయకులు కే.ప్రగతి, బి.పద్మిని, ఎం.జనిత, ప్రసన్న లక్ష్మి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## యర్రగొండపాలెంలో అన్నక్యాంటీన్ నిర్మాణ పనులు పరిశీలన



**యర్రగొండపాలెం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం పట్టణ బస్టాండ్ సెంటర్‌లో జరుగుతున్న అన్న క్యాంటీన్ నిర్మాణం పనులను ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు బుధవారం ఉదయం ఆ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెం అన్న క్యాంటీన్ ఉండాలనే పట్టుదలతో పట్టుపట్టి మరి అన్న క్యాంటీన్ మంజూరు చేయించామని తెలిపారు. ఈ అన్న క్యాంటీన్‌ను నూతన సంవత్సరం జనవరి 1 వ తేదీన ప్రారంభించాలని అనుకుంటున్నామని యర్రగొండపాలెం నియోజకవర్గఇన్‌చార్జి అన్నారు. పేదల ఆకలి, దప్పులు తీర్చాలని అన్న క్యాంటీన్లు పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదే అన్నారు. తెలుగుదేశం హయాంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అందులో అన్న క్యాంటీన్‌లలో ఐదు రూపాయలకే భోజనం ఏర్పాటు చేశారన్నారు. మూడు పూటల పేదలకు ఆహారం దొరికే విధంగా రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు రద్దు చేశారని కొన్ని చోట్ల అన్న క్యాంటీన్లను ధ్వంసం చేశారని మండిపడ్డారు. ఆయనతో పాటు మండల అభివృద్ధి అధికారి బండారు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి పోట్ల రామసుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి, కాపునాయకులు తోటా మహేష్ నాయుడులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పెనల వైసీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**జరుగుమల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల స్వీకరణ కార్యక్రమాన్ని కొండపి నియోజకవర్గంలో మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యులు, కొండపి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ నాయకత్వంలో జరుగుమల్లి మండలం కొండపి మండలం, మర్రిపూడి, టంగుటూరు, పొన్నలూరు, సింగరాయకొండ మండలం ఆరు మండలాల నుంచి కొండపి నియోజకవర్గం నుంచి 63162 సంతకాల స్వీకరణ పత్రాలను సింగరాయకొండ డాక్టర్ ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా క్యాంపు కార్యాలయంకి జిల్లా అధ్యక్షులు, శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ప్రకాశం పీడీసీసీమాజీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, కొండపి నియోజకవర్గం 6 మండలాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ అనుబంధ విభాగం అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూనివర్శిటీలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సమావేశం



**ఒంగోలు - ప్రభాతవార్త**
ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మీటింగ్ జరుగుతున్నది ఈ ఎన్ఎస్ఎస్ మీటింగుకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ మద్దినేని సుధాకర్ ఎన్ఎస్ఎస్ప్రోగ్రాంఆఫీసర్సు ఉద్దేశించి మాట్లాడుతారు స్పెషల్ క్యాంపు విధివిధానాలు రెగ్యులర్ ప్రోగ్రామ్స్ గురించి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్‌కి దిశ నిర్దేశం చేసి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలతో కమ్యూనిటీని ఏవిధంగా భాగస్వామ్యం చేయాలి గ్రామీణ అభివృద్ధిలో ఎన్ఎస్ఎస్ పాత్ర అలాగే అర్బన్ ఏరియాలో చెట్ల పెంపకం పారిశుద్ధ్య వయోజన విద్య బాల్యవివాహాలు హెచ్ఐవి అవేర్నెస్ క్యాన్సర్ అవేర్నెస్ ప్రోగ్రాం మరియు మరియు ఆల్కహాల్ డ్రగ్స్ నివారణ చర్యలును ఏ విధంగా నివారించాలి మరియు నిషేధించాలి అని ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఏ విధంగా భాగస్వామ్యం చేయాలి అనే అంశాలపై మాట్లాడుతారు.ఈ యొక్క కార్యక్రమానికి ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్‌మూర్తి రిజిస్టర్ బి.హరిబాబు యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలమని యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవకుమార్ పాల్గొంటారు ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ అనుబంధ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ విధిగా హాజరై జయప్రదం చేయవలసినదిగా మనవి ఆహ్వాన పత్రాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతికి అందిస్తున్న ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్‌కుమార్

## కొనకనమిట్లలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**కొనకనమిట్ల, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
కొనకనమిట్లలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి మాట్లాడుతూ కంది పంటను బెట్టను తట్టుకు నేందుకు రైతులందరూ 13-0-45 కేజీ ప్యాకెట్లను ఒక ఎకరాకు 1.5 కేజీ చొప్పున పంట పైన పిచికారి చేసినట్లయితే బెట్ట నుండి తట్టు కుంటుందన్నారు.ఐదు రోజులు తరువాత మళ్లీ ఐదు రోజులకి రెండు సారి పిచికారి చేసినట్లయితే పంటలన్నీ బెట్ట నుండి లేదా అధిక తేమ నుండి కాపాడవచ్చును. రైతులందరూ వెంటనే పంటలపై పిచికారి చేయాలి. అదే విధంగా కందిలో వెర్రి తెగులు లక్షణాలు కనిపించిన వెంటనే లేదా ముందస్తుగా(ఓమైట్) అనే మందు 400 ఎంఎల్ ఒక ఎకరాకి పిచికారి చేయాలి. పైన తెలిపిన రెండు మందులను కంది పంట పైన పిచికారి చేయాలి. కందిలో గూడు పురుగు కనపడినట్లయితే ఎమామెక్టింగ్ బెంజైట్ అనే మందును 80 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేయాలి. 13-0- 45 (1.5 కేజీ ఎకరానికి) ఈ వేప నూనె 500 ఎంఎల్ ఎకరానికి మందులు కలిపి పంట పైన పిచికారి చేయవలెను. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నవీన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దేవకి వెంకటేశ్వర్లుని సన్మానించిన ఆర్యవైశ్య నాయకులు



**దర్శి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
శ్రీశైలం ట్రస్టు బోర్డు సభ్యులు, ఆల్ ఇండియా వాసవి సత్ర సమాఖ్య ప్రెసిడెంట్ రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు దేవకి వెంకటేశ్వర్లు పుట్టిన రోజు సందర్భంగా బుధవారం తిరుమలలో ఆయనకు దర్శి ఆర్యవైశ్య యువజన సంఘం వారు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన నాయకులుకిరణ్,మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వంగపాడు, గురవాజిపేటల్లో పొలం పిలుస్తోంది

### - పురుగు నివారణ, సాగు సాంకేతికతలపై రైతులకు సూచనలు



**కనిగిరి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

కనిగిరి మండలంలోని వంగపాడు, గురవాజిపేట గ్రామాల రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా అధికారులు ఆయా గ్రామాల కంది, శనగ, వరి, మినుము పంటలను పరిశీలించి సాగు పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దీన్ మాట్లాడుతూ కంది పంటలో మచ్చల పురుగు నియంత్రణ కోసం క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ + వేప నూనె 5 మి.లీ(ఒక లీటరు నీటికి) కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. అదే విధంగా ఉద్యాన శాఖ అధికారి పి.విష్ణు ప్రియ మాట్లాడుతూ మిరప పంటలో తామర పురుగును నివారించేందుకు జిగురు అట్టలు ఉపయోగించుకోవాలని సూచించారు. డ్రిప్, స్ప్రింక్లర్లు రైతులకు ప్రభుత్వ రాయితీపై అందుబాటులో ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి.రవి, ఎం.నవ్య, పశుసంవర్ధకశాఖ సిబ్బంది ఏ.నరేంద్ర, గ్రామ నాయకులు రమేష్‌రెడ్డి, సూర్య నారాయణతో పాటు పెద్ద సంఖ్యలో రైతు సోదరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తగదు - దద్దాల



**కనిగిరి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కనిగిరి నియోజకవర్గం బుధవారం ప్రజా క్షేత్రంగా మారింది. వైఎస్సార్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమం భారీ జన స్వరూపం సంతరించుకుని శక్తివంతమైన హెచ్చరికగా మారింది. కనిగిరి వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద ప్రారంభమైన బైక్,కార్ల ర్యాలీ పెదపోస్టాఫీస్ వద్ద వైఎస్సార్ విగ్రహం వరకు విశాలంగా సాగి, ప్రజలు, విద్యార్థులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ నిర్ణయంపై తమ తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేశారు.ర్యాలీ అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్ విద్య, వైద్యం వ్యాపారం కాదు, వాటిని అమ్మకానికి పెట్టడం పేదల భవిష్యత్తును మట్టికరిపించడం వంటి పని అని ఘాటుగా వ్యాఖ్యానించారు. దద్దాల వెల్లడించిన వివరాల ప్రకారం కనిగిరి నియోజకవర్గంలోని 135 పంచాయతీలు, 20 మున్సిపల్ వార్డుల్లో 45 రోజుల పాటు సాగిన రచ్చబండ సంతకాల సేకరణ కార్యక్రమం ద్వారా మొత్తం 62,030 సంతకాలు సేకరించడం జరిగింది. ఇవి జిల్లా కేంద్రానికి తరలించగా, 15న తాడేపల్లికి, 17న గవర్నర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వపాలనలో 17 మెడికల్ కళాశాలలకు అనుమతులు లభించాయని, 5 ఇప్పటికే ప్రారంభమయ్యాయని ఎన్నికల నియమావళి కారణంగా మరికొన్నింటిని ప్రారంభించలేక పోయారని తెలిపారు. ప్రభుత్వ నిర్మాణాలను ప్రజలు మన్నన దక్కనివ్వకుండా ప్రైవేటీకరణ వైపు నెట్టడం చంద్రబాబు తీసుకున్న జన వ్యతిరేక నిర్ణయం అని ఆరోపించారు. 18 నెలల కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం, పరిపాలన అన్ని రంగాల్లో వైఫల్యమే కనిపించిందని విమర్శించారు. అదే సమయంలో ఎన్నికలు 2027 నైనా, 2029 నైనా, కనిగిరిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురుతుంది. పేదలకు బలహీన వర్గాలకు నిజమైన న్యాయం జగనన్న సీఎం అయినప్పుడే సాధ్యం అని దద్దాల నారాయణ స్పష్టం చేశారు. మూడు సార్లు ఒంటరిగా పోటీ చేసి నిలదొక్కుకున్న ఏకైక ప్రాంతీయ పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ అన్నది గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబూరావు, వైఎం ప్రసాద్‌రెడ్డి, మడకల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, చిప్పిరి సుబ్బయ్య, ఒకే రెడ్డి, యక్కంటి శ్రీనివాసులురెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, కల్లూరి రామిరెడ్డి, చింతగుంట్ల సాల్మన్, టిట్టాల విజయ భాస్కర్‌రెడ్డి, కఠకం వెంకటరత్నం, ఆవుల భాస్కర్‌రెడ్డి, వైఎం నరిత, పులి శాంతి, గూడూరు అబ్రహం లింకన్, ఆవుల కృష్ణారెడ్డి సిరివు గోవర్ధన్‌రెడ్డి, షేక్ రహీం భాష, ఎలికా నారాయణ, భువనగిరి వెంకయ్య, మిరియం గురవయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, దద్దాల రాములు, గాలి నాగేశ్వరరావు, మూలే మాలకొండారెడ్డి, షేక్ పోలిరెడ్డి రహీం భాష తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల పత్రాలను అందజేసిన దద్దాల నారాయణ



**కనిగిరి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కనిగిరి నియోజకవర్గంలో నిర్వహించిన కోటి సంతకాల ఉద్యమం విజయవంతం అయింది. కనిగిరి నియోజక వర్గ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ సేకరించిన సంతకాల పత్రాలను ఒంగోలు వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటనీకరణ పేద, మధ్య తరగతి కుటుంబాలపైన తీవ్రమైన భారం మోపే చర్య అని విమర్శించారు. ప్రజల ఆరోగ్య హక్కును కాపాడాలన్న సంకల్పంతో కనిగిరి మొత్తం ఏకమై ఈ మహా సంతకాల ఉద్యమాన్ని విజయవంతం చేసిందని తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో 135 పంచాయతీలు, 20 మున్సిపల్ వార్డుల్లో సాగిన సంతకాల సేకరణకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సౌకర్యాలు పట్టించుకోని వైసీపీ ఇప్పుడు మెడికల్ కాలేజీ నాటకమా.?

### - ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

గత వైసీపీ పాలనలో కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిని పట్టించుకోని వైసీపీ కోటి సంతకాల పేరుతో డ్రామాలాడుతోందని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఫైర్ అయ్యారు. బుధవారం అమరావతి మైదానంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంపై కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఘాటుగా స్పందిస్తూ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వైసీపీ చేస్తున్న ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమే తప్ప ప్రజా ప్రయోజనాల కోసం కాదని విమర్శించారు. ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ట్రిపుల్ ఐటీ, నిమ్జ్ నడికుడి రైల్వే మార్గం, ఓవీ రోడ్డు మోడల్ స్కూల్ రోడ్డు, కనిగిరి బైపాస్ వంటి కీలక అభివృద్ధి అంశాలపై స్పందన చూపలేదని పేర్కొన్నాఉ. అప్పట్లో ప్రజలు అడిగినా నోరు మెదపని వైసీపీ నేతలు ఇప్పుడు కోటి సంతకాల నాటకం చేయడం విడ్డూరం అని ఎద్దేవ చేశారు. కనిగిరి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం పరిస్థితిని ప్రస్తావిస్తూ ఆయన అన్నారు. వైసీపీ పాలనలో ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కూడా లేవు. ఒక్క ఆపరేషన్ చేసే పరిస్థితి లేదు. మహిళల ప్రసవాలు ప్రైవేటు ఆసుపత్రుల్లోనే జరిగేవి. అప్పుడు కోటి సంతకాలు గుర్తుకులేదా అని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీ విషయంలో వైసీపీ చేస్తున్న ప్రచారం పూర్తిగా మాయమాటలేనని, మంజూరు చేసిన కాలేజీల కట్టడాలు ఇప్పటికి గోడలు- స్లాబ్ దశదాటలేదని గుర్తు చేశారు. పేదలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే వైసీపీ దుష్ప్రచారమే చేయడంలో మునిగిపోయిందని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడంలో వైసీపీ విఫలమైందని, ఆ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు చంద్రబాబు చర్యలు చేపట్టారని తెలిపారు. ఇంటింటికి కుళాయి పథక పతాకం మాత్రమే అయిపోయిందని, అప్పుడు ఎందుకు సంతకాల సేకరణ చేపట్టలేదని వైసీపీని ఉగ్ర ప్రశ్నించారు. కనిగిరి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, బైపాస్ రోడ్డు, ఓవీ రోడ్డు, మోడల్ స్కూల్ రోడ్డు, డయాలసిస్ సెంటర్ వంటి పలు పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గతంలో మంజూరు అయిన ట్రిపుల్ ఐటీ కళాశాలను పూర్తి చేసేందుకు మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో చర్యలు జరుగుతున్నాయని చెప్పారు. వైసీపీ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ఇలాంటి మాయాజాలంతో మరో సారి వైసీపీ పార్టీకి ఓటమి తప్పదని ఎమ్మెల్యే ఉగ్ర హెచ్చరించారు. టీడీపీ శ్రేణులు ప్రజలకు నిజాలు చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కనిగిరి మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, తమ్మినేని వెంకటరెడ్డి, కొండాకృష్ణారెడ్డి, దొడ్డ సుబ్బారెడ్డి, యువరాజ్ గయాజ్, ఎస్టీఆర్, ఉండేలా శ్రీనివాసరెడ్డి, బజాజ్ ఓబుల్‌రెడ్డి, అచ్చాల రవి, గుడిపాటి ఖాదర్, వెన్న శ్రీనివాసరెడ్డి, గోనుగుంట పవన్ కుమార్,తమ్మినేని సురేంద్రరెడ్డి, కొల్లూరిశ్రీనివాసులు,ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లా ఏర్పాటుకు మంత్రి సత్య ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపిన డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి



**కనిగిరి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

మార్కాపురంను నూతన జిల్లాగా ప్రకటించినందుకు రాష్ట్ర, రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌కు ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామలకాశిరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పాటు ప్రాంతీయ ప్రజల ఎంతో కాలం నాటి అభిలాష నెరవేరిందని అవుతుందని, పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మద్దిపాడులో ర్యాలీ



**సంతనూతలపాడు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మద్దిపాడు మండల కేంద్రంలో మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో వైసీపీ నేతలు బుధవారం నాడు ర్యాలీ నిర్వహించారు. ముఖ్యంగా సంతనూతలపాడు నియోజకవర్గంలో 72000 వేలకు పై చిలుకు పత్రాలు సంతకాలను ఇందుకు నిరసనగా సేకరించారు. మాజీ మంత్రి డాక్టర్ నాగార్జున ఆధ్వర్యంలో వీటిని మద్దిపాడు కేంద్రం నుండి ఒంగోలులోని జిల్లా వైసీపీ కార్యాలయంలో అందజేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమానికి కోటిన్నర సంతకాలను రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టినట్లు మాజీ మంత్రి నాగార్జున పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనలో విస్తారంగా ప్రభుత్వ పరంగా మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయగా నేటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం వీటిని ప్రైవేటీకరణకు నడుం బిగించి ప్రజల నడ్డి విరుస్తున్న మాజీ మంత్రి నాగార్జున ఆరోపించారు. కూటమి ప్రభుత్వం తక్షణమే మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ కార్యక్రమాన్ని విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకు సంతనూతలపాడు నియోజకవర్గంలో కృషి చేసిన వైసీపీ నేతలు, ప్రజా ప్రతినిధులకు మాజీ మంత్రి నాగార్జున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు, చీమకుర్తి, నాగులుప్పలపాడు, మద్దిపాడు మండలాల ఎంపీపీలు బుడంగుంట విజయ నాగేశ్వరరావు, యద్దనపూడి శ్రీనివాసరావు, నలమాల్పు అంజమ్మ కృష్ణారెడ్డి, వి.అరుణ కోటిరెడ్డి, మండలాల కన్వీనర్లు పమిడి వెంకటేశ్వర్లు, దుంపా చెంచిరెడ్డి, మండవ అప్పారావులు జడ్పీటీసీలు దుంపా రమణమ్మ, వేమా శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు పిచ్చిరెడ్డి, మారెళ్ళ బంగారు బాబు, మహిళా నేతలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠీ

### - దౌర్జన్యాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలి

### - జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఇంకా మెరుగైన చర్యలు చేపట్టాలి



**సింగరాయకొండ, డిసెంబర్ 10,ప్రభాతవార్త**

జిల్లాలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు చోటు చేసుకోకుండా పటిష్ట నిఘా ఉంచాలని గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి అధికారులును ఆదేశించారు.లా అండ్ ఆర్డర్ పరిస్థితులు, కీలక కేసుల పురోగతి, గంజాయి రవాణా,విక్రయం నియంత్రణ,క్రైమ్ మేనేజ్‌మెంట్ వంటి పలు అంశాలపై గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి,జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజుతో కలిసి పోలీసు అధికారులతో బుధవారం సింగరాయకొండ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో నమోదైన కేసుల వివరాలను ఐజీ సమీక్షించి, వాటి ప్రస్తుత స్థితిగతులపై సమగ్రంగా ఆరాతీశారు. ఈ సందర్భంగా ఐ జి మాట్లాడు తూ నేర దర్యాప్తుల్లో వృత్తి నైపుణ్యం మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ముద్దాయిలను గుర్తించి అరెస్ట్ చేయాలన్నారు. ప్రజా భద్రతను అత్యంత ప్రాధాన్యతగా భావించి, కేసులు తగ్గించుటకు మరింత చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కీలక కేసుల విచారణను వేగవంతం చేసి,నిందితులకు చట్టపరమైన శిక్షలు విధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పట్టణాలు,గ్రామాల్లో శాంతిభద్రతల కోసంనిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. జిల్లాలో గంజాయి రవాణా,సరఫరా,నిల్వను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టి, పాత నేరస్థులు- రిపీటెడ్ అఫెండర్లపై నిఘా ఉంచి, పెట్టి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రమాద ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, స్పీడ్ చెకింగ్,వాహనతనిఖీలు,బారికేడ్లు, రిఫ్లెక్టివ్ డ్రమ్ములు ఏర్పాటుచేయాలని,డ్రంకన్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఐజీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌ను సందర్శించే బాధితులకు ధైర్యం, నమ్మకాన్ని కల్పించే విధంగా ప్రతి కేసును పోలీస్ అధికారులు, సిబ్బంది సున్నితంగా వ్యవహరించాలని ఐజీ సూచించారు.ఈ సమావేశంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు,దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ,కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, సిఐలు హాజరత్తయ్య, నాగరాజు, రామారావు, ప్రసాద్, రాజేష్ కుమార్ మరియు ఎస్సైలు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



**సీఎస్‌పురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని శీలంవారిపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు తల్లి మంగమ్మ దశదిన కర్మలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు రమేష్,జనసేన అధ్యక్షుడు జానపాటి రాజా,వరికూటి నాగరాజు,దొర తిరుపతయ్య,షేక్‌అబ్దుల్ టీడీపీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



**సీఎస్‌పురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. మండలంలోని శీలంవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందించే భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు .మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే విషయంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజన విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## కోటిసంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి ఇన్చార్జి నాగార్జున రెడ్డి



**గిద్దలూరు, డిసెంబరు 10 ప్రభాతవార్త**

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్సీపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి కుందూరునాగార్జునరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి సంతకాల ప్రజా ఉద్యమంతో కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసి నిరుపేదలకు వైద్యవిద్యను దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం చూస్తుందన్నారు.వైఎస్సార్సీపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 13 వ తేదీ ఈశ్వరి మహాదేవి ఆరాధన మహోత్సవం



**అద్దంకి, డిసెంబరు 10,ప్రభాతవార్త**

శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మనవరాలు జగన్మాత శ్రీ శ్రీశ్రీ ఈశ్వరి మహాదేవి236 ఆరాధన కార్యక్రమం 13వ తేదీ నిర్వహించనున్నట్లు తెలిపారు.గురుపూజ మహోత్సవ సందర్భం గా అద్దంకి కాకాని పాలెం గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయం వద్ద ఈశ్వరి మాత అమ్మవారికి ఉదయం 7 గంటల నుండి అష్టోత్తర అభిషేకం నిర్వహించి 11 గంటలకు తీర్థ ప్రసాదములు పంపిణీ చేయనున్నట్లు, ఈ కార్యక్రమానికి భక్తులు అందరూ హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని బాధ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థాన అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పొన్నపల్లి బ్రహ్మానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నుపల్లి శ్రీనివాసచారి,ఏలూరు వీర బ్రహ్మాచారి, జాగర్లమూడి శ్రీనివాసరావు, మిద్దెబోయిన ఆంజనేయరాజు, చోడ వెంకట సుబ్బారావు వున్నారు.

## మానవ హక్కులపై మహిళలకు అవగాహన కార్యక్రమం



**కొరిశపాడు, డిసెంబరు 10,ప్రభాతవార్త**

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం మేదరమెట్లలోని హెల్ప్ టి ఐ కార్యాలయంలో మహిళలకు అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న హెల్ప్ స్వచ్ఛంద సంస్థ పిడి బి.సాగర్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి 1948 డిసెంబర్ 10వ తారీఖున ప్రపంచ మానవ హక్కుల దినంగా ప్రకటించింది అన్నారు ఆనాటి నుంచి ప్రతి మనిషికి స్వేచ్ఛగా జీవించే హక్కు తన భావ ప్రకటన ను వ్యక్తం చేస్తూ స్వేచ్ఛగా జీవించటం హక్కుగా లభించింది అన్నారు అలాగే సమాజంలో ని మహిళలు ఎయిడ్స్ బాధితులు పిల్లల ఎలాంటి హింస లైంగిక దాడులు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు అలాగే మానవ అక్రమ రవాణాలు వెట్టి చాకిరీలు వంటి వి కూడా జరుగుకుండా చూస్తూ మానవ హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మేదరమెట్ల హెల్ప్ టిఐ మేనేజర్ బి దుర్గా,సురేంద్ర,ఔట్రీచ్ వర్కర్స్ ఆర్.కృష్ణవేణి, పి.దుర్గాభవాని, బి హర్షిత, పి.శ్రావణి, బి.మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## స్కబ్ టైపస్ విషపు పురుగు కుట్టి మృతి చెందిన నాగేంద్రమ్మకు పలువురు ఘన నివాళులు



**సంతనూతలపాడు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం రుద్రవరం గ్రామంలో స్క్రబ్ టైపస్ వైరస్ వ్యాధి వల్ల మృతి చెందిన గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ కోయ నాగేంద్రమ్మ మృతదేహాన్ని బుధవారం నాడు అధికారుల బృందం, వైద్య రెవెన్యూ పంచాయతీ బృందం, టీడీపీ నేతలు, గ్రామస్తులు సందర్శించి ఘన నివాళులర్పించారు. దీనిపై గ్రామస్తులు ఆందోళన చెందనవసరం లేదని దీనికి చికిత్స అందుబాటులో ఉందని తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి, ఎంపీడీవో డి.సురేష్‌బాబులు పేర్కొన్నారు. గ్రామీణులు వ్యవసాయ పనులు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తీవ్ర జ్వరంతో బాధపడే వారు తప్పనిసరిగా ఆసుపత్రికి వెళ్లాలని వారు కోరారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ముమ్మరంగా శానిటేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, రుద్రవరం గ్రామ అభివృద్ధి నాయకులు కూకట్ల శరత్‌బాబు, పంచాయతీ కార్యదర్శి మమత, వీఆర్వో ఎం.శ్రీనివాసులు, వైద్య బృందం, గ్రామ టీడీపీ నాయకులు మన్నం సుబ్బారావు, ఎస్.హరనాథ్, జి.శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షులు కాకర్ల చలపతిరావు తదితరులు పాల్గొన్నారు. నాగేంద్రమ్మ మృతికి పలువురు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమతమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రుద్రవరం గ్రామంలో స్క్రబ్ టైపస్ విషపు పురుగు వ్యాధితో మృతి చెందిన వార్డు మెంబర్ కోయ నాగేంద్రమ్మను ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని రుద్రవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ కూకట్ల శరత్‌బాబు ఈ సందర్భంగా సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్‌ను, స్థానిక ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డిలను కోరారు. రుద్రవరం గ్రామంలో 36 లక్షల రూపాయలు నిధులు ప్రభుత్వ హాస్పిటల్‌కు మంజూరు కావడం పట్ల ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ శరత్ బాబు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా గ్రామంలో ఉన్న హెచ్‌డబ్ల్యూపీసీ కేంద్రాన్ని ఊరు చివరకు మార్చాలని ఆయన కోరారు.

## వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రుద్రవరం గ్రామంలో ముమ్మర సర్వే



**సంతనూతలపాడు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం రుద్రవరం గ్రామంలో స్కబ్ టైపస్ విషపు పురుగు కుట్టి గ్రామానికి చెందిన కోయ నాగేంద్రమ్మ మృతి చెందడంతో బుధవారం నాడు గ్రామంలో జిల్లా మలేరియా అధికారి మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో ఒంగోలు రిమ్స్ వైద్య బృందం ముమ్మర సర్వే నిర్వహించారు. నాగేంద్రమ్మకు ఈ విషపు పురుగు పొలంలో కుట్టినదా, ఇంటి పరిసరాలలో కుట్టిందా తదితర సర్వే చేపట్టారు. వ్యాధి నిర్ధారణపై వైద్య బృందం సర్వే చేశారు. వ్యాధి గురించి సర్వే విశ్లేషణ చేపట్టారు. వైద్య బృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రత్యేక వైద్య బృందం ఈ సందర్భంగా విచ్చేశారు.


## వైభవంగా పందిళ్ళపల్లి అయ్యప్ప పడి సేవా మహోత్సవం



**చీరాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని పందిళ్ళపల్లి గ్రామంలో శ్రీ మణికంఠ సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిసేవ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. బుధవారం సందర్భంగా గ్రామంలోని అయ్యప్ప సామి దేవాలయంలో గుత్తి బాలానందం (గురుస్వామి), కొండపల్లి స్థానిక నిరంజన్, గౌరబత్తిని శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో పడి మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకం గా తెప్పించిన పుష్పాలతో పడిని సుందరంగా అలంకరణ చేసి పూజారి చంద్ర విశేష పూజలు నిర్వహించారు. యారాసు బసవేశ్వరరావు భక్త బృందంచే భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.మాలధరించిన అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని శరణు ఘోషలు మధ్య ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పరవశించారు. పారశెల్లి హరికృష్ణ ధర్మపత్ని ఉమాభారతి వారి కుమార్తెలు సుదీక్ష, మోక్షశ్రీ పూజా కార్యక్రమాలతో పాటు మాలధరించిన అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రొండా శ్రీనివాసరెడ్డి, గురుస్వామి, ఎడవల్లి కోటయ్య గురుస్వామి, పసుమర్తి ఆదినారాయణ,పేఉలి సురేంద్ర,కడెం జయశంకర్,మాచర్ల ప్రసాద్,మెట్ల శ్రీనివాసరావు, కోలా సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొండయ్య సిఫార్సుతో గ్రామీణ రోడ్లకు మహర్దశ



**చీరాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సిఫార్సుతో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టనుంది. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్లకు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య బుధవారం ధన్యవాదాలుతెలియజేశారు. వేటపాలెం- తిమ్మసముద్రం 3.21 కి.మీ రూ.1.77 కోట్లు, ఈపురుపాలెం గవినివారిపాలెం రోడ్డు హై పుల్లాయి పాలెం వయా వెదుళ్ళపల్లి 3.558 కి.మీ రూ.2.06 కోట్లు, దండుబాట రోడ్డు టు రంగప్ప నాయుడు వారిపాలెం వయా రాంపేరు 3.186 కి.మీ రూ.1.78 కోట్లు, జీబీసీ రోడ్డు టు గాంధీ నగర్ వయా చీరాల నగర్ కొత్తపాలెం 3.064 కి.మీ రూ.1.53 కోట్లు, స్వర్ణ రోడ్డు టు స్తంభాలరేవు రోడ్డు చీరాల నగర్- 2.569 కి.మీ రూ.1.41 కోట్లు, చెన్నకేశవస్వామి టెంపుల్ టు దండుబాట టు పాత చీరాల రోడ్డు 1.788 కి.మీ రూ.0.29 కోట్లు, వాడరేవు టు బుర్లవారిపాలెం వయా కీర్తివారిపాలెం 1.594 కి.మీ రూ.0.62 కోట్లు, ఏసోబు నగర్ టు బోయినవారిఆపలెం 1.0 కి.మీ రూ.0.28 కోట్లు మొత్తం 20 కి.మీ రహదారులకు రూ.10కోట్లు మంజూరు, గ్రామీణ రహదారుల అభివృద్ధిలో మరో ముందడుగు.

## సెయింట్ఆన్స్ విద్యార్థులకు ఎల్ఐసీ వారి ఉపకార వేతనాలు

**వేటపాలెం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

స్తానిక సెంటెన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎల్ఐసీ వారి ఉపకార వేతనాలు సాధించినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. ఇటీవల లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ వారు ప్రకటించిన జాతీయ స్థాయి స్కాలర్ ఇప్‌లను సెయింట్ ఆన్స్ విద్యార్థులు కైవసం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీషబాబు తెలిపారు. కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో మొదటి సంవత్సం చదువుతున్న విద్యార్థినీ దాక్షిణ్య,ఈసీఈ విభాగం నుండి ఆర్.గీతామాధురి, వి.పావని ప్రియలు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ స్కాలర్ షిప్ కింద సంవత్సరానికి రూ.30వేలు చొప్పున 4సంవత్సరాలు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌వారు అందజేస్తారని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో ఫస్ట్ ఇయర్ ఇన్‌చార్జి ఎస్.అమర్‌నాథ్‌బాబు,అధ్యాపకులు హరిణి,రాజేంద్రప్రసాద్ తదితరులు అభినందనలు తెలియజేశారు.



దావా సమన్లు
మహారాజశ్రీ కనిగిరి సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం 97/2020

బిట్వీన్
కందుకూరి శారద ప్రసాద్ ... వాది
మరియు
మంచికంటివెంకట రంగసుబ్బారాయుడు ... ప్రతివాది
టు
ప్రతివాది : మంచికంటి వెంకట రంగసుబ్బారాయుడు,
తండ్రి శ్రీనివాసరావు, వయస్సు 45 సంలు
అడ్రస్సు : బేస్తవారిపేట గ్రామం,బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై దావాలో మీరు ప్రతివాది అయి ఉన్నారు. పై దావాకు సంబంధించి శ్రీ కోర్టు వారి తరఫున మీకు అనేక సార్లు దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు Substitute Service ద్వారా మీకు సమన్లు/ నోటీసు నిమిత్తం "వార్త" ప్రకాశంజిల్లా ఎడిషన్ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు తే.22.12.2025కి వాయిదా వేసినారు. కావున మీరు తేది. 22.12.2025 ఉ.గం.10.30 నిలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని,మీ తరపు గౌ.న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. మీరు హాజరు కానియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును. (ఈ ప్రకటన శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము) వాయిదా తే.22.12.2025.

సం/ షేక్ రబ్బాని,
వాది తరఫున న్యాయవాది,
కనిగిరి, ప్రకాశం జిల్లా. 7386098550.

10-12Pg9_10-12Pg5.qxd 10/Dec/25 10:01 PM Page 1



# ఇండిగో సంక్షోభంపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం




## డిజిసిఎ తీరును తప్పుబట్టిన ధర్మాసనం

## తక్షణపరిహారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశం


**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఇండిగో ఎయిర్‌లైన్ సంక్షోభంపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, డిజిసిఎ తీరును తప్పుబట్టింది. విమానాల రద్దు, జాప్యాన్ని తీవ్రమైన సంక్షోభంగా పేర్కొన్న కోర్టు ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇండిగో విమానాల రద్దుతో ప్రభావితమైన ప్రయాణికులకు తక్షణ పరిహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వేలాదివిమానాలరద్దుతో ప్రభావితమైన ప్రయాణికులకు ఉపశమనం, రీఫండ్స్ కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఢిల్లీ హైకోర్టు బుధవారం విచారించింది. విమానాల రద్దుతో ప్రయాణికులకు అసౌకర్యం కలిగించడమే కాకుండా ఆర్థిక వ్యవస్థకు కూడా హాని కలిగించాయని కోర్టుపేర్కొంది. టికెట్ల ధరలను అడ్డగోలుగా ఇతర ఎయిర్‌లైన్స్ కంపెనీలు ఎలా పెంచుతాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ ధర్మాసనం ప్రశ్నించింది. ఎఫ్‌డిటిఎల్ నిబంధనల అమలులో జాప్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల దేశవ్యాప్తంగా రెండువేలకుపైగా విమానాలు రద్దు కావడంతో 40వేలకు మందికిపైగా ప్రయాణికులు చిక్కుకుపోయారని ధర్మాసనం పేర్కొంది. ప్రయాణికుల భద్రతలో రాజీపడకూడదని పైలట్ అలసట ప్రమాదాన్ని పెంచుతుందని, నియంత్రణ సంస్థలు ముందస్తు చర్యలు తీసుకొని ఉండాల్సిందని కోర్టు వ్యాఖ్యానించింది. ఇండిగో విమానాల రద్దు తర్వాత ఇతర ఎయిర్‌లైన్ కంపెనీలు చార్జీలను 40వేలకుపైగా పెంచడంపై కోర్టు అసంతృప్తిని వ్యక్తంచేసింది. నాలుగు, ఐదువేలకు లభించే విమాన టికెట్ల ధరలు ఇప్పుడు పెరిగాయని ఈ ఛార్జీలు 39వేల వరకు ఎలా పెరుగుతాయని కోర్టు ప్రశ్నించింది. ప్రస్తుత డిజిసిఎ మార్గదర్శకాలు, భారత ఎయిర్‌లైన్స్ చట్టం ప్రకారం ప్రభావితమైన ప్రయాణికు లందరికీ పూర్తి పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. విమానాల రద్దుకు సంబంధించి మాత్రమే కాకుండా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. డిజిసిఎ తరఫు న్యాయవాదులు ఈ విషయంలో ఇండిగోకు నోటీసులు జారీచేశారని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇండిగో సంస్థ తప్పుకు క్షమాపణలు చెప్పిందని పరిస్థితిని సరిదిద్దుతామని హామీ ఇచ్చిందని కేంద్రం పేర్కొంది. ఈ కేసు తుదిపరి విచారణ జనవరి 22న జరుగుతుందనితెలిపింది. ప్రస్తుతం ఇండిగో గురించి ఏమీ చెప్పలేమని పరిహారం విషయంలో ఆదేశాలు పాటించాలని చెప్పింది. కమిటీ దర్యాప్తు జనవరి 22 నాటికి పూర్తయితే నివేదికను సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఇండిగో తరఫున సందీప్ సేథి విచారణకు హాజరయ్యారు. ఫ్లయిట్ రోస్టర్ కారణంగా పరిస్థితి తలెత్తలేదని చాలా కారణాలున్నాయని తెలిపారు.

డిసెంబర్ 5న సంక్షోభం సాంకేతిక లోపంతో సహా అనేక కారణాలతో ఈ పరిస్థితి ఎదురైందని చెప్పగా, ప్రస్తుతం 90శాతం సామర్థ్యంతో విమానాలు నడుస్తున్నాయని సేథీ కోర్టుకు తెలిపారు. ఈ అంశంపై విచారణ జరుగుతుందని, విమానాల సేవలను తిరిగి ప్రారంభం కావడం సంతోషమేనన్న కోర్టు వారం పాటు ఇబ్బందులు పడ్డ ప్రయాణీకుల గురించి ఆలోచించాలని పరిహారం చెల్లించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని తాము ఇంకా ఆదేశాలు గురించి ప్రస్తావించలేదని కానీ, పరిహారం చెల్లింపు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఇండిగోను ఆదేశించింది.



# అమెరికన్ల ఓట్లకోసం రూటుమార్చిన ట్రంప్!

**పెన్సిల్వేనియా, డిసెంబరు 10:** అంతర్జాతీయంగా తీవ్రమైన టారిఫ్‌యుద్ధాలు, వివాదాస్పద వ్యాఖ్యలతో నిత్యం వార్తల్లో ఉండే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు సొంత దేశ ప్రజల సమస్యలపై దృష్టి సారించారు. అమెరికాలో అధిక ధరలు, పెరుగుతున్న జీవన వ్యయం ఓటర్లను తీవ్రంగా వేధిస్తుండటంతో, ఆయన తన వ్యూహాన్ని మార్చుకున్నారు. మంగళవారం కీలకమైన స్వింగ్ స్టేట్ అయిన పెన్సిల్వేనియాలో తక్కువ ధరలు, ఎక్కువ జీతాలు అనే నినాదంతో భారీర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ట్రంప్ మాట్లాడుతూ ధరల తగ్గింపుపై కొత్త హామీలు ఇవ్వకుండా తన హయాంలో పెట్రోల్ ధరలు తగ్గాయని, ట్రిలియన్ల కొద్దీ పెట్టుబడులు వచ్చాయని, ఉద్యోగాలు సృష్టించామని పాత విషయాలనే మళ్ళీ ప్రస్తావించారు. తన ప్రసంగంలో మాజీఅధ్యక్షుడు జో బైడెన్‌ను, డెమొక్రాట్లను తీవ్రంగా విమర్శించారు. అయితే, కొన్ని రోజుల క్రితం అందుబాటు ధరలు అనేది డెమొక్రాట్ల కుంభకోణం అని వ్యాఖ్యానించిన ట్రంప్, ఇప్పుడు అమెరికాను మళ్లీ చౌకగా మారుద్దాం అని నినదించడం గమనార్హం. వచ్చే ఏడాది ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రిపబ్లికన్ పార్టీలో ఆందోళన కనిపిస్తోంది. ఇటీవలి కొన్ని ఎన్నికల్లో అఫర్డబిలిటీ నినాదంతో డెమొక్రాట్లు పుంజుకోవడం, పలు సర్వేలలో ట్రంప్ పనితీరుపై వ్యతిరేకత వ్యక్తమవుతుండటం ఈ మార్పుకు కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. హౌస్‌లో రిపబ్లికన్లకు స్వల్ప మెజారిటీ మాత్రమే ఉండటంతో, ప్రజల ఆర్థిక సమస్యలపై దృష్టి పెట్టకపోతే నష్టం తప్పదని సొంత పార్టీ నేతలే హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు ట్రంప్ కొన్ని కొత్త హామీలు ఇచ్చారు. టారిఫ్ డివిడెండ్ చెక్ కింద చాలామంది అమెరికన్లకు 2,000 డాలర్లు చెల్లిస్తామని, కొత్తగా పుట్టిన పిల్లల కోసం 1,000 డాలర్లతో ట్రంప్ అకౌంట్ ప్రారంభిస్తామని ప్రకటించారు. టారిఫ్ యుద్ధం వల్ల నష్టపోయిన రైతులకు 12 బిలియన్ డాలర్లు పంపిణీ చేస్తామని తెలిపారు.



# రాహుల్‌జర్మనీ పర్యటనపై బిజెపి విమర్శలకు ప్రియాంక కౌంటర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిసెంబరు 15వ తేదీ నుంచి జర్మనీలో పర్యటించనున్న క్రమంలో బిజెపి నేతలు విమర్శల దాడి షురూచేసారు. రాహుల్ గాంధీ లీడర్ ఆఫ్ పర్యటన్ అయినట్లు బిజెపి ఆరోపించింది. ఆ వ్యాఖ్యలకు ఇవాళ రాహుల్ గాంధీ సోదరి ప్రియాంకా గాంధీ కౌంటర్‌ఇచ్చారు. ప్రతిపక్ష నేత గురించి ఎందుకు అడుగుతున్నారని, ప్రధాని మోడీ తన సగంపనిదినాలను దేశంబయటే గుడుపుతున్నట్లు ప్రియాంకా ఆరోపించారు. డిసెంబరు 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాహుల్ గాంధీ జర్మనీలో భారతీయులతో భేటీకానున్నారు. జర్మనీ మంత్రుల్ని కూడా ఆయన కలవనున్నారు. రాహుల్ ఈజ్ ఎల్‌వోపీ అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ అని బిజెపి పేర్కొన్నది. విదేశీ నాయకుడు తన నచ్చిన అంశాన్ని చేస్తున్నారని, విదేశీ టూరుకు వెళ్తున్నారని, శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబరు 19వ తేదీ వరకు ఉన్నాయని, కానీ రాహుల్ గాంధీ మాత్రం డిసెంబరు 15 నుంచి 20 వరకు జర్మనీకి వెళ్తున్నట్లు బిజెపి ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల సమయంలోనూ రాహుల్ విదేశాల్లో ఉన్నారని, జంగిల్ సఫారీ చేసినట్లు ఆరోపించారు. రాహుల్ గాంధీపై వస్తున్న విమర్శల గురించి అడిగిన సమయంలో ప్రియాంకాగాంధీ స్పందించారు. దేశం బయటే తన సగందినాలను ప్రధాని మోడీ గడిపేస్తున్నారని, మరి ప్రతిపక్ష నేతపై ఎందుకు ప్రశ్నలు వేస్తున్నారని ప్రియాంకా అన్నారు.



# సౌదీని ముంచెత్తిన వరదలు

## జనజీవనం అస్తవ్యస్తం

**జెడ్డా, డిసెంబరు 10:** సౌదీ అరేబియా అనగానే మక్కా, మదీనా, ఎడారి చిత్రాలే కళ్ల ముందు కదలాడుతాయి. కానీ, ప్రస్తుతం అక్కడ వాతావరణ పరిస్థితులు మారుతున్నాయి. భారీ వర్షాల కారణంగా వరదలు పోటెత్తుతున్నాయి. ఎడారి దేశాన్ని వరదలు ముంచెత్తాయి. సౌదీలోని మదీనా, జెడ్డా, మక్కా తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. ఈవర్షానికి ఆకస్మిక వరదలు సంభవించాయి. దీంతో జనజీవనం స్తంభించింది. జెడ్డాలో కురిసిన కుంభవృష్టికి నగరం మొత్తం అతలాకుతలమైంది. కుండపోత వర్షాల తర్వాత నగరాన్ని వరదలు ముంచెత్తాయి. రోడ్లు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ట్రాఫిక్ స్తంభించడంతో ప్రజా రవాణానిలిచిపోయింది. దీంతో అధికారులు నగరంలో రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు సౌదీ మీడియా నివేదించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. వరదలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌అవుతున్నాయి. సౌదీలోని మక్కా, మదీనా ముస్లింలకు పవిత్రమైన స్థలాలు. హజ్, ఉమ్రా యాత్ర కోసం ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ముస్లింలు ఆయా నగరాలకు చేరుకుంటారు.

# హెచ్1బి వీసా అపాయింట్‌మెంట్ల వాయిదా!




**వాషింగ్టన్, డిసెంబరు 10:** అమెరికా వెళ్లాలనుకునే భారతీయ హెచ్1బీ వీసా దరఖాస్తుదారులకు ఊహించని అడ్డంకి ఎదురైంది. అమెరికా ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సోషల్ మీడియా తనిఖీల విధానం కారణంగా, భారత్‌లో అనేక వీసా అపాయింట్‌మెంట్లు వచ్చే ఏడాదికి వాయిదా పడ్డాయి. ఈ మార్పులపై భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం రాత్రి దరఖాస్తుదారులకు కీలక సూచనలు జారీ చేసింది. వీసా అపాయింట్‌మెంట్ తేదీ మార్చబడినట్లు మీకు ఈమెయిల్ వచ్చి ఉంటే, కొత్త తేదీలో మాత్రమే హాజరు కావాలని రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. ఒకవేళ ఎవరైనా పాత తేదీలో ఇంటర్వ్యూ కోసం వస్తే, వారిని కాన్సులేట్‌లోకి అనుమతించబోమని హెచ్చరించింది. డిసెంబర్ మధ్య నుంచి చివరి వరకు జరగాల్సిన అనేక ఇంటర్వ్యూలు వచ్చే ఏడాది మార్చి నెలకు మార్చబడ్డాయి. కొత్త నిబంధనల ప్రకారం హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ప్రొఫైల్స్ ప్రైవసీ సెట్టింగులను పబ్లిక్‌గా మార్చుకోవాల్సి ఉంటుంది. ఈ నెల 15 నుంచి అధికారులు వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను సమీక్షించి, జాతీయ భద్రతకు ముప్పు కలిగించే వారిని గుర్తిస్తారు. "ప్రతి వీసా మంజూరు ప్రక్రియ ఒక జాతీయ భద్రతా నిర్ణయంచి" అని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది. ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెచ్1బీ వీసా ప్రోగ్రామ్‌పై నిఘా పెరిగింది. నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులకు ప్రాథమిక మార్గమైన ఈ వీసాపై ఇప్పటికే అనేక ఆంక్షలు విధించారు. గతంలో హెచ్1బీ వీసాలపై 100,000 డాలర్ల రుసుము విధించడం, 19 దేశాల నుంచి గ్రీన్ కార్డ్ దరఖాస్తులను నిలిపివేయడం వంటి చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే.

# 100 కోట్లమంది చిన్నారులపై లైంగిక వేధింపులు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రపంచవ్యాప్తంగా 2023 సంవత్సరంలో 15 యేళ్ల వయసు దాటిన వంద కోట్ల మందికిపైగా చిన్నారులు లైంగిక వేధింపులకు గురైనట్లు ద లాన్సెట్ జర్నల్ తన నివేదికలో పేర్కొన్నది. ఇక సుమారు 60 కోట్ల మంది అమ్మాయిలు తమ రహస్య భాగస్వామి చేతిలో హింసకు గురైనట్లు ద లాన్సెట్ జర్నల్ తన రిపోర్టులో వెల్లడించింది. రహస్య భాగస్వామి హింస, లైంగిక వేధింపుల కేసులు ఎక్కువగా ఆఫ్రికా, దక్షిణాసియా దేశాల్లో నమోదు అవుతున్నట్లు గుర్తించారు. ఈ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యల ఆధారంగాకూడా నిర్ధారణకువచ్చారు. ఆఖండాల్లో ఎక్కువ హెచ్ఐవితో పాటు ఇతర దీర్ఘకాలిక వ్యాధులు నమోదు అవుతున్నట్లు పరిశోధకులు వెల్లడించారు. 15 యేళ్ల దాటిన మహిళలపై ఇండియాలో రహస్య భాగస్వాముల హింస సుమారు 23 శాతం ఉన్నట్లు తేల్చారు. 15 ఏళ్ల దాటిన సుమారు 30 శాతం మంది మహిళలు, 13 శాతం మంది పురుషులు తమ చిన్నతనంలో లైంగిక వేధింపులకు గురైనట్లు స్టడీలో తెలిపారు. గ్లోబల్ బర్డన్ ఆఫ్ డిసీజెస్( జిబిడి) స్టడీ 2023 నివేదికలో ఉన్న డేటా ఆధారంగా పరిశోధకులు ఈ అంచనా వేశారు. రహస్య భాగస్వామి వల్ల కలిగిన వేధింపులతో ఎక్కువ శాతం మంది డిప్రెషన్‌కు లోనవుతున్నట్లు గుర్తించారు. చిన్నతనంలో లైంగిక వేధింపులకు గురైనవారిలో మానసిక ఆరోగ్యం దెబ్బతింటున్నదని నివేదికలో తెలిపారు.

# తన ప్రెస్ సెక్రటరీ అందాలను ప్రశంసించిన ట్రంప్



**పెన్సిల్వేనియా, డిసెంబరు 10:** వైట్‌హౌజ్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లివిట్ అందానికి మళ్లీ ఫిదా అయ్యారు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్. తాజాగా పెన్సిల్వేనియాలో జరిగిన ఓ సభలో ప్రసంగిస్తూ కరోలిన్ అందాన్ని తెగ పొగిడేశారు. 79 ఏళ్ల ట్రంప్ మాట్లాడుతూ 28 ఏళ్ల కరోలిన్ పెదవుల్ని మెషీన్‌గన్‌తో పోల్చేశారు. ఆర్థిక ఎజెండా గురించి సభలో ప్రసంగిస్తూ అకస్మాత్తుగా తన స్పీచ్‌ను మార్చేశారు. ఈ సభకు వైట్‌హౌజ్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ కూడా వచ్చిందని ట్రంప్ తన అభిమానుల్ని ఉత్తేజపరిచారు. ఆ జోరులోనే కరోలిన్ అందాన్ని ఆకాశానికెత్తేశారు. మన సూపర్‌స్టార్ కూడా ఈ మీటింగ్‌కు వచ్చిందని, నిజంగా ఆమె గ్రేట్ కదా అంటూ పబ్లిక్‌ను ఉద్దేశించి ట్రంప్ అన్నారు. గతంలోనూ కరోలిన్ అందాలను పొగిడిన ట్రంప్ ఈసారి కూడా తనదైన స్టయిల్‌లో పంచ్‌లు వేశారు. ఆమె భౌతిక అందాన్ని తెగ కీర్తించారు. టీవీ ఛానళ్లకు వెళ్లినప్పుడు కరోలిన్ తన వాదనలతో ప్రేక్షకుల్ని కట్టిపడేస్తుందని, ఆమె అందమైన ముఖం, ఆమె అందమైన పెదవులు మెషీన్‌గన్‌లా ఉన్నాయని ట్రంప్ అన్నారు. కరోలిన్ నిర్భయంగా వాదిస్తుందని, ఎందుకంటే మన విధానాలను ఆమె సూటిగా చెప్పేస్తుందన్నారు. ఆగస్టులో న్యూస్‌మ్యాక్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోకూడా కరోలిన్ బ్యూటీపై టెప్టింగ్ రీతిలో ట్రంప్ మాట్లాడేశారు. అదే ఆ ముఖం.. ఆదే ఆ బ్రెయిన్ అవే ఆ పెదవులు వాటి కదలికలు అవి మెషీన్‌గన్‌లా కదులుతాయని ట్రంప్ ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇంతకన్నా ఉత్తమ ప్రెస్ సెక్రటరీ ఇంకెవరికి ఉంటుందని తెలిపారు. ట్రంప్ మొదటి పాలన సమయంలో అసిస్టెంట్ ప్రెస్ సెక్రటరీగా 2019 నుంచి 2021 వరకు లివియట్ పనిచేశారు. న్యూహ్యాంప్‌షైర్‌కు చెందిన ఆమె రియల్ ఎస్టేట్ డెవలపర్ నికోలస్ రిక్కోను పెళ్లాడింది. ఎన్నికల్లో ఓడిన ఆమె మళ్లీ జనవరిలో వైట్‌హౌజ్‌లో ప్రెస్ కార్యదర్శిగా చేరింది.

# ఓట్ల ప్రత్యేక సవరణ జరగాల్సిందే

## మోడీ ఇవిఎంలను కాదు దేశ ప్రజల మనసులు హ్యాక్ చేసారు: ఎంపి కంగనా రనౌత్



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హ్యాక్ చేస్తోంది ఇవిఎంలను కాదు దేశ ప్రజల హృదయాలను అంటూ బిజెపి ఎంపీ, ప్రముఖ నటి కంగనా రనౌత్ లోక్‌సభలో వ్యాఖ్యానించారు. బుధవారం ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆమె, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను గట్టిగా సమర్థించారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఓట్ల దొంగతనం ఆరోపణలను నిరాధారమైన ప్రచారంగా కొట్టిపారేశారు. ఈ ప్రక్రియ దేశ భద్రతకు, మహిళల ఆత్మగౌరవానికి ఎంతో కీలకమని ఆమె ఉద్ఘాటించారు. గత ఏడాది కాలంగా పార్లమెంటులో తన అనుభవాలు చాలా బాధ కలిగించాయని కంగనా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష సభ్యులు మమ్మల్ని ప్రతిరోజూ బెదిరిస్తున్నారు, భయపెడుతున్నారు. మేమిక్కడ నేర్చుకోవడానికి, దేశానికి సేవ చేయడానికి వస్తే, వారు సభను ముందుకు సాగనివ్వడం లేదని ఆమె ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగానే సభా కార్యకలాపాలను అడ్డుకుంటున్నాయని విమర్శించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కంగనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రాహుల్ గాంధీ ఏదో పెద్ద రహస్యం బయటపెడతారని ఆశించాను. కానీ మళ్లీ అదే విదేశీ మహిళ ఫొటోను 22 సార్లు ఓటర్ ఐడీలో వాడారంటూ పాత ఆరోపణే చేశారు. కానీ ఆ మహిళ అసలు భారత్‌కే రాలేదని స్వయంగా స్పష్టం చేసింది. ఆ మహిళకు ఈ సభ తరఫున నేను క్షమాపణ చెబుతున్నానని అన్నారు. ప్రతిపక్షాలు తన ఫొటోలను ప్రదర్శించి తనను అవమానించారని, ఇది మహిళల గౌరవానికి భంగం కలిగించడమేనని ఆమె మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం బేటీ బచావో, బేటీ పఢావో వంటి పథకాలతో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని గుర్తుచేశారు. పేపర్ బ్యాలెట్ కావాలంటున్న కాంగ్రెస్‌కు కంగనా చరిత్రను గుర్తుచేశారు. ఇందిరా గాంధీ వర్సెస్ రాజ్‌నారాయణ్ కేసును గుర్తుచేసుకోవాలి. ఆ కేసులో ఇందిర అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో ఒక్క రాత్రిలో పదవిని ఖాళీ చేయాల్సి వచ్చింది. ఇప్పుడు పేపర్ బ్యాలెట్ కావాలంటున్న వారు ఆ చరిత్రను మరిచిపోయినట్లున్నారని చురకలంటించారు. గాంధీ కుటుంబంపై కంగనా తన దాడిని కొనసాగించారు. ప్రియాంకా గాంధీజీ, ప్రజలు కొన్నిసార్లు ఇతరుల దయపై ఆధారపడవచ్చు. కానీ ఈ దేశ చట్టాలు రాజకీయ కుటుంబాలను కాపాడటానికి కాదు. సోనియా గాంధీకి పౌరసత్వం లేకుండానే 1983 నుంచి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇది రికార్డుల్లో ఉంది. ఇదేనా ప్రజాస్వామ్యమని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఓటర్ల జాబితా సవరణను ఒక శుద్ధీకరణ ప్రక్రియగా అభివర్ణించిన కంగనా, బీహార్ ఉదాహరణను ప్రస్తావించారు. బీహార్‌లో 60 లక్షలకు పైగా వలసదారులు, అనుమానాస్పద ఓట్లను తొలగించారు. ఆ తర్వాత అక్కడ 67 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ప్రక్షాళన దేశవ్యాప్తంగా జరగాలని స్పష్టం చేశారు. చివరగా, ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానాన్ని దేశంలో తప్పనిసరిగా ప్రవేశపెట్టాలని ఆమె గట్టిగా డిమాండ్ చేశారు.

# కేన్సర్ చికిత్సలో సరికొత్త అద్భుతం

## వెలుగులు విరజిమ్మే గ్లోక్యాస్ 9 ప్రోటీన్ అన్వేషణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** జన్యు సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ చికిత్సలో సరికొత్త ఆశలు రేకెత్తిస్తూ భారత శాస్త్రవేత్తలు ఒక అద్భుత ఆవిష్కరణ చేశారు. జన్యు సవరణ జీన్ ఎడిటింగ్ చేస్తున్నప్పుడు వెలుగును విరజిమ్మే గ్లోక్యాస్9 అనే ఒక ప్రత్యేక క్రిస్పర్ ప్రోటీన్‌ను అభివృద్ధి చేశారు. కోల్‌కతాలోని బోస్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు ఈ ఘనత సాధించినట్లు కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. సాధారణంగా క్రిస్పర్‌క్యాస్9 టెక్నాలజీ ద్వారా డిఎన్ఎను కత్తిరించి, సరిచేయడం సాధ్యమే. కానీ, ఈ ప్రక్రియను జీవించి ఉన్న కణాల్లో ప్రత్యక్షంగా చూడటం ఇప్పటివరకు సాధ్యపడలేదు. కణాలను నాశనం చేస్తేనే ఆ ప్రక్రియను గమనించగలిగేవారు. ఈ సమస్యను అధిగమించేందుకు బోస్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ బసుదేబ్ మాజి నేతృత్వంలోని బృందం గ్లోక్యాస్9ను రూపొందించింది. సముద్ర గర్భంలోని రొయ్యల ప్రొటీన్ల నుంచి సేకరించిన నానోలూసిఫెరేజ్ అనే ఎంజైమ్‌ను క్యాస్9తో కలపడం ద్వారా దీనిని సృష్టించారు. జన్యు సవరణ సమయంలో ఈ ప్రొటీన్ మిణుకుమిణుకుమంటూ వెలుగును వెదజల్లుతుంది. ఈ కొత్త ప్రొటీన్ సాయంతో, కణాలకు హాని కలగకుండానే జన్యు సవరణ ప్రక్రియను శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా పర్యవేక్షించవచ్చు. అంతేకాకుండా, సాధారణ క్యాస్9 ఎంజైమ్‌తో పోలిస్తే గ్లోక్యాస్9 అధిక ఉష్ణోగ్రతల వద్ద కూడా స్థిరంగా పనిచేస్తుందని పరిశోధకులు గుర్తించారు. ఇది జన్యు చికిత్సల విజయవంతానికి ఎంతో కీలకం. ముఖ్యంగా సికిల్ సెల్ ఎనీమియా, కండరాల క్షీణత వంటి వ్యాధులకు కారణమైన జన్యు లోపాలను సరిచేసే హెచ్‌డిఆర్ (హోమోలజీ డైరెక్టెడ్ రిపేర్) ప్రక్రియ కచ్చితత్వాన్ని ఇది గణనీయంగా పెంచుతుంది. ఈ పరిశోధన వివరాలు ఆంగేవాంటె కెమీ ఇంటర్నేషనల్ ఎడిషన్ అనే అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈ టెక్నాలజీని మొక్కలపై కూడా ప్రయోగించవచ్చని, పంటల అభివృద్ధిలో సురక్షితమైన మార్పులకు ఇది దోహదపడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

# సంక్షిప్తంగా..

## రైలు టికెట్లు మన దేశంలోనే తక్కువ: అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** అభివృద్ధి చెందిన దేశాలు, పొరుగుదేశాలతో పోలిస్తే భారత్‌లోనే రైలు టికెట్ ధరలు తక్కువగా ఉన్నాయని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. వీటి ధరలు తక్కువగా ఉంచేందుకు గతేడాది రూ.60 వేల కోట్లు సబ్సిడీ అందించామన్నారు. వయోవృద్ధులకు రైలు టికెట్ రాయితీని పునరుద్ధరించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? అని కాంగ్రెస్ ఎంపి ఎంకె విష్ణుప్రసాద్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రైల్వేమంత్రి ఈ సమాధానమిచ్చారు. పొరుగు దేశాలతో పోలిస్తే మనదగ్గర రైలు టికెట్ ధరలు చాలా అందుబాటులో ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాల ధరల్లో ఇవి అయిదు నుంచి పదిశాతం మాత్రమే. గతేడాది దాదాపు రూ.60వేల కోట్లు రాయితీల కోసం అందించాం. తద్వారా ప్రయాణికుల టికెట్ ధరలు అందుబాటులో ఉన్నాయి అని రైల్వే మంత్రి వివరణ ఇచ్చారు.

## వీర్‌సావర్కర్ అవార్డు తిరస్కరించిన శశిథరూర్!



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్ వీర్ సావర్కర్ పేరిట ఏర్పాటు చేసిన అవార్డును తిరస్కరించారు. ఓ ఎన్జీవో సంస్థ ప్రకటించిన ఈ పురస్కారాన్ని స్వీకరించేందుకు ఆయన నిరాకరించారు. హైరేంజ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (హెచ్‌ఆర్‌డీఎస్) అనే ఎన్జీవో వీర్ సావర్కర్ ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ అవార్డు 2025ను ఏర్పాటు చేసింది. తొలి పురస్కారానికి థరూర్‌ను ఎంపిక చేసినట్లు ప్రకటించింది. అయితే, ఈ విషయంపై థరూర్ స్పందిస్తూ అవార్డు స్వరూపం, దానిని అందిస్తున్న సంస్థ లేదా ఇతర వివరాలపై ఎలాంటి స్పష్టత లేదని తెలిపారు. అందువల్ల, కార్యక్రమానికి హాజరయ్యే లేదా అవార్డును స్వీకరించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. తన అనుమతి లేకుండా తన పేరును ప్రకటించడం నిర్వాహకుల బాధ్యతారాహిత్యమని ఆయన విమర్శించారు. ఈ అవార్డు గురించి తనకు నిన్న కేరళలో ఉండగా మీడియా ద్వారానే తెలిసిందని అన్నారు.

## హలసూరు ఆలయంలో ఇకపై వివాహాలు బంద్!

**బెంగళూరు, డిసెంబరు 10:** వివాహ క్రతువుతో వేల జంటలను కలిపిన బెంగళూరులోని ఓ ప్రముఖ ఆలయం సంచలన నిర్ణయం తీసుకుంది. ఆలయంలో ఇకపై వివాహాలు చేయకూడదని అధికారులు, అర్చకులు నిర్ణయించారు. వివాహం చేసుకున్న జంటలు కొన్ని రోజులకే విడాకులు తీసుకోవడం, తప్పుడు పత్రాలతో పెళ్లి చేసుకోవడం వల్ల కోర్టుల్లో కేసులు ఇటీవల కాలంలో పెరుగుతున్నాయని చెప్పారు. దీంతో వారి వివాహం జరిపించిన అర్చకులు విచారణ కోసం కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోయారు. ఆలయంలో నిత్య పూజల కన్నా కోర్టులకు వెళ్లడమే ఎక్కువవుతోందని అర్చకులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలోనే ఇకపై పెళ్లిళ్లు జరపకూడదని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

## లీజుకు తీసుకున్న గనిలో రూ.50 లక్షల వజ్రం లభ్యం

**భోపాల్, డిసెంబరు 10:** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఇద్దరు స్నేహితుల తలరాతను ఓ వజ్రం రాత్రికి రాత్రే మార్చేసింది. మధ్యప్రదేశ్‌లోని పన్నా జిల్లాలో వారు లీజుకు తీసుకున్న గనిలో జరిపిన తవ్వకాల్లో ఏకంగా రూ.50 లక్షల విలువైన వజ్రం లభించింది. ఈ అదృష్టం సతీశ్ ఖాతిక్ (24), సాజిద్ మొహమ్మద్ (23) అనే యువకులను వరించింది. పన్నాలోని రాణిగంజ్‌కు చెందిన సతీశ్ మాంసం దుకాణం నడుపుతుండగా, సాజిద్ పండ్ల వ్యాపారం చేస్తున్నాడు. సుమారు 20 రోజుల క్రితం ఓ చిన్న గనిని లీజుకు తీసుకుని తవ్వకాలు ప్రారంభించారు. తవ్వకాలు చేస్తుండగా ఓ మెరిసేరాయి వారి కంటపడింది. దానిని వెంటనే స్థానిక డైమండ్ అధికారికి అప్పగించారు. అధికారులు దాన్ని పరిశీలించి, అది 15.34 క్యారెట్ల నాణ్యమైన వజ్రమని నిర్ధారించారు. మార్కెట్‌లో దీని విలువ రూ.50 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు.

## లిథువేనియాలో నేషనల్ ఎమర్జెన్సీ తెచ్చిన బెలూన్లు

**విలినియస్, డిసెంబరు10:** బెలారస్ ప్రయోగిస్తున్న వాతావరణ బెలూన్ల వల్ల లిథువేనియాలో నేషనల్ ఎమర్జెన్సీ ప్రకటించింది. ఇందులో భాగంగా పోలీసులు, భద్రతా బలగాలతో పాటు సైన్యం కూడా సరిహద్దు ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తుందని ఆ దేశాధ్యక్షుడు తెలిపారు. ఈ సమయంలో పార్లమెంట్ నుంచి వచ్చే అదనపు హక్కుల ద్వారా సైన్యం అనుమానాస్పద ప్రదేశాల్లో సోదాలు నిర్వహించడం, నిబంధనలు ఉల్లంఘించిన వారిని అదుపులోకి తీసుకోవడం వంటి చర్యలు చేపడుతుంది. పౌరులపై దీని ప్రభావం పరిమితంగా ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఇరుదేశాల సరిహద్దు ఉద్రిక్తతలపై చర్చలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు లిథువేనియా అధ్యక్షుడు గిటానస్ ప్రకటించారు. బెలూన్లతో తమపై బెలారస్ చేస్తున్న హైబ్రిడ్ దాడిని ఎదుర్కోవడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని ఇంగా రుగినియెక్ పేర్కొన్నారు.




# కాంగ్రెస్ కుటుంబాలే ఆ పార్టీని దెబ్బ తీశాయి

## - నెహ్రూ పై మోడీ చేసిన వ్యాఖ్యలను ఖండించిన మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్

**తిరుపతి హెల్త్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** మోడీ ప్రధాని అయిన వెంటనే, తాను అహ్మదాబాద్‌లో ఆయన గురించి అడిగానని, మోడీ చదివింది నాలుగవ తరగతి మాత్రమే అని ఆయనకు చరిత్ర తెలియదని, ఎవరో రాసిచ్చిన స్క్రిప్టును చదువుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఏ పార్టీ దెబ్బతీలేదని, కాంగ్రెస్ పార్టీలోని కొన్ని కుటుంబాలు దెబ్బతీశాయని బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి చింతామోహన్ అన్నారు. జనగణమన గీతాన్ని జాతీయగీతం చేసింది మహాత్మా గాంధీ ఆలోచనని, 1928లో కలకత్తాలో ఏఐసీసీ సభా వేదికపై మహాత్మా గాంధీ వున్నారని రవీంద్రనాథ్ ఠాగూర్ సభ వేదికపై కొచ్చి జనగణమన గీతం పాడారని, విన్న గాంధీ మదనపల్లెకు వెళ్లి, బీటీ కాలేజీలో ప్రిన్సిపల్‌గా ఉన్న బీసెంట్ అనే ఆయనను కలవమని చెప్పారని, గాంధీ సూచన మేరకు రవీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లె బిటి కాలేజీకి వచ్చి, అనిబిసెంట్ ను కలిసి, నాలుగు రోజులు అక్కడే ఉండి, జనగణమన గీతానికి లయ, ప్రాస కూర్పు నేర్చుకున్నారని చెప్పారు. మోడీ నెహ్రు పై చేసిన విమర్శలను రాజకీయ విమర్శలుగా చింతామోహన్ పేర్కొన్నారు. నెహ్రూ చనిపోయి అరవై సంవత్సరాలు కావస్తున్న ఇప్పుడు విమర్శించడమేంటని ప్రశ్నించారు. 1982 - 83లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, పివిఆర్ కె ప్రసాద్ ఈవోగా ఉన్నప్పుడు, 25 రూపాయలతో దర్శనం మొదలు పెట్టామని, వరాహస్వామి గుడి దగ్గర నుంచి, చిన్న క్యూ లైన్ ద్వారా భక్తులను అనుమతించే వాళ్ళమని, టిటిడి ప్రతిష్టతను పెంచింది స్థానికులు, కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. స్థానికుల పట్ల టీటీడీ చిన్న చూపు చూస్తోందని, కోటీశ్వరులకు విఐపి దర్శనం ఇస్తున్నారన్నారు. బిజెపి, టిడిపికి, దర్శనప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. వైకుంఠ ఏకాదశికి కాంగ్రెస్ పార్టీ తిరుపతి స్థానికులకు ప్రత్యేక దర్శనం ఇచ్చామని, కూటమి ప్రభుత్వంలో ఇవ్వడం లేదన్నారు. ఈ మధ్యకాలంలో న్యాయస్థానాలు ఇస్తున్న జడ్జిమెంట్లు సరిగ్గా లేవని ముఖ్యమంత్రికి ఒక రూలు? బతకలేని బడిపంతులకు మరో రూలా వుంది అన్నారు. రాజశేఖర్ రెడ్డిని మంత్రిని, ముఖ్యమంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీయే. రాజశేఖర్ రెడ్డి సొంత తమ్ముడు వివేకానంద రెడ్డిని యంపీని, మంత్రిని చేసింది కూడా కాంగ్రెస్ పార్టీ. వైయస్సార్ కొడుకు జగన్మోహన్ రెడ్డిని యంపీని చేసింది కాంగ్రెస్, రాజశేఖర్ రెడ్డే కాంగ్రెస్ పార్టీని గెలిపించారనే వ్యాఖ్యలతో ఏకీభవించనన్నారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీ, ఆయన బిడ్డలు కాంగ్రెస్ పార్టీని వదిలి వెళ్లారు. విజయ భాస్కర్ రెడ్డిని రెండు సార్లు ముఖ్యమంత్రిని చేసింది కాంగ్రెస్. ఆయన బిడ్డలు కూడా కాంగ్రెస్‌ను వదిలి వెళ్లారని, చెన్నారెడ్డిని రెండు సార్లు ముఖ్యమంత్రిని చేసింది కాంగ్రెస్. ఆయన బిడ్డలు సైతం పార్టీని విడిచిపెట్టి వెళ్లారన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్ల పైకొచ్చిన కుటుంబాలు పార్టీకి నష్టం చేశారని, పార్టీకి పూర్వ వైభవం వస్తుందని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి గౌడ్, రవి, తేజోవతి, శాంతి యాదవ్, మునిశోభ, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.



## మంచి పథకాలు చెడగొట్టడమే చంద్రబాబు పని : పెద్దిరెడ్డి ఆరోపణ

**పుంగనూరు డిసెంబర్ 10 ప్రభాతవార్త** ప్రజల సంక్షేమం కోసం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక పథకాలు చెడగొడుతూ చంద్రబాబు ప్రభుత్వం ముందుకు వెళుతుందని పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. బుధవారం ఉదయం ఆయన పట్టణంలో వైద్య కళాశాలలకు మద్దతుగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఏ రాష్ట్ర చరిత్రలోనూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో 17 వైద్య కళాశాలలను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. ఈ వైద్య కళాశాల ద్వారా వేలాది ఉద్యోగాలు కోట్లాదిమంది ప్రజలకు వైద్య సేవలు అందాల్సిన లక్ష్యం తమదని అన్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తూ వైద్య కళాశాలల నిర్మాణాలను ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధపడిందన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ తాము ప్రజ మద్దతుకు సిద్ధపడుతున్నామని వివరించారు కార్యక్రమంలో ఆయన వెంట వైకాపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున

## ఎన్టీఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్, వైఎస్సార్సీ మహిళా నేత తిప్పరమల్లి జమలపూర్ణమ్మను పరామర్శించిన మాజీ సిఎం జగన్

**విజయవాడ ప్రభాతవార్త డిసెంబర్ 10** ఎన్టీఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్, వైఎస్సార్‌సీపీ మహిళా నేత తిప్పరమల్లి జమలపూర్ణమ్మను పరామర్శించిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ ఎన్టీఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్, వైఎస్సార్‌సీపీ మహిళా నేత తిప్పరమల్లి జమలపూర్ణమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ కేదారేశ్వరపేట లోని ఆమె నివాసంకు వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి వాకబు చేసి, ధైర్యాన్ని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్.

# తిరుమల సమాచారం

## శ్రీవారి సేవలో మంత్రాలయం మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థస్వామి



**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలుజిల్లా మంత్రాలయంలోని రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి శిష్యులతో ,భక్తులతో కలసి బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం మహద్వారం వద్ద టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన సుబుదేంద్రతీర్థస్వామి అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. టిటిడి ఇఒ సింఘాల్, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇఒ సింఘాల్‌ను సుబుదేంద్రతీర్థస్వామి ఆశీర్వదించి ఫలమంత్రఅక్షితలు అందించారు. స్వామితోబాటు పెద్దసంఖ్యలో శిష్యులు,భక్తులు ఆలయంలోనికిచేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివెంట బోర్డు సభ్యుడు నరేశ్,ఆలయ పారుపత్తేదార్ బాలసుబ్రమణ్యం ,గురురాజారావు ఉన్నారు.

## 23,29తేదీలతోబాటు 30నుండి జనవరి 8వరకు విఐపి దర్శనాలు బ్రేక్ - జనవరి 25న నో బ్రేక్

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ప్రత్యేక పర్వదినాలు పురస్కరించుకుని ఆయా రోజుల్లో టిటిడి విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసింది. అంతేగాక ఆ రోజులకు ముందురోజులు ఎటువంటి సిఫార్సు లేఖలు కూడా స్వీకరించరని తెలిపింది. ఈనెల 23వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 29నవైకుంఠ ఏకదశి ముందురోజు, 30వతేదీ నుండి జనవరి 8వరకు వైకుంఠద్వార దర్శనాలు సందర్భంగా పూర్తిగా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసింది.

ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తే వారికి దర్శనం కల్పిస్తుంది. జనవరి 25వతేదీ రథసప్తమి పర్వదినాన కూడా విఐపి బ్రేక్ రద్దుచేసింది. ఈ సందర్భాలు భక్తులు గమనించి టిటిడికి సహకరించాలని కోరింది.

## అన్యమత ఉద్యోగులపై 16న తుది నిర్ణయం

### - విఆర్ఎస్, ఇతర శాఖలకు బదలీలు

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తూ ఇతర మతాలను ఆచరిస్తున్న, ఆ మతాలకు చెందిన దేవుని ప్రార్థనలు చేస్తున్న ఉద్యోగులను సాగనంపడానికి టిటిడి బోర్డు నిర్ణయించింది. ఈ విషయంపై ఇప్పటికే సిఎం చంద్రబాబు నాయుడు కూడా స్పష్టమైన ఆదేశాలివ్వడంతో ఇప్పుడు అమలుకు బోర్డు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే కొందరు కీలక అధికారులను బదిలీ చేసిన టిటిడి ఈ దఫా పూర్తిగా విఆర్ఎస్ ఇచ్చి పంపాలని, లేకుంటే ఇతర ప్రభుత్వశాఖలకు బదిలీ చేయాలని 16వతేదీ బోర్డు సమావేశంలో తుది నిర్ణయం వెలువడించనున్నారు. విఆర్ఎస్ తీసుకునే అన్యమత ఉద్యోగులు విషయంలో వారి సర్వీస్ కాలానికి చెందిన చెల్లించాల్సిన జీత భత్యాలు ఒకేసారి చెల్లించేందుకు ఆమోదించనున్నారు. టిటిడిలో ఇతర మతాలకు చెందిన 40మంది వరకు అధికారులు, ఉద్యోగులు ఉన్నట్లు గుర్తించారు. విజిలెన్స్ నివేదికల ఆదారంగా16న తుదితీర్పు.

## అంతా మంచి జరగాలని వేడుకున్నా :సినీనటి శ్రియ

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అంతా మంచిజరగాలని ఆకాంక్షించినట్లు సినీనటి శ్రియ తెలిపారు. కుటుంబంతో కలసి ఆమె తిరుమలకు వచ్చారు. బుధవారం ఉదయం స్వామివారి నైవేద్యవిరామసమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలోపల వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అరెస్టయిన జాతీయ సంస్కృత వర్సిటీ ప్రొఫెసర్లకు వైద్యపరీక్షలు - రిమాండ్‌కు తరలింపు



**తిరుపతి,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలో బిఎడ్ మొదటిసంవత్సరం విద్యార్థిని(27)పై లైంగిక వేధింపుల కేసులో అరెస్టయిన ఇద్దరు ప్రొఫెసర్లకు వైద్య పరీక్షలునిర్వహించారు. బుధవారం ఇద్దరు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ విభాగం ప్రొఫెసర్లు ఆచార్య లక్ష్మణ్‌కుమార్, ఆచార్య శేఖర్‌రెడ్డిలను తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో ఇద్దరికీ ప్రాధమిక వైద్యపరీక్షలు చేపట్టారు. అనంతరం వారిద్దరినీ న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా రిమాండ్‌కు ఆదేశించారు. కాగా ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తుచేపట్టాల్సిన అవసరం ఉండటంతో రెండు రోజుల్లో కస్టడీ పిటిషన్‌ను పోలీసులు కోర్టుకు దాఖలు చేయనున్నారు. ఇప్పటికే తిరుపతి పోలీసులు 75(1),77,79, 351(2),రెడ్‌విత్ 3(5) బిఎన్ఎస్ ప్రకారం వారిపై కేసు నమోదు చేసిన విషయం విదితమే.

# బిసి స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత సివిల్స్ కోచింగ్‌కు 100మంది ఎంపిక

## మంత్రి ఎస్.సవిత


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిసి సంక్షేమ మంత్రి సవిత

**సచివాలయం,డిసెంబర్ 10,ప్రభాతవార్త :** బిసి స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత సివిల్స్ కోచింగ్‌కు 100మంది ఎంపిక అయినట్లు రాష్ట్ర బిసి,ఇబిసి,సంక్షేమం,చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవిత తెలిపారు.స్క్రీనింగ్ పరీక్షకు హాజరయ్యేందుకు 864మంది దరఖాస్తు చేసుకోగా,723మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని,వారిలో మెరిట్,రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన 100మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు.12వ తేదిన గొల్లపూడిలోని బిసి స్టడీ సర్కిల్లో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించడం,14వ తేది నుండి హైదారాబాద్‌కు ఇనిస్టిట్యూట్ వారిచే శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు.ఎంపికైన అభ్యర్థుల జాబితాను మంత్రి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిసి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం బిసి స్టడీ సర్కిళ్ళ ద్వారా ఉచితంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తుందన్నారు. 2025-26ఏడాదికి సివిల్ సర్వీసెస్ కోచింగ్ కు ఈనెల 7న రాష్ట్రంలోని 7జిల్లాల్లో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు.ఎంపికైన వారిలో బిసీలకు 66శాతం,ఎస్సీలకు 20శాతం,ఎస్టీలకు 14శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు.మహిళా అభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్ కూడా కల్పించడం జరిగిందన్నారు. బిసి స్టడీ సర్కిల్ ద్వారా సివిల్ సర్వీసెస్ కోచింగ్‌కు ఎంపికైన అభ్యర్థుల్లో ప్రతిభ చూపిన మొదటి మూడు స్థానాల్లో నిలిచిన అభ్యర్థుల వివరాలు : పురుష అభ్యర్థుల్లో డి.శ్రీనాథ్ నెల్లూరు 94మార్కులతో మొదటి ర్యాంకు,ఎ.వెంకటదుర్గ గణేష్,కృష్ణా 91 మార్కులతో రెండో ర్యాంకు,90మార్కులు సాధించిన ఎం.ఏడుకొండలు ప్రకాశం, ఎస్.తాతయ్య పశ్చిమ గోదావరి, వై.వేణుగోపాల్ కర్నూలు,జి.కోటేశ్వరరావు ప్రకాశం, 3వ ర్యాంకు సాధించారు. మహిళా అభ్యర్థుల్లో సత్యసాయి జిల్లాకు చెందిన కె.జి.శాంతమ్మ 89మార్కులతో మొదటి ర్యాంకు,తూర్పు గోదావరి కి చెందిన కె.జ్యోతిశ్రీ 2 వ ర్యాంకు, సత్యసాయి జిల్లా కీర్తిసాయి 84మార్కులు, అనంతపురం జిల్లాకు చెందిన లలిత జ్యోతి, ప్రకాశం జిల్లా జి.పూజలు మూడో ర్యాంకు సాధించారు.రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, అదనపు సంచాలకులు చంద్రశేఖర్‌రాజు, జాయింట్ డైరెక్టర్ తనూజరాణి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఉర్దూ అకాడమీ వారోత్సవాలు : మంత్రి ఫరూక్

**సచివాలయం,డిసెంబర్ 10,ప్రభాతవార్త :** దేశ చరిత్రలోనే ఉర్దూ భాషాభివృద్ధి కొరకు పాటుపడిన ఏకైక నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మైనార్టీ శాఖా మంత్రి ఫరూఖ్ ఉద్ఘాటించారు.బుధవారం విజయవాడ షా జాహుర్ ముసాఫిర్ ఖానాలో ఉర్దూ అకాడమీ ఉద్యోగుల సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.సమావేశానికి ఉర్దూ అకాడమీ చైర్మన్ మహ్మద్ ఫరూక్ శుబ్లీ అధ్యక్షత వహించారు.మంత్రి ఫరూక్ మాట్లాడుతూ భాషకు మతంతో సంబంధం లేదన్నారు.ఉర్దూ అకాడమీ చరిత్రలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉర్దూ భాషాభివృద్ధికి నూతన అధ్యాయం లిఖిస్తాము.అకాడమీ ఉద్యోగుల్లో పనిచేసిన వారికి గుర్తింపు,చెయ్యని వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.చైర్మన్ ఫరూక్ శుబ్లీ మాట్లాడుతూ ఉద్యోగులంతా నా కుటుంబ సభ్యులు మరియు మీ కష్టాలను మా కష్టాలు అని అనుకునే విధంగా శక్తివంచన లేకుండా పని చేయండన్నారు.సీఎం చేతుల మీదుగా బ్రోచర్ విడుదల చేసిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహిస్తామని అలాగే అధిక ప్రాధాన్యత రాయలసీమ ప్రాంతానికి ఇస్తామన్నారు.159మంది ఉద్యోగుల్లో 14మంది గైరా హ్జరైన వారికి తక్షణమే మెమో జారీ చేయాలని అకాడమి సెక్రటరీ ని అదేశించారు.వారోత్సవాలను సురూర్ ఏ ఉర్దూ మహోత్సవ్ పేరుతో ఈనెల 16నుంచి 20వ తేది వరకు నిర్వహిస్తామన్నారు.మీరు ఉర్దూ అకాడమీ ఉద్యోగులు కాదు కల్చరల అంబాసిడర్ అనగా (సాంస్కృతిక రాయబారి) అని చైర్మన్ ఫరూఖ్ స్పష్టంచేశారు.

## రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ యధాతథం

**విజయవాడ ప్రభాతవార్త డిసెంబర్ 10 :**మంత్రి సుభాష్ కు సీఎం చంద్రబాబు నాయుడు హామీ ప్రజలు ఆందోళన చెందవద్దు మంత్రి సుభాష్ , డిసెంబర్ 10: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డీఎస్పీ ఆఫీస్ ) ఎట్టి పరిస్థితిలో యధాతథంగా రామచంద్రపురం కేంద్రంగా కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు హామీ ఇచ్చారు. బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రి సుభాష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గంలో ఉన్న పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పందిస్తూ రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాలు అక్కడే కొనసాగుతాయని , ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని భరోసా ఇచ్చారు. అలాగే రామచంద్రపురం నియోజవర్గం అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయిస్తానని సీఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టమైన హామీ ఇవ్వడంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందవద్దని, యధావిధిగా అక్కడే పరిపాలన కొనసాగుతుందని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం రైతాంగం సమస్యలపై మాట్లాడుతూ రైతుల అభీష్టం మేరకు ధాన్యం సేకరణ, కొనుగోలు 50 కిలోమీటర్ల వరకూ అవకాశం కల్పించామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు రైస్ మిల్లర్లు అందరికీ అధికార యంత్రాంగం ద్వారా తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మవద్దని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నకిలీ మద్యం కేసులో నిందితులకు రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో వివిధ జైళ్లలో ఉన్న నిందితులకు విజయవాడ ఆరో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయాధికారి జి.లెనిన్‌బాబు 18 వరకు రిమాండ్‌ను పొడిగించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అద్దేపల్లి జనార్దనరావు, మాజీ మంత్రి జోగి రమేశ్, రాము సోదరులు, తిరుమలశెట్టి శ్రీనివాసరావుతో పాటు కొంతమంది నెల్లూరు కేంద్ర కారాగారంలో ఉన్నారు. మొత్తం 17 మంది నిందితులను జైలు అధికారులు వర్చువల్‌గా న్యాయాధికారి ఎదుట హాజరుపరిచారు.

## పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పిద్దాం

### : మంత్రి కందుల దుర్గేష్

**సచివాలయం,డిసెంబర్ 10,ప్రభాతవార్త :** ఈవెంట్లు,ఉత్సవాలు,అడ్వర్‌టైజ్‌మెంట్ ల ద్వారా పర్యాటక రంగానికి మరింత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.బుధవారం వెలగపూడి సచివాలయం రెండో బ్లాక్‌లోని ఫెషీలో మంత్రి అధ్యక్షతన పర్యాటక ప్రమోషన్,మార్కెటింగ్, ఈవెంట్స్ పండుగలు మరియు ప్రకటనల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తొలి బేటీ జరిగింది.సమావేశంలో దాదాపు 25కి పైగా అంశాలపై కమిటీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా మెగా ఈవెంట్లు, డిస్ట్రిక్ట్ ఈవెంట్లు,జాతీయ, అంతర్జాతీయ రోడ్డు షోలు,ఫెయిర్స్,సోషల్ మీడియా బ్రాండింగ్ పార్ట్‌నర్ హోర్డింగ్స్ డిజిటల్ అడ్వర్టైజ్‌మెంట్ బ్రోచర్లు,వీడియోలు తదితర రూపాల్లో రాష్ట్ర పర్యాటక రంగానికి రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించాలని మంత్రి దుర్గేష్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన అరకు చలి ఉత్సవ్,బెలూన్ ఫెస్టివల్,విజయవాడ ఉత్సవ్, కృష్ణవేణి సంగీత నీరాజనం తదితర అంశాలను గుర్తు చేశారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు పర్యాటక రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు.రాబోయే రోజుల్లో భారీగా ఈవెంట్లు నిర్వహిద్దామని ఏపి పర్యాటక రంగాన్ని ప్రపంచానికి మరింతగా పరిచేయం చేద్దామన్నారు.సమావేశంలో టూరిజం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్‌జైన్,ఏపిటిఏ సీఈవో,ఏపి టిడిసి ఎండి ఆమ్రపాలి కాట,ఏపిటిఏ డిప్యూటీ సీఈవో శ్రీనివాసులు,ఆరి ధకశాఖ అసిస్టెంట్ సెక్రటరీ నాగమణి,ఐ అండ్ పిఆర్ డైరెక్టర్ విశ్వనాథన్,కమ్యూనికేషన్ అధికారి పద్మారాణ తదితరులు పాల్గొని తమదైన సలహాలు,సూచనలు అందించారు.ప్రచారానికి కావాల్సిన బడ్జెట్‌పై చర్చించారు.

## సమగ్ర డిజిటల్ వ్యవస్థ ఇండియా స్టాక్‌కు సత్యనాదెళ్ల ప్రశంస

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్ నిర్మించిన సమగ్ర డిజిటల్ వ్యవస్థ ఇండియా స్టాక్ ను అమెరికా సాంకేతిక దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల ప్రశంసించారు. దేశం రూపొందించిన ప్రత్యేక మోడల్‌ను ఇతర దేశాలు కాపీ చేయడం సాధ్యమే కాదని స్పష్టం చేశారు. ఢిల్లీలో బుధవారం జరిగిన లీడింగ్ ఇన్ ది న్యూ ఏజ్ ఆఫ్ ఏఐ కార్యక్రమంలో మాట్లాడిన నాదెళ్ల, భారత టెక్నాలజీ బలం ఒక ఆవిష్కరణ కాదని, మొత్తం డిజిటల్ మౌలిక వసతులు కలిసి పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు.ఆ తర్వాత మైక్రోసాఫ్ట్ భారత్‌లో పెట్టనున్న పెట్టుబడులపై సత్య నాదెళ్ల తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. భారత పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసి పెట్టుబడులపై చర్చించినట్లు ఆయన తెలిపారు.

## లోకేశ్ కృషితో మారుతున్న ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు

### - రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో తీసుకుంటున్న చైతన్యవంతమైన నిర్ణయాలు, అమలు చేస్తున్న విస్తృత కార్యక్రమాలు రాష్ట్ర భవిష్యత్ తరాల నిర్మాణానికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయని రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ప్రశంసించారు. నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ పాఠశాలలు నూతనోత్సాహంతో పునరుజ్జీవం పొందుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 'మోడల్ స్కూల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్' ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సమగ్ర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. కొత్త భవనాలు, శౌచాలయాలు, శుద్ధి చేసిన తాగునీటి సదుపాయాలు, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ, కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ల్యాబ్‌లు, ఫర్నిచర్, బెంచీలు, భద్రతా చర్యలు వంటి సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలను సైతం కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ మార్పులు కేవలం భవనాలు,

మౌలిక సదుపాయాలలో మాత్రమే కాకుండా విద్యార్థుల ఆత్మవిశ్వాసం, విద్యపై వారి ఆసక్తిని కూడా పెంచుతున్నాయని అన్నారు. గత వైసీపీ పాలనలో 'నాడు-నేడు' పేరుతో నిధులను దుర్వినియోగం చేసి, తమకు అనుబంధమైన జేబు కంపెనీలకు టెండర్లు కేటాయించి కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని అన్నారు. పాఠశాలలకు రంగులు, ముగ్గులు వేసినంత మాత్రాన విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందా? అంటూ వైసీపీని ప్రశ్నించారు. జగన్ జమానాలో ప్రభుత్వ విద్యా ప్రమాణాలు పూర్తిగా అడుగంటిపోయాయని, నాయకత్వం ఎలా ఉండాలో లోకేశ్ గారిని చూసి జగన్ నేర్చుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో ఇస్తున్న సలహాలతో లోకేశ్ గారు డిజిటల్ ఎడ్యుకేషన్‌లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో ముందంజలో నిలబెట్టేందుకు తీసుకుంటున్న చర్యలు చారిత్రకమని కొనియాడారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టీవీలు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, డిజిటల్ లెర్నింగ్ మెటీరియల్ అందించడం ద్వారా గ్రామీణ విద్యార్థులు కూడా నగరాల పిల్లలతో సమానంగా చదివే అవకాశం కల్పించారని తెలిపారు. ఏఐ ఆధారిత లెర్నింగ్ టూల్స్, డిజిటల్ లైబ్రరీలు, ఆన్లైన్ ప్రోగ్రెస్ ట్రాకింగ్ సిస్టమ్, డిజిటల్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాములతో విద్యను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు.

## ఏడుగంగమ్మల జాతరలో మొక్కులు తీర్చుకున్న భక్తులు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త** రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా శ్రీకాళహస్తి పట్టణంలో ఏడుగంగమ్మల జాతర నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఏడది అధికారులు నిబంధనలతో కట్టడి చేసినప్పటికి ఈ ఏడాది జనం ఒక్కసారిగా సునామీలా కదలి వచ్చారు. జాతరను సంప్రదాయ బద్ధంగా ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించే జాతరను నిర్వాహకుల పోటీలు పడి చేయడం గమనించదగ్గ విషయం. ఏడుగంగమ్మల జాతరలో భక్తులు వెయ్యికళ్ళ దుత్తలతో తమ మొక్కులు తీర్చుకున్నారు. పలువురు మహిళాభక్తులు వేపాకు ధరించి నెత్తిన దుత్తలు పెట్టుకుని అందులో దీపాలు వెలిగించి గంగమ్మ చుట్టు ప్రదక్షిణలు చేసిన తర్వాత అమ్మవారి ముందు పగులగొట్టడం ఆనవాయితీ. పలువురు గంగమ్మమాలధారణ ధరించిన భక్తులు కూడా వేయికళ్ల దుత్తలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈఏడాది నిర్వాహకులు కొంత సమయపాలనను పాటించారు. ప్రతి ఏడాది గంగమ్మకు జంతుబలులు వందలాది కనబడేది రోడ్లు రక్త సిక్తమయ్యేవి. కానీ ఈఏడాది ఆ వాతావణం కనబడలేదు. కారణం అమ్మవారి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఏకాంతంగా జరిగింది.. దారి వెంబడి అడుగడుగునా ఎవరి స్థోమతను బట్టి వారు మొక్కులు చెల్లించుకున్నారు.గంగమ్మల ముందు కుంభంవేసి, పిండిదీపాలు వెలిగించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న ఏడుగంగమ్మల జాతర సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేకాలంకారాలు,

సప్పరాలను రూపొందించారు. వివిధ అమ్మవార్ల అలంకారాలను పరిశీలిస్తే పెండ్లిమండపం వద్ద ప్రతిష్టించు అమ్మవారు పొన్నాలమ్మకు కాత్యాయిని దేవి అలంకారం రాజరాజేశ్వరి విశ్వరూప ప్రభ అశ్వాలు,మయూర వాహనాలు, కొండమిట్ట (బేరివారి మండపం వద్ద) ముత్యాలమ్మకు శ్రీ కనకదుర్గాదేవి అలంకారం పుష్ప ప్రభ సింహావాహనం,జయరామారావువీధిలోని అమ్మవారికి త్రిశూల మహాశక్తి ప్రభ భవాని అలంకారం హంసల వాహనం, గోపురం వద్ద ఏర్పాట్లు చేసిన సన్నిధివీధి అమ్మవారికి శ్రీరేణుకాదేవి అలంకారం సింహావాహనం, తేరువీధి బాపన వీధి నల్ల గంగమ్మకు మహాకాళికా దేవి అలంకారం ముత్యాల మండపం, సింహాగర్జన వాహనం గాంధీవీధి గంగమ్మకు శ్రీజ్వాలా త్రిపుర సుందరి అలంకారం, మయూర వాహన ప్రభ,కొత్తపేట గంగమ్మకు భువనేశ్వరిదేవికి శీతలాంబదేవి అలంకారం నాగేంద్ర వాహనంపై అమ్మవారి ప్రతిష్టతో తీర్చి దిద్దుతున్నారు.

11-12P g7exHMNWJQE 11_11-12P g7exHMNWJQE.qxd 11/Dec/25 12:13 AM Page 1



## 'సేవ్ కలువాయి' నిరసన కారులకు పలు సంఘాల మద్దతు



**కలువాయి (నెల్లూరు), డిసెంబర్ 10, ప్రభాతవార్త :** సేవ్ కలువాయి నెల్లూరు జిల్లాలోనే కలువాయి మండలాన్ని కొనసాగించాలంటు అదే విధంగా ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోనే కలువాయిని ఉంచాలంటు కలువాయి ప్రజలు జెఏసి నాయకుల ఆద్వర్యంలో బుధవారం 2వ రోజు రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. "సేవ్ కలువాయి" అనే నినాదంతో బస్టాండ్ కూడలి నందు నిర్వహిస్తున్న ఈకార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ బిజెపి పార్టీ సమన్వయకర్త ఎస్ఎస్ఆర్ నాయుడు, శ్రీసరస్వతీ విద్యానికేతన్ విద్యార్థులు సిబ్బంది,సిఐటియు అనుబంధ సంఘాలు పలు వర్గాల వారు మద్దతు పలుకుతు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ప్రభుత్వం నుండి ప్రజలకు ప్రయోజకరమైన విషయాన్ని తెలియజేసే వరకు మండల ప్రజలు చేపట్టిన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా నిరసన కారులు తెలిపారు.

## రాజధానిలో స్మార్ట్ ఇండస్ట్రీలు, అంతర్జాతీయ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు : మంత్రి పి.నారాయణ

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, అంతర్జాతీయ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తామని ఏపీ పుర,నగర పాలక,.పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి,నారాయణ పునరుద్ఘాటించారు.,గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో రాజధాని నిర్మాణం ఆలస్యమైందని అన్నారు. ఆ బిల్లులు చెల్లించి మళ్లీ రాజధాని పనులు మొదలుపెట్టే సమయానికి వర్షాలు ముంచెత్తాయి. రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, అంతర్జాతీయ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని తెలిపారు. రెండో విడత భూసమీకరణలో తీసుకుంటున్న 7 వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రెండో విడత భూసమీకరణలో తమ భూములు ఇచ్చేందుకు గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వడ్డమాను రైతులు అంగీకరించారు. అదే సమయంలో కొన్ని డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. రైతుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వచ్చిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్ డీఏ అడిషనల్ కమిషనర్ భార్గవ్ తేజ రైతులతో సమావేశం అయ్యారు. భూ సమీకరణకు మద్దతుగా మైనేని సత్యనారాయణ, తరుణ్ సాయి, శివపార్వతి తమ భూములను మంత్రి నారాయణకు అందజేశారు. ప్రస్తుతం 29 గ్రామాల రైతులకు ఇస్తున్న వార్షిక కౌలును తమకు పెంచి ఇవ్వాలని, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాలని భూములిచ్చిన రైతులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే రాజధానిపై పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్యాకేజీ పెంచాలని రైతులు మంత్రికి విన్నవించారు. ఇబ్బందులను సీఎం చంద్రబాబుతో మాట్లాడి పరిష్కరిస్తామని మంత్రి



నారాయణ హామీ ఇచ్చారు. గతంలో రైతులకు ఎదురైన ఇబ్బందులు పునరావృతం కాకుండా పరిష్కరిస్తామని, 29 గ్రామాలతో పాటు సమానంగా మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి తెలిపారు. గ్రామంలో రెండు వరుసల రహదారిని త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం వల్లే అమరావతి నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని మంత్రి నారాయణ ఆరోపించారు.

## ప్రగతికి చిరునామాగా నిలిచిన ఎపి పర్యాటక శాఖ

### -వినూత్న ఆలోచనలు, 16 నెలల కాలంలో దాదాపు 30,000 పర్యాటక పెట్టుబడులు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో ఏపీ పర్యాటక రంగానికి సరికొత్త జవసత్వాలు వచ్చాయి.ఈ మేరకు పర్యాటకశాఖ ఒక సమాచార పత్రాన్ని విడుదల చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం, నూతన పర్యాటక పాలసీ 202429 విడుదల చేయడం దానికి అనుబంధంగా అడ్వెంచర్ స్పోర్ట్స్ గైడ్ లైన్స్, హోమ్ స్టే మరియు బ్రెడ్, బ్రేక్ ఫాస్ట్, ఉపాధి, క్యారవాన్, ల్యాండ్ అలాట్ మెంట్ తదితర పాలసీ2025 లతో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలికిన పర్యాటక శాఖ అనతి కాలంలోనే అనుకున్న లక్ష్యం దిశగా అడుగులు వేసింది. పీపీపీ విధానంలో ముందుకు వెళ్తోన్న పర్యాటక శాఖ వందలాది మంది ఇన్వెస్టర్లను ఆకర్షించి వారి నమ్మకాన్ని పొందింది. పాలసీ ఆపరేషనల్ గైడ్ లైన్స్ తో ఎప్పటికప్పుడు పర్యాటక పెట్టుబడిదారులకు దిశానిర్దేశం చేస్తోంది. త్వరితగతిన ప్రాజెక్టులకు అనుమతులు జారీ చేస్తోంది. అదే విధంగా ఐదేళ్ల కాలంలో 25,000 పర్యాటక పెట్టుబడులు లక్ష్యంగా నిర్దేశించుకున్న పర్యాటక శాఖ కేవలం ఏడాదిన్నర కాలంలోనే 30,000 కు పైగా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించింది. రాష్ట్రంలో 50,000 గదుల ఏర్పాటు, 10,000 హోమ్ స్టే లు, 20 శాతం జీవీఏ సాధన, 15 శాతం ఉద్యోగాల కల్పన, పర్యాటకులు చేసే ఖర్చు 1700 నుండి 25000 కు పెంచేలా, పర్యాటక ప్రాంతాల్లో ఎక్కువ రోజులు గడిపేలా అవసరమైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్న పర్యాటక శాఖ టీమ్ అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా 4500 నుండి 20 వేలకు పైగా క్లాసిఫైడ్ రూమ్స్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించింది. ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం, క్లాసిఫైడ్ రూమ్స్ ఏర్పాటు, తలసరి ఆదాయానికి పర్యాటక శాఖ నుండి ఆర్థిక సహకారం అందించడం, ఉపాధి కల్పన, సమాజ భాగస్వామ్యంతో సుస్థిర, బాధ్యతాయుతమైన పర్యాటకం దిశగా పర్యాటక శాఖ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాలకు సరికొత్త రూపుతెస్తూ అవకాశాలను అందిపుచ్చుకొని స్థానిక భాగస్వామ్యాలను బలోపేతం చేస్తూ వేలాది మంది యువతకి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధికి మార్గం చూపిస్తోంది. త్వరలోనే కాంక్రీట్, చారిత్రక కట్టడాలు, మైస్, బీచ్ శాక్ , ఫిల్మ్ టూరిజం పాలసీతో పర్యాటక శాఖలో మరింత నూతనోత్తేజం సంతరించు కోనుంది. ఇప్పటివరకు 27 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ అనుమతులు లభించగా వీటిలో 3 ప్రాజెక్టులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి.

## విజయవాడలో భవానీలు, పోలీసుల మధ్య తలెత్తిన వివాదం

### - జాతీయ రహదారిపై బైఠాయింపు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాత వార్తప్రతినిధి:** విజయ వాడలో భవానీలు, పోలీసుల మధ్య తలెత్తిన వివాదం తలెత్తింది.తమకు అన్యాయం జరిగిందంటూ భవానీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దాడికి దిగిన కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండే చేశారు. కృష్ణా జిల్లా కంకిపాడుకు చెందిన సుమారు 20 మంది భవానీలు రెండు ఆటోల్లో గుంటూరు జిల్లా తాడేపల్లికి దీక్షకు బయలుదేరారు. ఆటోలు తాడిగడప నుంచి వంద అడుగుల రోడ్డుకు చేరుకునే సరికే వెనుకగా బైక్ పై మఫ్టీలో ఏఆర్ కానిస్టేబుల్ వెళ్తున్నారు. ఒకరు ఆటో వెనుక భాగంలో అజాగ్రత్తగా కూర్చొన్న పిల్లలను గమనించారు. వారిని సరిగ్గా కూర్చో పెట్టాల్సిందిగా ఆటోడ్రైవరుకు సూచించారు. అదే వ్యక్తి ఆటో అనుసరిస్తూ కానూరు వీఆర్ సిద్ధార్థ కళాశాల వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో బైక్ ను ఆటో ముందు నిలిపి ఫొటో తీయడంతో భవానీలు కిందకు దిగి ఎందుకు ఫొటో తీశారంటూ గొడవకు దిగారు. సెల్‌ఫోన్‌ను లాక్కుని నేలకేసి కొట్టి అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఏఆర్ కానిస్టేబుల్ ఈ విషయాన్ని బెంజిసర్కిల్ ట్రాఫిక్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు ఆటోను ఆపేందుకు ప్రయత్నించారు. ఆటో దిగిన భవానీలు పోలీసులతో గొడవ పడడంతో వారిని అక్కడి నుంచి పంపేశారు. కాసేపటికి స్క్యూబ్రిడ్జి వద్ద ఆటోలను ట్రాఫిక్ పోలీసులు నిలుపుదల చేయడంతో తామేం తప్పు చేశామని భవానీలు ఆగ్రహించారు. తమను కించపరిచే విధంగా పోలీసులు అనుచితంగా ప్రవర్తించారంటూ జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన చేశారు. అదే సమయంలో వారిలో ఓ బాలిక ఫోన్‌లో వీడియో తీస్తుండగా గమనించిన పోలీసులు ఫోన్ లాక్కున్నారు. దీంతో భవానీలు మరింత ఆగ్రహించారు. పోలీసులు తమకు క్షమాపణలు చెప్పాలంటూ రోడ్డుపై బైఠాయించారు. నిరసన తెలియజేయడంతో నేషనల్ ఘటనా స్థలానికి చేరుకున్న ఏసీపీలు, ఇతర పోలీసులు వారికి సర్ది చెప్పారు. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన నగర పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు వెంటనే నగరంలోని వివిధ ప్రాంతాల సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను సేకరించారు విచారణ నివేదిక ఆధారంగా ఘటనలో పాల్గొన్న వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవానీ దీక్షల సందర్భంగా భక్తుల భద్రత, గౌరవం, ప్రజా శాంతిభద్రత కాపాడ డంలో పోలీసులు ఎప్పుడూ అప్రమత్తం.

## నెల్లూరులో పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన ఐజి

**నెల్లూరు క్రైమ్ డిసెంబర్ 10 ప్రభాతవార్త :** నగరంలోని నవాబ్ పేట, సంతపేట, బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్లను గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లతో కలిసి బుధవారం సందర్శించారు.


పోలీసు స్టేషన్ ల మ్యాప్ లను పరిశీలిస్తూ, స్టేషన్స్ పరిధిలో ఉన్న పరిస్థితులు, నేర ప్రాంతాలపై ఈ సందర్భంగా ఐజి ఆరా తీశారు.

పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు, క్రైమ్ రికార్డుల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎటువంటి రాజీ ఉండదని పేర్కొన్నారు. జిల్లాను పూర్తిగా నేరరహితంగా, ప్రజలు యథావిధిగా ప్రశాంతంగా జీవించగల వాతావరణం ఉండుటకు తగిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. యాక్టివ్ రౌడీ షీటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. క్రైమ్ ప్రోన్ ప్రాంతాలలో నిరంతర నిఘా, ప్రత్యేక బృందాల పర్యవేక్షణ కొనసాగుతుందని,

రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి, క్రిమినల్ కార్యకలాపాల నుంచి దూరంగా ఉండేలా మార్గనిర్దేశనం చేయాలని స్టేషన్ సిబ్బందికి సూచించారు. పునరావృత నేరాలు చేసే రౌడీలు, గ్యాంగ్ సభ్యులపై పీడీ యాక్ట్ వర్తింపజేస్తామని, నేరాలకు పాల్పడిన వారి ఆస్తులను కూడా సీజ్ చేసే విధంగా దర్యాప్తు కొనసాగిస్తామని హెచ్చరించారు.

ప్రజల మధ్య రోడ్లపై నడిపిస్తూ నేరగాళ్ళ ప్రవర్తనను అరికట్టే దిశగా తగిన చర్యలు కొనసాగిస్తామని తెలిపారు. ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడం, నేరాల విచారణలో పారదర్శకత.

## భవానీ దీక్షలకు సర్వంసిద్ధం: జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ - ఏర్పాట్లను పరిశీలించిన జెసి



**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 10, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 11 నుండి 15 వరకు జరగబోయే శ్రీ భవానీ దీక్షల విరమణలకోసం జరుగుతున్న ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భవానీ దీక్షలకు సర్వ ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. ఇఓ వికె శీనా నాయక్ ఆమెకు ఏర్పాట్ల వివరాలు తెలిపారు. లడ్డూపోటు, కేశఖండనశాల, క్యూలైన్లు, ప్రసాదాలకౌంటర్లు, అన్నప్రసాద వితరణ కేంద్రం పరిశీలించారు. ఏర్పాట్లపై జాయింట్‌కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. భవానీ దీక్షల మొదటిరోజు డిసెంబర్ 11న ఉదయము గం. 06 గంటలకు ప్రధాన ఆలయము నుండి జ్యోతులను తీసుకొని నాదస్వర భజంత్రీలతో బయలుదేరి మహామండపము దిగువన ఏర్పాటు చేసిన హోమగుండముల యందు వేదమంత్రోచ్చరణల మధ్య అగ్నిప్రతిష్ఠాపనతో హోమగుండములు ప్రారంభిస్తామని ఇఓ తెలిపారు. ఉదయం 7:00 గంటల నుండి భవానీలకు దర్శనం ప్రారంభమవుతుందన్నారు. అగ్నిప్రతిష్ఠాపన: ఈ ఏడాది భవానీ దీక్షలకు సుమారు 7 నుండి 8 లక్షల మంది భక్తులు (భవానీలు) వస్తారని ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. లడ్డూ స్టోర్‌లో 8 లక్షల లడ్డూలు సిద్ధంగా ఉంచారు. బుధవారం పోటు తనిఖీ చేసిన ఇఓ వికె శీనా నాయక్ మాట్లాడుతూ మొత్తం దీక్షల కాలంలో 30 లక్షలకు పైగా లడ్డూలు అందుబాటులో ఉంచామన్నారు. 15 లక్షల వాటర్ బాటిళ్ల సిద్ధం చేశారు. అన్నప్రసాదం నిరంతరాయంగా అందిస్తామని తెలిపారు. ఈ భవానీ దీక్షా విరమణ ఉత్సవములలో ప్రతి రోజు సుమారు 50,000 నుండి 1,00,000 లోపు భవానీ భక్తులు శ్రీ అమ్మవారి దర్శనమునకు వస్తారని వెరసి షుమారుగా 6 లక్షలు అంతకు పైబడి దీక్షాధారులు/భక్తులు వస్తారనే అంచనాతో అన్ని సౌకర్యములు కల్పించామన్నారు. క్యూ లైన్ల ఏర్పాటు వినాయక గుడి నుండి, టోల్ గేటు ద్వారా కొండపైన ఓం టర్నింగ్ వరకు 3 క్యూ మార్గములు, ఓమ్ టర్నింగ్ వద్ద అదనముగా ఏర్పాటు చేసిన లైను కలిపి 5 క్యూ లైన్లు అగును. దీక్షల విరమణలలో అన్ని లైన్లు ఉచిత దర్శనం వుంటుందన్నారు. దర్శనాంతరం శివాలయం మెట్ల మార్గము ద్వారా క్రిందకు వెళ్ళే ఏర్పాటు చేశామన్నారు. కొండ క్రింద నూతన ప్రసాదముల తయారీ భవనము ఎదురుగా ఉన్న ప్రదేశములో 2 హోమగుండములు మరియు గోశాలప్రక్కన గల ఖాళీ స్థలములో 1 హోమ గుండము మొత్తము 3 హోమ గుండములను ఏర్పాటు చేశామన్నారు. భవానీ భక్తులు ఇరుముడి బంధములు సమర్పించుటకు ప్రస్తుతము 110 స్టాండ్లు నూతన అన్నదాన భవనము ప్రాంగణము నందు ఏర్పాటు చేశామన్నారు.

## నైపుణ్యాతా రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్ : సిఎం చంద్రబాబు

### - నిరుద్యోగ యువతకు శిక్షణ కోసం ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, డిగ్రీ కళాశాలల్లో 200 స్కిల్ హబ్‌ల ఏర్పాటు

**విజయవాడ,డిసెంబరు ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అన్ని రంగాల్లో ఉత్తమంగా నిలపాలన్నదే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. వ్యవసాయం,పారిశ్రామిక,విద్యా,వైద్య,రవాణా రంగాలను ఆ దిశలో ముందుకు నడిపిస్తున్నామన్నారు. ఉండవల్లి కార్యాలయంలో నేడు అందుబాటులో ఉన్న మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా.సామాజిక పరిపుష్టం కావాలని ప్రభుత్వం కోరుతుందన్నారు. మంచి కుటుంబ వ్యవస్థను ఏర్పాటు దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.,ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలన్నది తమ ప్రభుత్వం అన్నారు. ఉపాధి, నైపుణ్యం విద్య, నైపుణ్యాల పెంపు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వ్యూహానికి కేంద్ర బిందువులు. నైపుణ్యాల ఆఫ్ లైన్, ఆన్ లైన్ అప్ గ్రేడేషన్ పై దృష్టిసారిస్తూ స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రజల నైపుణ్యాలను గుర్తించడానికి రాష్ట్రం మొట్టమొదటిసారిగా నైపుణ్య గణనను నిర్వహిస్తోందిఅభివృద్ధికి ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే అంశంపై దృష్టిసారిస్తూ ఉపాధికల్పనకు బలమైన పునాది వేయడమే మా ప్రభుత్వ సమగ్ర విధానం. ఆత్మగౌరవం, ఆర్థిక స్థిరత్వం రెండింటినీ తీసుకొచ్చే వృత్తులకు విలువనిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎల్లప్పుడూ స్వీయ సంతృప్తికరమైన పనిని స్వీకరించడం జరిగింది. వారి వ్యవస్థాపక స్ఫూర్తి వారిని అవకాశాలను చురుకుగా ఉపయోగించుకోవడానికి ప్రేరేపిస్తుంది, నైపుణ్యాలను స్థిరమైన జీవనోపాధిగా మారుస్తుంది. నైపుణ్యాలను పెంపొందించడానికి, నైపుణ్య బదిలీ నమూనాను అనుసరిస్తున్నాం. దీని క్రింద స్థానిక పరిశ్రమ అవసరాలను తీర్చడానికి నిరుద్యోగ యువత, కళాశాల డ్రాపవుట్ లకు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్ లు, డిగ్రీ కళాశాలల్లో 200 స్కిల్ హబ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. మనం ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుకున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై దృష్టి సారించారు. ఈ కార్యక్రమం క్రింద, 4,700 ఎకరాల్లో 800పైగా భూ కేటాయింపులను విజయవంతంగా నిర్వహించి, రూ.78,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 48,789 ఉద్యోగాలను కల్పించడమయింది గణనీయమైన జనాభా పరివర్తనలకు లోనవుతోంది, వీటిలో సంతాన సాఫల్యత రేటు (టిఎఫ్ఆర్) లో తీవ్రమైన క్షీణత మరియు వృద్ధాప్య జనాభా వేగంగా పెరగడం, సాంప్రదాయ ఉమ్మడి కుటుంబ వ్యవస్థల క్షీణత చేరి ఉన్నాయి, ప్రతి ఒక్కటి దీర్ఘకాలిక ప్రభావాలను కలిగి ఉన్నాయి. డెమోగ్రాఫిక్ మేనేజ్ మెంట్ పై ఒక విధానాన్ని ప్రారంభించడం ద్వారా తగ్గుతున్న శ్రామిక శక్తి, వృద్ధాప్య జనాభా మరియు మారుతున్న కుటుంబ ధోరణుల పర్యవసాన ప్రభావాలను పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇద్దరు పిల్లలు మించకూడదు అనే నిబంధనను మేము ఇప్పటికే రద్దు చేశాం. అంతేకాకుండా, మా హామీలకు అనుగుణంగా పిల్లల చదువులు కుటుంబానికి భారంగా మారకుండా తల్లులకు ఆర్థిక చేయూతనిస్తూ తల్లికి వందనం పథకాన్ని అమలు చేయబోతున్నాం.

## అంగన్వాడీ వర్కర్లకు రూ.75 కోట్లతో సెల్ ఫోన్లు

### - బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా సేవలు: మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి :** గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా సేవల్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు 5 జి మొబైల్ ఫోన్లను అందిస్తున్నామని మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బుధవారం అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న 58,204 మంది అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు 5 జి స్మార్ట్ ఫోన్లను అందించే కార్యక్రమాన్ని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లకు రూ. 75 కోట్ల వ్యయంతో మొబైల్ ఫోన్లను పంపిణీ చేసామన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన 4 జి ఫోన్ లు సరిగ్గా పనిచేయలేదని, అందుకే కూటమి ప్రభుత్వం 5 జి నెట్ వర్క్ తో ఫోన్ లు అందించామన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 55,204 అంగన్వాడీ కేంద్రాల్లో దాదాపు లక్షా 25 వేల మంది సేవలు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు సచివాలయంలో శాఖల, మంత్రులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వివిధ శాఖల ర్యాంకులు ప్రకటించగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర స్థాయిలో 98 శాతం సేవలతో ఏ++ కేటగిరి తో నాలుగో స్థానంలో నిలవటం అభినందనీయమన్నారు. దీన్ని నూరు శాతం సాధించే దిశగా ఉద్యోగులు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేను మంత్రిగా బాధ్యతలు స్వీకరించే నాటికి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ర్యాంకింగ్ లో చివరి స్థాయిలో ఉండగా నేడు నాలుగో స్థాయికి తీసుకురావడం వెనుక ఉద్యోగులందరి సహకారంతో ఇది సాధ్యమైందన్నారు. గ్రామాల్లో తల్లిండ్రులు తమ చిన్నారులను నమ్మకం, ధైర్యం, విశ్వాసంతో అంగన్వాడీలకు పంపిస్తున్నారన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా లో అంగన్వాడీ సెంటర్స్ లో పిల్లలను అందంగా తయారు చేయటానికి (పిల్లలను అందంగా అలంకరించటానికి) ముస్తాబు అనే ఒక కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించి మంచి ఫలితాలు సాధించిన తర్వాత ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంగన్వాడీ వర్కర్లకు వేతనాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాలంలోనే 3 సార్లు రూ. 1200 నుంచి రూ. 2,200 తిరిగి ఎన్ని ఆర్థికి ఇబ్బందులు ఉన్నప్పటికీ రూ. 11,500 వరకు వేతనాలు పెంచిన ఘనత ఆయనకే దక్కు తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు కూడా ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, దీనిపై త్వరలో సానుకూల నిర్ణయం ఉంటుందన్నారు. 7 వేల అంగన్వాడీల్లో 5 వేల మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని, మిగిలిన అంగన్వాడీలలో ఉన్న టీచర్లకు 10 తరగతి అర్హత వచ్చిన అనంతరం మెయిన్ అంగన్వాడీలుగా చేస్తామన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లో పనిచేసే సిబ్బందిని అన్ని విధాల ఆదుకుంటున్నామన్నారు.

## రాష్ట్రంలో 26 లక్షల ఉద్యోగావకాశాల కల్పన


### పెట్టుబడుల ఆకర్షణలో నారా లోకేశ్‌ది కీలకపాత్ర : కాలువ శ్రీనివాసులు



**విజయ వాడ, డిసెంబరు 10,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, తద్వారా 26 లక్షల ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షత, మంత్రి నారా లోకేశ్ అవిశ్రాంత కృషితో రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో దేశ, విదేశీ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకొస్తున్నాయి. చంద్రబాబు ఆర్థిక శాస్త్రంలో నిష్ణాతులు కాగా, ఆయన అనుభవం రాష్ట్రానికి శ్రీరామరక్షగా మారింది. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సైతం పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాదిన్నర కాలంలోనే రూ.25 లక్షల కోట్లకు పైగా విలువైన ఒప్పందాలు జరిగాయి. అనేక పరిశ్రమల పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 26 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది" అని వివరించారు. పెట్టుబడుల ఆకర్షణలో లోకేశ్ కృషి అమోఘం రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో మంత్రి నారా లోకేశ్ కీలకపాత్ర పోషిస్తున్నారని కాలవ కొనియాడారు. "ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. అందులో భాగంగా లోకేశ్ విద్యాశాఖలో సంస్కరణలు తెస్తూనే, పారిశ్రామికవేత్తలను కలిసేందుకు ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వారికి వివరిస్తూ, వారిలో భరోసా కల్పిస్తున్నారు. ఆయన కృషితోనే విశాఖ సమ్మిట్‌లో కుదిరిన ఒప్పందాల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాలుస్తున్నాయి" అని తెలిపారు. జగన్ అసమర్థ పాలనలో 24 శాతానికి చేరిన నిరుద్యోగిత రేటు, నేడు పారిశ్రామికాభివృద్ధి కారణంగా 8.2 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ఆ ప్రాంతం రిన్యూవబుల్ ఎనర్జీ హబ్‌గా వెలిగిపోతోందని కాలవ శ్రీనివాసులు అన్నారు. "గతంలో చంద్రబాబు అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమను తీసుకొస్తే, దాని అనుబంధ సంస్థలను జగన్ ప్రభుత్వం తరిమికొట్టింది. కానీ నేడు రెన్యూ, చింతా వంటి సంస్థలతో రాయలసీమ పారిశ్రామికంగా పురోగమిస్తోంది. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామికవాడల అభివృద్ధికి కేంద్రం సహకారంతో రూ.4,900 కోట్లు ఖర్చు చేస్తున్నాం" అని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు లేక దాదాపు 4 వేల మంది యువత ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులపై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. జగన్ అరాచక పాలనను ప్రజలు తిరస్కరించారు. చంద్రబాబు నాయకత్వం, పవన్ కల్యాణ్ నిబద్ధత, ప్రధాని మోదీ ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది.

## పోలీస్ డిపార్ట్‌మెంట్, ప్రజలకు మధ్య వారధి మహిళా సంరక్షణ కార్యదర్శులే

### - గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** జిల్లాలోని వార్డు, గ్రామ సచివాలయ గ్రామ సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా యస్‌పి డా. అజిత వేజెండ్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో సైతం సమస్యలను తెలుసుకోవడానికి పోలీసు డిపార్టుమెంటుకు ప్రజలకు మధ్య వారధి సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శి లేనని పేర్కొన్నారు. ఆయా పరిధిలో పోలీసులకు సంబంధించిన స్థానిక సమస్యల గురించి, అవసరమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలు, గంజా సేవించేవారు, అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా, అసాంఘీక కార్యకలాపాలు తదితర విషయాలను తెలిపాలని సూచించారు. కాలేజీలు, స్కూలు విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, సైబర్ నేరాల గురించి ప్రొఫెసర్స్ కానీ, స్థానిక కౌన్సిలర్స్ ద్వారా కానీ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మిస్సింగ్ కేసులు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూన, ఈవ్ టీజింగ్ ప్రత్యేక దృష్టి సారించాలని ఐజి ఆదేశించారు. అదేవిధంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మహిళా చట్టాల పట్ల, శక్తి యాప్, సోషల్ మీడియాలపై, ప్రజలకు సఖి కౌన్సెలింగ్ కేంద్రం, ఓపెన్ డ్రింకింగ్, పోక్సో కేసులు నివారణ చర్యలను వివరించాలని తెలిపారు. మహిళల భద్రతకు చేయాల్సిన కృషి, తీసుకోవాల్సిన చర్యలు గురించి వారికి పిపిటి ద్వారా దిశానిర్దేశం చేశారు. మహిళలు, బాలలు, వృద్ధులపై నేరాలు జరుగకుండా ముందస్తు చర్యలతో అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాగా పని చేసి వారిని గుర్తించి ఆయా వివరాలను వారి సర్వీస్ బుక్ నందు నమోదు చేస్తామని, వారి సంక్షేమం కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ కాన్ఫరెన్స్ నందు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య, రూరల్ డిఎస్పి జి. శ్రీనివాసరావు, ఇతర పోలీసు అధికారులు, సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని నేరాల నియంత్రణపై టాస్క్ ఫోర్స్ బృందం ప్రత్యేక దృష్టి పెట్టాలని గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లతో కలిసి జిల్లాలోని స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలకు ఆయన పలు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా భద్రతను మరింత బలోపేతం చేయుటకు ప్రతి బృందానికి ఒక ఎస్సై స్థాయి అధికారి ఇంచార్జ్‌గా ఉంటూ 6 స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పోలీసు వ్యవస్థను మరింత చురుకుగా, సమయస్ఫూర్తితో, సమన్వయంతో ముందుకు తీసుకెళ్ళాలని అయన కోరారు. ప్రతి బృందం నిర్దిష్ట ప్రాంతాల్లో, నిర్దిష్ట నేర రకాలపై ఫోకస్ పెట్టి పనిచేయాలని స్పష్టం చేశారు. నేరాలు జరుగుటకు అవకాశం ఉన్న సున్నితమైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ సడెన్ రైడ్స్ నిర్వహించాలని సూచించారు.రాత్రిపూట పహారా, పాయింట్ చెకింగ్, మొబైల్ పార్టీల గస్తీ పెంచాలని సూచించారు. గాంజా అమ్మకం, వినియోగం, రవాణాపై జిల్లా వ్యాప్తంగా అత్యంత కఠిన చర్యలు చేపట్టాలని ఐజి ఆదేశించారు వీకెండ్స్, ఫెస్టివల్ డేస్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ప్రమాదాలను ముందస్తుగా అరికట్టాలన్నార క్రిమినల్స్ ఉన్న ప్రదేశాలు, అనుమానిత ప్రాంతాల్లో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్లు పద్ధతి ప్రకారం నిర్వహించాలి.

## మెస్సీకి మేజర్ లీగ్ సాకర్ అవార్డు



**న్యూఢిల్లీ:** మెస్సీ వరుసగా రెండోసారి మేజర్ లీగ్ సాకర్ అవార్డును గెలుచుకున్నాడు. ఇంటర్ మయామిని మేజర్ లీగ్ సాకర్ టైటిల్ లీగ్‌ను గోల్స్‌లో అగ్రస్థానంలో నిలిపిన తర్వాత లియోనెల్ మెస్సీ వరుసగా రెండో మేజర్ లీగ్ సాకర్ మోస్ట్ వాల్యూయబుల్ ప్లేయర్ అవార్డును గెలుచుకున్నాడు. ప్లేఆఫ్‌లలో మెస్సీ ఆరు గోల్స్ సాధించాడు. ఇంటర్ మయామి వాంకోవర్‌ను 3-1 తేడాతో ఓడించి తన మొదటి కప్ టైటిల్‌ను సాధించింది. వరుసగా సాకర్ అవార్డులను గెలుచుకున్న మొదటి ఆటగాడిగా మరియు 1997, 2003లో ప్రీకి తర్వాత రెండు అవార్డులను గెలుచుకున్న రెండవ ఆటగాడిగా మెస్సీ నిలిచాడు. అర్జెంటీనాను 2022 ప్రపంచ కప్ కిరీటానికి నడిపించిన 38 ఏళ్ల ఫార్వర్డ్, రెగ్యులర్ సీజన్‌లో 29 గోల్స్ చేశాడు. మయామితో మూడేళ్ల కాంట్రాక్ట్ పొడిగింపుపై సంతకం చేసిన మెస్సీ, 2015లో టొరంటోకు చెందిన సెబాస్టియన్ గియోవిన్కోతో చేరి, రెగ్యులర్‌సీజన్ గోల్స్ మరియు అసిస్ట్‌లలో లీగ్‌కు నాయకత్వం వహించిన రెండవ ఆటగాడిగా కూడా నిలిచాడు.

## డబ్ల్యూటిటి ఫైనల్స్‌లో మనుష్-దియా జోడీ ఓటమి

**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటిటి) ఫైనల్స్ 2025లో భారత్ మిక్స్‌డ్ జంట మనుష్ షా-దియా చిటాలే ఒలింపిక్ ఛాంపియన్లతో వరుస గేమ్ ఓటమిని ఎదుర్కొంది. హాంకాంగ్‌లో బుధవారం జరిగిన ఫైనల్స్‌లో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ మనుష్-దియా నిరాశపరిచారు. వారు కేవలం 22 నిమిషాల్లోనే ప్రస్తుత ఒలింపిక్, ప్రపంచ ఛాంపియన్ జోడీ వాంగ్ చుకిన్-సన్ యింగ్షా (చైనా) చేతిలో 7-11, 6-11, 8-11 తేడాతో వరుస గేమ్‌ను ఎదుర్కొన్నారు. చైనీయుల దూకుడు ఎదుర్కొనేందుకు భారత జంట మ్యాచ్‌ను స్థిరంగా ప్రారంభించి సగం సమయం వరకు స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగించింది. అయితే, రెండు అనవసర తప్పిదాలు భారత్ జంటను ముందుకు సాగనీయలేదు.




దీన్ని అవకాశంగ చేసుకుని యు వాంగ్-సన్ తమ ప్రదర్శనతో ఆధిక్యం సంపాదించి ప్రారంభ గేమ్‌ను సునాయాసంగా గెలిచారు. అదేవిధంగా, వారు రెండవ ఆటలో ఎక్కువ భాగం సమఉజ్జీలుగా ఉన్నారు, కానీ ఆ తర్వాత వరుసగా ఐదు పాయింట్లు కోల్పోయి, మ్యాచ్‌లో రెండు ఆటలు వెనుకబడ్డారు.

మూడవ గేమ్‌లో, భారత జంట తొలిసారిగా 3 పాయింట్ల ఆధిక్యాన్ని సాధించింది, కానీ మళ్ళీ, 8-5తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ దానిని గోల్‌గా మార్చలేకపోయింది మరియు వరుస గేమ్‌లో ఓటమిని ఎదుర్కొంది. తదుపరి గురువారం జరిగే రెండవ గ్రూప్ మ్యాచ్‌లో హోమ్ ఫేవరెట్‌లు వాంగ్ చున్ టింగ్, దూ హోయ్ కెమ్‌లతో భారత్ జంట తప్పనిసరిగా గెలవాల్సి ఉంది.

### స్క్వాష్ వరల్డ్ కప్‌లో భారత్ చేతిలో

## స్విట్జర్లాండ్ చిత్తు

**న్యూఢిల్లీ:** స్క్వాష్ ప్రపంచ కప్ 2025, ఆతిథ్య భారత్ తొలి మ్యాచ్‌లో స్విట్జర్లాండ్‌ను ఓడించి అద్భుతంగా ప్రారంభించింది. తొలి రోజు రికార్డు విజయాల్లో భారత్‌తో పాటు, జపాన్, అరంగేట్రం చేసిన ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ విజయాలతో ప్రారంభించాయి. టాప్ సీడ్ హాంకాంగ్, చైనా, ఆసియా ప్రత్యర్థి రిపబ్లిక్ ఆఫ్ కొరియాపై విజయం సాధించాయి. భారత్ తరపున మొదటగా జాతీయ ఛాంపియన్ సెంథిల్‌కుమార్ రాబిన్ గడోలాతో తలపడ్డాడు. గత రెండు



ప్రపంచ స్క్వాష్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లలో కాంస్య పతకాలు గెలుచుకున్న స్విస్ జట్టులో భాగమైన గడోలా, ప్రారంభ మ్యాచ్‌ను 6-4తో రెండు గేమ్ బాల్స్‌ను సంపాదించాడు. అయితే, సెంథిల్‌కుమార్ అద్భుతంగా రాణించి, వరుసగా మూడు పాయింట్లు గెలుచుకుని సడన్ డెత్ టై బ్రేక్‌ను అధిగమించాడు. రెండవ గేమ్‌లో అదే ట్రిక్‌ను పునరావృతం చేసి, ఆపై మూడవ గేమ్‌ను 7-6, 7-6, 7-5 తేడాతో విజయం సాధించాడు. దీంతో భారత్ తమ ఆధిక్యాన్ని తిరిగి సాధించింది. భారత్‌కు చెందిన అనాహత్ సింగ్ సెలిన్ వాల్సర్‌ను, అభయ్ సింగ్ మరియు చినప్ప లూయ్ హాఫెజ్ మరియు స్టెల్లా కౌఫ్‌మాన్‌లపై విజయాలు సాధించారు. తొలి టైలో, టాప్ సీడ్లు హాంకాంగ్, చైనా, రిపబ్లిక్ ఆఫ్ కొరియాపై విజయం సాధించి తమ లక్ష్యాన్ని నిలబెట్టుకున్నాయి.



### శ్రీలంకతో మహిళల టి20:

## భారత్ జట్టు ఖరారు

### కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్

**న్యూఢిల్లీ:** భారత మహిళల జట్టు గత నెల 2న తొలిసారిగా ప్రపంచ కప్ ట్రోఫీని ఎత్తింది. అప్పటి నుంచి మైదానానికి దూరంగా ఉంది. ప్రపంచ కప్ ఫైనల్‌ను గెలుచుకున్న భారత జట్టు అప్పటి నుంచి విరామం తీసుకుంది. కొంతమంది దేశీయ క్రికెట్‌లో చురుగ్గా ఉన్న ప్పటికీ, చాలా మంది ఈ సమయాన్ని విశ్రాంతి తీసుకోవ డానికి, రిఫ్రెష్ చేసుకోవడానికి ఉపయోగించుకున్నారు. శ్రీలంక మహిళల జట్టుతో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారత మహిళల జట్టును బీసీసీఐ ప్రకటించింది. భారత్, శ్రీలంక మహిళల జట్ల డిసెంబర్ 21న ప్రారంభమై 30న ముగుస్తుంది. ఇవి విశాఖపట్నం, తిరువనంతపురం వేదికలుగా మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్‌కు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా వ్యవహరించనుం డగా, స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుంది. ఇది ప్రపంచ కప్ తర్వాత టీమ్ ఇండియాకు మొదటి సిరీస్ అవుతుంది. ఈ జట్టులో ప్రపంచ కప్‌గెలిచిన టీమ్‌లోని చాలామంది క్రీడాకారిణులు కూడా ఉన్నారు. ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో హర్మన్‌ప్రీత్, స్మృతి మంధానతో పాటు షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి కీలక క్రీడాకారిణులు ఉన్నారు. వికెట్ కీపర్లుగా రిచా ఘోష్, జి. కమలిని ఎంపికయ్యారు.

కొత్త ముఖాలుగా శ్రీ చరణి, వైష్ణవి శర్మ చోటు దక్కించుకున్నారు. జట్టులో హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, స్నేహ రాణా, హర్లీన్ డియోల్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, రేణుకా సింగ్ ఠాకూర్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), జి. కమలిని (వికెట్ కీపర్), శ్రీ చరణి, వైష్ణవి శర్మ.

## మహిళల వరల్డ్ కప్‌లో ఉరుగ్వేను ఓడించిన భారత్

**న్యూఢిల్లీ:** మహిళల జూనియర్ ప్రపంచ కప్-2025లో భారత్ చేతిలో ఉరుగ్వే చిత్తు అయింది. శాంటియాగోలో జరిగిన హాకీ జూనియర్ మహిళల ప్రపంచ కప్‌లో 9వ నుండి 12వ అర్హత మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు ఉరుగ్వేను షూటౌట్‌లో 3-1తో ఓడించింది. భారత్ తరఫున మనీషా (19వ నిముషం) గోల్స్ చేయగా, ఉరుగ్వే తరఫున జస్టినా అర్రెగుయ్ (60) గోల్స్ సమం చేసింది. తొలి క్వార్టర్‌లో భారత్ ఆటను స్వాధీనం చేసుకుని, నియంత్రించింది. ప్రారంభంలోనే గోల్ సాధించడానికి అనేక అవకాశాలు సృష్టించింది. అయితే, 5వ నిమిషంలో ఉరుగ్వే మొదటి పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకున్నా గోల్ వైపు షాట్ తీయడంలో అవకాశాన్ని వృధా చేసుకున్నారు. భారత (18) పెనాల్టీ కార్నర్‌ను కూడా గెలుచుకుని, బంతిని సమీప



పోస్ట్‌పై ఉన్న సాక్షి రాణాకు పాస్ చేసింది. మనీషా (19) దూరం నుండి కొట్టిన శక్తివంతమైన షాట్ ద్వారా భారత్ ప్రతిష్టంభనను ఛేదించి ఆధిక్యాన్ని సాధించింది. మూడవ క్వార్టర్ మధ్యలో వారు వరుసగా రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకున్నా ఆధిక్యాన్ని పెంచుకోలేకపోయారు. ఆట ముగియడానికి కేవలం 2 సెకన్లు మిగిలి ఉండగా, ఉరుగ్వే తమ చివరి ఆటలో పెనాల్టీ స్ట్రోక్‌ను గెలుచుకుంది. జస్టినా అర్రెగుయ్ (60) ఆ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చి ఆటను షూటౌట్‌కు నెట్టింది. పూర్ణిమ యాదవ్, ఇషిక, కనికా సివాచ్ తమ టేక్‌ల ద్వారా గోల్స్ చేయడంతో పాటు, గోల్ కీపర్ నిధి ఉరుగ్వేను మూడుసార్లు గోల్ చేయకుండా ఓడించడంతో భారత్ షూటౌట్‌లో 3-1 తేడాతో విజయం సాధించింది.

# వాణిజ్యం

### ఇండిగో సంక్షోభంతో ఢిల్లీలో

## వెయ్యి కోట్ల నష్టం!



న్యూఢిల్లీ, డిసెంబరు 10: ఇండిగోలో తలెత్తిన సంక్షోభం ఢిల్లీ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. విమానాల రద్దు కారణంగా ఢిల్లీలో వ్యాపార, పర్యాటక, పారిశ్రామిక రంగాలకు భారీగా నష్టం వాటిల్లిందని, రూ.1,000 కోట్ల నష్టం వాటిల్లినట్లు ది ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ వెల్లడించింది. విమాన రాకపోకల్లో అంతరాయం వల్ల వ్యాపారులు, పర్యాటకులు, బిజినెస్ ట్రావెలర్స్ రాకపోకలకు అంతరాయం కలిగిందని పేర్కొంది. దీని కారణంగా నగరం అంతటా మార్కెట్ కార్యకలాపాలు గణనీయంగా తగ్గినట్లు సీటీఐ చైర్మన్ బ్రిజేష్ గోయల్ తెలిపారు. గత 10 రోజుల్లో ఢిల్లీ మార్కెట్లలో జనసంచారం దాదాపు 25 తగ్గిందని పేర్కొన్నారు. సాధారణంగా ఢిల్లీ విమానాశ్రయం నుంచి ప్రతిరోజూ 1.5 లక్షలకుపైగా ప్రయాణికులు ప్రయాణిస్తుంటారని అందులో దాదాపు 50 వేల మంది వ్యాపారులు, బిజినెస్ ట్రావెలర్స్ ఉంటారని తెలిపారు. ఇండిగో విమానాల రద్దుతో వ్యాపారుల రాకపోకలు తగ్గాయని, ఫలితంగా టోకు మార్కెట్లు, రిటైల్ హబ్‌లకు నష్టాలు సంభవించినట్లు వివరించారు. గత వారం రోజుల్లోనే హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్ట్‌లు వేలాదిగా రద్దైనట్లు చెప్పారు. ముఖ్యంగా ఢిల్లీ ఎగ్జిబిషన్, ఈవెంట్స్ ఎకోసిస్టమ్‌పై దీని ప్రభావం తీవ్రంగా ఉన్నట్లు తెలిపారు. గత 10 రోజులుగా ప్రగతి మైదాన్, ఆనంద్ మండపంలో ఆటోమొబైల్స్, చేనేత,రెడిమేడ్ దుస్తులు, గృహోపకరణాలు వంటి పెద్ద ఉత్పత్తుల ప్రదర్శనలు జరుగుతున్నాయని, ఇండిగో సంక్షోభంతో వీటిపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపారు.

## భారత్‌లో అమెజాన్ 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు




**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ భారత్‌లో భారీ పెట్టుబడులు పెడుతోంది. 2030 నాటికి దేశంలోని అన్ని వ్యాపారాల్లో 35 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టాలనినిర్ణయించినట్లు కంపెనీ అధికారి అమిత్ అగర్వాల్ తెలిపారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో అమెజాన్ సంభవన్ 2025 నిర్వహిస్తోంది. ఇందులోనే భారతదేశంలో పెట్టుబడులకు సంబంధించి అమెజాన్ అధికారిక ప్రకటన చేసింది. 2030 నాటికి 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు అమెజాన్ సీనియర్ అధికారి అమిత్ అగర్వాల్ ప్రకటించారు. ఏఐ, ఉద్యోగాల కల్పన, వ్యాపార విస్తరణపై ఈ మొత్తాన్ని వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ పెట్టుబడులు కంపెనీ విస్తరణకే కాదు భారతదేశ అభివృద్ధికి ఉత్ప్రేరకంగా ఉపయోగపడతాయని అన్నారు. కాగా, 2010 నుంచి ఇప్పటివరకు అమెజాన్ భారతదేశంలో 40 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టింది. దీనికి అదనంగా వచ్చే ఐదేళ్లలో అంటే 2030 నాటికి మరో 35 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనుంది. అలాగే 2030 నాటికి భారత్‌లో అమెజాన్ అదనంగా 1 మిలియన్ (10 లక్షల) ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించాలని యోచిస్తోంది. కేవలం ప్యాకేజింగ్, లాజిస్టిక్ విభాగాల్లోనే కాకుండా ఇతర విభాగాల్లోనూ ఉద్యోగాలను కల్పించనున్నట్లు అమెజాన్ వెల్లడించింది. భారతదేశంలో డిజిటల్ మౌలిక సదుపాయాల బలోపేతం, చిన్న మధ్య తరహా వ్యాపారాలకు మద్దతు ఇవ్వడం, ఉపాధి అవకాశాలను పెంపొందించడం వంటి లక్ష్యాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెజాన్ ప్రకటించింది.

### గౌతమ్ అదానీతో

## సత్యానాదెళ్ల భేటీ!

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** భారత్‌లో రూ.1.50 లక్షలకోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించిన మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యానాదెళ్ల బుధవారం అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీతో సమావేశమయ్యారు. సాంకేతికత భవిష్యత్తు, ఏఐ విస్తృత అవకాశాలపై ఇరువురు చర్చించారు.



గౌతమ్ అదానీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పంది స్తూ, "సత్య నాదెళ్లను కలవ డం, టెక్నాలజీ భవిష్యత్తుపై ఆయన అమూల్యమైన అభిప్రా యాలు తెలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఏఐ యుగంలో డిజిటల్, భౌతిక ప్రపంచాలు ఏకమవుతున్న తరుణంలో మైక్రోసాఫ్ట్‌తో 360 డిగ్రీల భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు మేం ఉత్సాహంగా ఉన్నామని పేర్కొన్నారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ పెట్టే అతిపెద్ద పెట్టుబడి ఇదేనని అన్నారు. ఈ సమావేశంపై ప్రధాని మోదీ స్పందిస్తూఏఐ విషయంలో ప్రపంచం మొత్తం భారత్ వైపు ఆశాభావంతో చూస్తోందన్నారు. భారత యువత ఏఐ శక్తిని సద్వినియోగం చేసుకొని, వినూత్న ఆవిష్కరణలతో మెరుగైన ప్రపంచానికి కృషి చేస్తుందని విశ్వసిస్తున్నానని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. భారత్ ప్రస్తుతం ఏఐ ప్రయాణంలో ఒక కీలకమైన దశలో ఉందని, ఈ సాంకేతికత సమ్మిళిత వృద్ధికి దోహదపడుతుందని మైక్రోసాఫ్ట్ అభిప్రాయపడింది.




## ఆల్‌టైమ్ గరిష్టానికి వెండి!

### కిలో ఒక్కింటికి రూ.1.92 లక్షలు

**ముంబయి, డిసెంబరు 10:** బంగారం ధరలు అనూహ్యంగా పెరుగు తున్నవేళ, వెండి అనూ హ్యంగా దూసుకు పోతోంది. దేశీయ మార్కెట్లో కిలో వెండి ధర చారిత్రక గరిష్ఠమైన రూ.2 లక్షల మార్కుకు అత్యంత చేరువగా వచ్చింది. బుధవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో కిలోవెండి ధర ఏకంగా రూ.1.92 లక్షలు పలికి, సరికొత్త రికార్డులు సృష్టించింది. ఈ అనూహ్య పెరుగుదల వెనుక అంతర్జాతీయ పరిణామాలు, పారిశ్రామిక డిమాండ్ ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధర చరిత్రలో తొలిసారిగా ఔన్సుకు 60 డాలర్ల మార్కును దాటింది. బుధవారం ట్రేడింగ్‌లో ఔన్సు వెండి ధర 61.49 డాలర్ల వద్దకు చేరింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించవచ్చన్న అంచనాలు బలపడటంతో పెట్టుబడిదారులు బంగారం, వెండి వంటి విలువైన లోహాల వైపు మొగ్గు చూపుతున్నారు. వడ్డీ రేట్లు తగ్గితే ఈ లోహాలపై పెట్టుబడులు పెరిగి, వాటికి డిమాండ్ పెరుగుతుంది. గత ఏడాది కాలంలో బంగారం ధర 59 శాతం పెరిగితే, వెండి ఏకంగా 107 శాతం వృద్ధిని నమోదు చేయడం గమనార్హం. ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగితే, కిలో వెండి ధర రూ.2 లక్షల మార్కును దాటడం ఖాయమని నిపుణులు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో, హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.32 లక్షలుగా ఉంది.

## నష్టాల్లోనే సెన్సెక్స్, నిఫ్టీలు!



**ముంబయి, డిసెంబరు 10:** దేశీయ స్టాక్ సూచీలు మూడోరోజు కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఉదయం కొంత సమయం లాభాల్లో ఊగిసలాడినా ఎంతోసేపు నిలవలేదు. అంతర్జాతీయ మార్కెట్ల మిశ్రమ సంకేతాలు, అమెరికా ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లప్రకటనల తరుణంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకే మొగ్గుచూపించారు. సూచీలు వరుసగా మూడోరోజు కూడా నష్టాల పాలయ్యాయి. ఫెడ్‌నిర్ణయాలు మార్కెట్లు ముగిసాకా వెలువడనుండటంతో ఇన్వెస్టర్లు ముందే అప్రమత్తం అయ్యారు.ఫెడ్‌రిజర్వు 25 బేసిస్ పాయింట్లవరకూ సవరించవచ్చున్న అంచనాలు జోరుగా వినిపించాయి. అలాగే బ్యాంక్ ఆఫ్ జపాన్ కూడా రిస్క్ తగ్గించేందుకు కొంత కఠిన కార్యాచరణ ప్రకటించింది. వర్ధమాన మార్కెట్లలో ఉన్న తీరుతెన్నులు కూడా దేశీయ మార్కెట్లను ప్రభావితంచేసాయి. సెన్సెక్స్ ప్రారంభంలో 84,607.49 పాయింట్లవద్ద ప్రారంభం అయి కాసేపు మాత్రమే లాభాల్లో ఉన్నా మళ్లీ నష్టాల్లోకి జారింది. ఇంట్రాడేలో 85,020.34వద్ద గరిష్టాన్ని తాకిన ఈ సెన్సెక్స్‌సూచీ సుమారు 600 పాయింట్లమేర పతనం చవిచూసింది. 275 పాయింట్ల నష్టంతో చివరకు 84,391.27వద్ద ముగిసింది. నిఫ్టీకూడా 81.65 పాయింట్ల నష్టంతో 25,758 పాయింట్లవద్ద స్థిరపడింది. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచీ 1.08శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.58శాతం క్షీణించాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 89.97గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ట్రెంట్, భారతి ఎయిర్‌టెల్; ఇన్ఫోసిస్, టెక్‌మహీంద్ర షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టాటాస్టీల్,సన్‌ఫార్మా, ఐటిసి, ఎన్టీపీసి, రిలయన్స్‌షేర్లు లాభాలుచవిచూసాయి. ఇకగ్లోబల్‌మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు బ్యారెల్ ఒక్కింటికి 62 డాలర్లవద్ద కొనసాగుతుంటే బంగారం ఔన్స్ ఒక్కింటికి 4194 డాలర్లవద్దట్రేడ్ అవుతోంది.



## మీ సొమ్ము మీ హక్కు!

### సోషల్ మీడియాలో కేంద్రం విస్తృత ప్రచారం

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** దేశవ్యాప్తంగా బ్యాంకులు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ల వంటి ఆర్థిక సంస్థల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డబ్బు భారీగా పేరుకుపోయింది. ఈ మొత్తం రూ.1 లక్ష కోట్లు దాటినట్లు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ నేపథ్యంలో, సంబంధిత హక్కుదారులకు వారి డబ్బును తిరిగి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం మీ డబ్బు మీ హక్కు (యువర్ మనీ, యువర్ రైట్) కార్యక్రమాన్ని ముమ్మరం చేసింది. బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఎక్స్, లింక్డిన్ వేదికగా ప్రధాని మోదీ ఓ పోస్ట్ చేశారు. ప్రజలు మర్చి పోయిన లేదా క్లెయిమ్ చేయని డబ్బును తిరిగి పొందేందుకు ఇదిమంచి అవకాశమని సూచించారు.

దేశంలోని బ్యాంకుల్లో రూ.78వేలకోట్లు, బీమా కంపె నీల్లో రూ. 14 వేలకోట్లు, మ్యూచువల్ ఫండ్లలో రూ. 3 వేల కోట్లు, డివిడెండ్ల రూపంలో మరో రూ.9 వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని ఆయన తన పోస్టులో వివరించారు. గతేడాది ప్రారంభమైన ఈ కార్యక్రమం అమలు తీరుపై కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల రాజ్యసభలో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రత్యేక శిబిరాల ద్వారా అర్హులను గుర్తించి రూ. 2,000 కోట్లు తిరిగి చెల్లించినట్లు తెలిపారు.ఆయా సంస్థల అధికారిక వెబ్‌సైట్లలో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఆర్‌బీఐ తీసుకొచ్చిన ఉద్గమ్ పోర్టల్ ద్వారా కూడా సులభంగా వివరాలు తెలుసుకోవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps